Downloaded from https:// www.studiestoday.com

కర్నాటక ప్రభుత్వం

# సమాజ విజ్ఞానం

# Social Science

(పరిష్కృత ప్రతి)

7

ఏడవ తరగతి

## Seventh Standard

## భాగం – 2

©KTBS Not to be republished

కర్నాటక పాఠ్యపుస్తక సంఘం (రి)
100 అడుగుల రింగ్ రోడ్డు, బనశంకరి 3వ స్టేజి,
బెంగళూరు – 560 085.

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# విషయ సూచిక

## భాగం – 2


| క్ర.సం. | అధ్యాయం పేరు | పుట సంఖ్య |
|---|---|---|
| | చరిత్ర | |
| 1 | భారతదేశానికి యూరోపియన్ల ఆగమనం | 1 |
| 2 | భారతదేశంలో ఆంగ్లేయుల రాజకీయ ప్రాబల్యం | 7 |
| 3 | బ్రిటిష్ పరిపాలనా పరిణామాలు | 14 |
| 4 | సాంఘిక – మత సంస్కరణలు | 23 |
| 5 | స్వాతంత్ర్య పోరాటాలు | 35 |
| 6 | కర్నాటక సాంఘిక ఉద్యమాలు | 68 |
| 7 | కర్నాటక – ఆర్థిక మరియు సామాజిక పరివర్తన | 79 |
| 8 | మహిళా స్వాతంత్ర్య సమరయోధులు | 84 |
| 9 | కర్నాటక ఏకీకరణం – సరిహద్దు వివాధాలు | 91 |
| | పౌరనీతి | |
| 10 | మన రక్షణాదళాలు | 99 |
| 11 | రాజ్యాంగ సవరణ | 107 |
| | భూగోళ శాస్త్రం | |
| 12 | ఆస్ట్రేలియా అత్యంత సమతలమైన భూఖండం | 110 |
| 13 | అంటార్కిటికా – శ్వేత భూఖండం | 127 |


©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



| పాఠం 1 | భారతదేశానికి యూరోపియన్ల ఆగమనం |
| --- | --- |

### పాఠం పరిచయం

క్రీ.శ 1498 మే 17న వాస్కోడిగామా కేరళలోని కళ్ళికోటకు చేరి, భారతదేశానికి క్రొత్త సముద్రమార్గంను కనిపెట్టాడు ఇది యూరోపియన్లు భారతదేశానికి రావడానికి కారణమయ్యింది ఈ సముద్రమార్గపు అన్వేషణతో పోర్చుగీవారు, డచ్చివారు, ఆంగ్లేయులు మరియు ఫ్రెంచ్‌వారు వ్యాపారానికి భారతదేశానికి వచ్చారు.

**సామర్థ్యాలు**

1] భారతదేశంలో యూరోపియన్ల ప్రారంభ కార్యాచరణాలు అవగాహన చేసుకోవడం

2] భారతదేశంలో యూరోపియన్ల మధ్య జరిగిన సంఘర్షణలను అర్థం చేసుకోవడం.

3] భారతదేశానికి వచ్చిన యూరోపియన్ వ్యాపార కంపెనీలను పరిచయం చేయడం.

4] అంతిమంగా ఆంగ్లేయులు భద్రంగా స్థిర పడటానికి కారణమైన అంశాలను పట్టీ చేయం.

5] భారతదేశ భూపటంలో యూరోపియన్ వ్యాపార కేంద్రాలను గుర్తించడం.

©KTBS Not to be republished

## పోర్చుగీసువారు (క్రీ.శ1498-1961)

క్రీ.శ 1498 మే 17న వాస్కోడిగామా కేరళలోని కళ్ళికోటను చేరడం ద్వారా భారతదేశానికి క్రొత్త సముద్రమార్గంను కనిపెట్టాడు. ఈ సముద్రమార్గం ద్వారా భారతదేశానికి ప్రవేశించిన యూరోపియన్లలో పోర్చుగీసువారు మొదటివారు. తూర్పు దేశాలతో వ్యాపార ఏకస్వామ్యంను సాధించారు. క్రొత్త సామ్రాజ్యాన్ని నిర్మించడం, క్రైస్తవ మతంను ప్రచారం చేయడం వీరి ఉద్దేశ్యాలుగా ఉండేవి.

### పోర్చుగీసు వారి అభివృద్ధికి కారణాలు

- కల్లికోటదొర జామోరిన్ పోర్చుగీస్ నావికుడు వాస్కోడిగామాకు వ్యాపార అనుమతి ఇచ్చాడు.
- క్రీ.శ 1509 లో అల్బుకర్క్ పోర్చుగీసు వారి ప్రథమ గవర్నర్ (వైస్‌రాయ్) గా భారతదేశానికి వచ్చాడు క్రీ.శ 1510లో విజయపురం సుల్తాన్ నుండి గోవాను వశపరచుకొన్నాడు పోర్చుగీసువారు. భారతదేశాన్ని వదలి వెళ్ళే అతడు వరకు గోవా పోర్చుగీవారి రాజధానిగా ఉండేది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

- అల్బుకర్క్ తరువాత వచ్చిన గవర్నర్‌లు డయ్యు, డామన్ సాల్సెట్, బెస్సిన్, చౌల్, ముంబై, సాన్‌థోమ్, బెంగాల్ లోని హుగ్లి అనుచోట తమ వలస స్థావరాలు స్థాపించారు.

**పోర్చుగీసువారి పతనానికి కారణాలు**

- బలమైన నౌకాదళం కలిగిన డచ్చివారు, మరియు ఆంగ్లేయులు పోర్చుగీసువారి ప్రబల ప్రత్యర్థులయ్యారు.
- పోర్చుగీసు ప్రభుత్వ ఉద్యోగులు అవినీతి పరులై, నిజాయితి పోగొట్టుకున్నారు క్రమేణవారి ప్రభుత్వం హీన స్థితికి దిగింది.
- మతాంధత్యమే పోర్చుగీసువారి పతనానికి ముఖ్యకారణం అయ్యింది వారు ఇక్కడి వివిధ మతాల వారిని బలవంతంగా మత మార్పిడులు చేశారు.
- విజయనగర సామ్రాజ్య పతనం తరువాత వారి వ్యాపారం కుంటుపడింది.

పోర్చుగీసువారి ఫ్రాన్సిస్కో - డి - అల్మేడా భారత దేశానికి మొట్టమొదటి వైస్‌రాయ్ (గవర్నర్). భారతదేశానికి వచ్చిన మొట్టమొదటి యురోపియన్లు భారతదేశాన్ని వదిలిన చిట్ట చివరి యూరోపియన్లలో పోర్చుగీసు వారే అయ్యారు చివరివరకు గోవా డయ్యు మరియు దామన్ మాత్రమే పోర్చుగీసువారి వశంలో మిగిలాయి బ్రిటిష్ పరిపాలన 1947 లో అంతమొందిననూ పోర్చుగీసువారు మన దేశం నుండి కదలలేదు. గోవా విముక్తి కొరకు అక్కడి భారతీయులు అహింసాత్మక ఉద్యమం చేశారు అయితే ఉద్యమకారులను అమానుషంగా హింసకులోబరచారు. చివరకు 1961 లో భారతీయ సైనికదళం పోర్చుగీసువారిని పారద్రోలడంతో గోవా విముక్తి పొందింది.

**డచ్చివారు (క్రీ.శ1596-1792)**

పోర్చుగీసువారి తరువాత భారతదేశానికి వచ్చిన యూరోపియన్లలో నెదర్లాండ్ దేశానికి చెందిన డచ్చివారు క్రీ.శ 1602 సంవత్సరంలో "డచ్ ఈస్టి ఇండియా కంపెని" ని ప్రారంభించబడింది. ఈ కంపెని తూర్పు దేశాలతో వ్యాపార సంబంధాలు ఏర్పరచు అధికారం పొందింది ఈ ప్రదేశాలలో యుద్ధం చేయు, శాంతి సంధానాలను ఏర్పరచు అధికారం పొందింది. "పులికాట్" డచ్చివారి రాజధాని.

**డచ్చివారి వ్యాపార కేంద్రాలు** : భారతదేశంలోని ఆగ్రా, మచలీపట్టణం, సూరత్, కారైకల్, నాగపట్టణం, కొచ్చిన్ మొదలైనవి డచ్చివారి వ్యాపార కేంద్రాలు.

**డచ్చివారి పతనం** : డచ్చివారు ఆంగ్లేయులతో సంఘర్షణకు దిగారు అయితే, ఆంగ్లేయులు డచ్చివారిని ఓడించారు. భారతదేశంలో ఆంగ్లేయుల పైపోటిని ఎదుర్కొనలేని డచ్చివారు ఆగ్నేయ ఆసియాలోని ద్వీపదేశాలపైన తమ దృష్టి సాదించారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**ఆగ్నేయ ఆసియా ద్వీపదేశాలు** : ఇండోనేషియా, మలేషియా, థాయ్‌ల్యాండ్, ఫిలిప్పైన్స్ కాంబోడియా.

**ఆంగ్లేయులు (క్రీ.శ. 1600-1947)**

ఆంగ్లేయులు శాంతియుత వ్యాపారమే తమ నీతి అని మొదటినుండి అనుసరించుకొని వచ్చారు. అయితే భారతదేశపు కుట్రరాజకీయ పరిస్థితుల వలన వారు రాజకీయ సార్వ భౌమత్వంను స్థాపించారు.

ఆంగ్లేయులు వ్యాపారం కోసం తూర్పు దేశాలలో వ్యాపార సంబంధాలు పొందడానికి క్రీ.శ 1600 లలో ''ఈస్ట్ ఇండియా కంపెని'' ని స్థాపించారు ఎలిజబెత్ రాణి అనుమతితో భారతదేశంలో వ్యాపార సంపర్కం పెంచుకున్నారు.

ప్రారంభంలో ఈస్ట్ ఇండియా కంపెని పడవలు సూరత్ ఓడరేవులో నిలబడేవి సర్ థామస్ రో క్రీ.శ 1615 లో మొగల్ చక్రవర్తి జహంగీర్ ఆస్థానానికి వెళ్ళి, సూరత్‌లో వ్యాపారం చేయడానికి అనుమతి పొందాడు తరువాత సూరత్, ఆగ్రా అహ్మదాబాద్, బ్రోచ్‌లలో వ్యాపార కేంద్రాలు స్థాపించారు ఆతరువాత మద్రాసు, కల్కత్త, ముంబైలలో కూడా తమ వ్యాపార కేంద్రాలు స్థాపించారు. కల్కత్తా ఆంగ్లేయుల మొదటి రాజధాని.

కాలక్రమేణ ఈస్ట్ ఇండియా కంపెని లాభం కూడా గణనీయంగా పెరుగుతూ వెళ్ళింది. బలహీనుడైన మొగల్ చక్రవర్తి ఫరూక్ సియార్ నుండి బెంగాల్ ప్రాంతాలను (ఇప్పటి బెంగాల్ బిహార్, ఒరిస్సా) మరియు సూరత్‌లలో పన్నురహిత వ్యాపారం చేయు అనుమతి అయిన 'దస్తక్‌లు' పొదారు వీటి సహాయంతో దేశీయ వ్యాపారులు కంటే శక్తివంతులయ్యారు.

పన్ను రహిత స్వతంత్ర వ్యాపారం చేయు అనుమతిని బ్రిటిష్ వ్యాపారులకు విశేషంగా ఇవ్వబడింది దీనిని 'దస్తక్' అంటారు.

ఆంగ్లేయులు తమ ప్రాబల్యం పెంచుకో వడానికి తమ వసతి ప్రదేశాల చుట్టూ కోటలు కట్టారు. కోటల రక్షణకు సైనికులను, మందుగుండ్లు పెట్టుకోవడం ప్రారంభించారు. చాలా త్వరగా సేనాబలం బలమైనదిగా వృద్ధిచెందింది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

### ఫ్రెంచ్‌వారు (క్రీ.శ. 1664-1954)

వ్యాపారం కొరకు భారతదేశానికి వచ్చిన యూరోపియన్లలలో ఫ్రెంచివారు చివరివారు వారు 1664లో "ఫ్రెంచ్ ఈస్ట్ ఇండియా కంపెని"ని స్థాపించారు ఫ్రెంచ్‌వారు తమ ప్రథమ వ్యాపార కేంద్రాలను క్రీ.శ 1668 లో సూరత్ లో ప్రారంభించారు. తరువాత కొద్ది కాలంలోనే భారతదేశంలోని అనేక భాగాలతో తమ వ్యాపార కేంద్రాలను స్థాపించారు.

**ఫ్రెంచివారి వ్యాపార కేంద్రాలు** : పాండిచ్చేరి, మచలీపట్టణం, కల్లికోట, మాహె, కారైకల్ మరియు చంద్రనాగూర్‌లలో తమ వ్యాపార కేంద్రాలు స్థాపించారు. పాండిచ్చేరి ఫ్రెంచివారి రాజధాని

ఫ్రెంచివారి గవర్నర్‌గా వచ్చిన డూప్లె చాణాక్షతతో హైదరాబాద్ మరియు కర్నాటిక్ (తమిళనాడులోని తూర్పు భాగం) రాజ్యాలలో ఫ్రెంచ్ ప్రభావం పెంచాడు వ్యాపారం కొరకు భారతదేశానికి వచ్చిన ఆంగ్లేయులు మరియు ఫ్రెంచివారి మధ్య రాజకీయ మరియు వాణిజ్య అభివృద్ధి కొరకు అనేక యుద్ధాలు జరిగాయి అవి కర్నాటిక్ యుద్ధాలుగా పిలువబడ్డాయి.

### ఫ్రెంచివారి పతనానికి కారణాలు :

- భారతదేశంలో గల ఫ్రెంచ్ సైనికనాయకులకు ఫ్రాన్స్ ప్రభుత్వం పూర్తి సహకారం అందించలేదు.
- ఫ్రాన్స్‌లో రాజకీయ సంక్షోభం మరియు విప్లవాలు ఏర్పడ్డాయి అవి భారతదేశంలో వీరి పతనానికి కారణమైంది.
- ఫ్రెంచివారి నౌకాదళం ఆంగ్లేయుల నౌకాదళం కంటే ఉన్నత శ్రేణిలో ఉండలేదు.

### ముఖ్య సంవత్సరాలు (క్రీ.శ)


- 1600 : బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెని
- 1602 : డచ్ ఈస్ట్ ఇండియా కంపెని
- 1664 : ఫ్రెంచ్ ఈస్ట్ ఇండియా కంపెని

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




©KTBS
Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**I కింది ప్రశ్నలను ఒక వాక్యంలో సమాధానమివ్వండి.**

1. భారతదేశానికి వ్యాపారం కోసం సముద్రమార్గంగుండా మొదటిగా వచ్చిన యూరోపుయన్లు ఎవరు?
2. భారత దేశానికి సముద్రమార్గంను ఎవరు కనుగొన్నారు?
3. డచ్చివారి రాజధాని ఏది?
4. 'బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెని' ఎప్పుడు ప్రారంభమయ్యింది?
5. ఫ్రెంచివారి వ్యాపార కేంద్రాలను పేర్కొనండి.
6. ఆంగ్లేయులకు "దస్తక్" ఇచ్చిన మొగలు చక్రవర్తి ఎవరు?

**II కింది ప్రశ్నలకు గుంపులో చర్చించి, సమాధానాలివ్వండి.**

1. భారతదేశంలో పోర్చుగీసువారి పతనానికి కారణమైన అంశాలను పట్టీ చేయండి.
2. భారతదేశంలో ఫ్రెంచివారి పతనానికి కారణాలేవి?

**III జతపరచండి.**

| ఎ | బి |
|---|---|
| పోర్చుగీసువారు | పాండిచ్చేరి |
| డచ్చివారు | కల్కత్తా |
| ఫ్రెంచ్‌వారు | పులికాట్ |
| ఆంగ్లేయులు | గోవా |

**కార్యాచరణం**

భారతదేశ భూపటం గీచి, యూరోపియన్ల ప్రారంభ స్థావరాలను గుర్తించండి.

☆ ☆ ☆

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 2 | భారతదేశంలో ఆంగ్లేయుల రాజకీయ ప్రాబల్యం |
| --- | --- |

**పాఠం పరిచయం**

ఆంగ్లేయులు మరియు ఫ్రెంచివారి సైనిక సామర్థ్యం, రాజకీయ మహత్వాకాంక్షలు మరియు స్థానిక రాజుల అంతఃకలహాలు యుద్ధాలకు ప్రేరణ ఇచ్చాయి దీనివలన ఆంగ్లేయులు భారతదేశంలో అనేక యుద్ధాలను చేశారు చాణక్యతతో మరియు కుటిలనీతుల నుండి కర్నాటక మరియు బెంగాల్‌లో క్రీ.శ 1857 వరకు తమ ఆధిపత్యంను స్థాపించారు.

**సామర్థ్యాలు**

1] భారతదేశంలో ఆంగ్లేయుల రాజకీయ అభివృద్ధికి సహాయపడిన అంశాలు తెలుసుకోవడం.

2] ప్లాసి మరియు బక్సార్ యుద్ధాలకు కారణాలు, పరిణామాలను తెలుసుకోవడం.

3] కర్నాటిక్ యుద్ధ కారణాలు, పరిణామాలు తెలుసుకోవడం.

4] సైన్య సహకార పద్ధతి అర్థం, కరారులు తెలుసుకోవడం.

5] "దత్తు పిల్లలకు హక్కులేదు అను నీతిని పరిచయం చేయడం.

©KTBS Not to be republished

## ప్లాసియుద్ధ (క్రీ.శ1757)

బెంగాల్ మొగల్ సామ్రాజ్యవు అభివృద్ధి ప్రాంతంగాయుండేది దాని అధికారిగా అలివర్ధి ఖాన్ మొగల్ సామ్రాజ్య పతన మార్గంలో ఉన్నప్పుడు స్వతంత్రుడైనాడు అతని తరువాత సిరాజ్-ఉద్-దౌలా బెంగాల్ నవాబయ్యాడు. సిరాజ్ ఉద్-దౌలా నవాబు యువకుడైనందున ఆంగ్లేయులు అతని కళ్ళుగప్పి అతని అనుమతి పొందకుండానే కల్కత్తాలో పోర్ట్‌విలియం కోటను బలపరచారు అంతేగాక వ్యాపార రిచేటులను దురుపయోగం చేసేవారు.



సిరాజ్-ఉద్-దౌలా

### ప్లాసియుద్ధానికి కారణాలు :

ఆంగ్లేయులు తన ఆదేశాలను పాటించుకుండా, తన శత్రువులతో కలిసి కుతంత్రాలు చేస్తున్నారని నవాబు భావించాడు. దానికికోపగించుకొని, బ్రిటిష్ కోటలను స్వాధీనం చేసుకున్నాడు ఇదే తరువాత ప్లాసి యుద్ధానికి కారణమయ్యింది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

నవాబ్ సిరాజ్ ఉద్ దౌలా దాడివార్త విన్న మద్రాస్ కంపెని అధికారి రాబర్ట్ క్లైవ్ ఆధ్వర్యంలో కల్కత్తా కు సైన్యం రవాణా చేశారు బెంగాల్ పరిస్థితి గ్రహించిన క్లైవ్ నవాబ్ కు వ్యతిరేకంగా లోపలకుట్ర జరిపాడు సిరాజ్ ఉద్ దౌలా సేనాని మీర్ జాఫర్ కు నవాబ్ పట్టం ఆశ చూపించి, రహస్య ఒప్పందం చేసుకున్నాడు.

నవాబ్ సేనాని మీర్ జాఫర్ నవాబ్ కావాలనే ఆశతో ఆంగ్లేయులతో ఒప్పందం చేసుకున్నాడు దాని ప్రకారం నవాబ్ అయిన వెంటనే ఆంగ్లేయులకు 175 లక్షల రూపాయలు ఇవ్వాల్సి వచ్చింది ఈ నల్ల వ్యవహారంలో అమీన్‌చంద్ అను వ్యాపారి మధ్యవర్తిగా వహించాడు.



రాబర్ట్ క్లైవ్



మీర్ జాఫర్

ఆంగ్లేయులు సిరాజ్ ఉద్-దౌలా సైన్యం మధ్య ప్లాసి అను చోట క్రీ. శ 1757 జూన్ 23న యుద్ధం జరిగింది. యుద్ధంలో మీర్ జాఫర్ ఆంగ్లేయులకు సహాయపడ్డాడు. అంతిమంగా సిరాజ్-ఉద్-దౌలా ఓడిపోయి చంపబడ్డాడు. మీర్ జాఫర్ చేసిన ద్రోహంతో ఆంగ్లేయులకు విజయం లభించింది. దానివలన బ్రిటిష్ వలస స్థావర పాలన స్థాపించబడింది.

**పరిణామాలు**

ఆధునిక భారతదేశ చరిత్రలో ప్లాసియుద్ధం ఒక నిర్ణాయకమైన యుద్ధం అయింది. ఈ యుద్ధంవలన సిరాజ్ - ఉద్ - దౌలా ఓటమి వలన ఆంగ్లేయులు బెంగాల్ రాజకీయంలో గొప్ప స్థానం పొందారు.

- ఆంగ్లేయుల కృపతో మీర్ జాఫర్ బెంగాల్ నవాబ్ అయ్యాడు. అయితే అతడు ఆంగ్లేయుల చేతిలో కీలుబొమ్మ అయ్యాడు
- బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెని అపారమైన డబ్బు మరియు 24 పరగణాలు అను జిల్లా జమీన్దారి హక్కు పొందింది.
- ప్లాసి యుద్ధం తరువాతి బక్సార్ యుద్ధానికి కారణమయ్యింది.

Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

- వ్యాపారులుగా వచ్చిన ఆంగ్లేయులు వెంటనే పరిపాలన చేయు అధికారం పొందారు.
- ప్లాసి విజయం భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్య స్థాపనకు నాంది అయ్యింది.

**బక్సార్ యుద్ధం (క్రీ.శ1764)**

మీర్ జాఫర్ సుదీర్ఘ కాలం ఆంగ్లేయులకు అంతంలేని కోరికలు తీర్చడంలో విఫలుడైనాడు. అందువల్ల ఆంగ్లేయులు అతనిని నవాబు స్థానం నుండి పదవీచ్యుతి చేసి అతని అల్లుడు మీర్‌ఖాసిమ్‌ను నవాబును చేశారు.

**కారణాలు** : మీర్ ఖాసిమ్ స్వతంత్ర మనోభావం కలిగినవాడైయుండెను. ఆంగ్లేయులు దురుపయోగం చేసుకుంటున్న దస్తక్‌లను పరిశీలించి బెంగాల్‌లోని వ్యాపారాలన్నింటినీ సుంక (పన్ను) రహితం చేశాడు. దీనివలన భారతదేశవర్తకుల పైపోటి ఆంగ్లేయులు ఎదుర్కొనవలసివచ్చింది అందువలన మీర్ ఖాసింను నవాబు స్థానం నుండి దించేశారు తిరిగి మీర్ జాఫర్‌ను అధికారంలోనికి తెచ్చారు.

అందువలన కోపగించుకున్న మీర్ ఖాసిమ్ అవధ్ సంస్థానపు నవాబు షూజా - ఉద్ - దౌలా మరియు మొగల్ రాజు రెండవ షా ఆలంతో కలిసి ఒక సైనిక మైత్రి కూటమి చేసుకున్నాడు వారి సహాయంతో బెంగాల్‌ను తిరిగి వశపరచుకొనుటకు ఆంగ్లేయుల పై క్రీ.శ 1764లో యుద్ధం ప్రకటించాడు ఇదే ప్రసిద్ధిచెందిన బక్సార్ యుద్ధం ఈ యుద్ధంలో హెక్టర్ మన్రో నాయకత్వంలోని ఆంగ్లేయుల సైన్యం మీర్ ఖాసిమ్ సంయుక్త సైన్యంను ఓడించింది షూజా - ఉద్ - దౌలా రోహిలఖండంలో ఆశ్రయం పొందాడు రెండవ షా ఆలం ఆంగ్లేయులతో కలిసిపోయాడు మీర్ ఖాసిం యుద్ధరంగం నుండి పారిపోయాడు.

**పరిణామాలు :**

- మీర్ జాఫర్ తిరిగి బెంగాల్ నవాబైనాడు.
- బక్సార్ యుద్ధంవల్ల బెంగాల్‌లో ఆంగ్లేయులు ఈస్ట్ ఇండియా కంపెని పరిపాలనను స్థిరపరచుకొంది.
- ఈ యుద్ధం వలన ఆంగ్లేయుల ప్రభావాన్ని బెంగాల్ నుండి అలహాబాద్ వరకు విస్తరించడానికి అవకాశం కల్పించింది.
- మొగల్ రాజు రెండవ షా ఆలం నుండి బెంగాల్ ప్రాంతపు దివాని హక్కును (పన్ను వసూలు చేయడం) పొందారు.
- క్రీ.శ 1765లో మీర్ జాఫర్ మరణం తరువాత నిజామ్ - ఉద్ - దౌలాను బెంగాల్ నవాబు అయ్యాడు.

**కర్నాటిక్ యుద్ధాలు (క్రీ.శ. 1746-1763)**

మొగల్ సామ్రాజ్యంలోని ఒక ప్రాంతమే "కర్నాటిక్" కోరమాండల తీరం (నేటి తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తీర ప్రదేశం) మరియు దాని వెనుక ప్రాంతాన్ని యూరోపియన్‌లు "కర్నాటిక్" (carnatic) అని పిలిచేవారు.

©KTBS
Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఆంగ్లేయులు, ఫ్రెంచివారి మధ్య దక్షిణ భారతదేశ వ్యాపారాలపైన నియంత్రణ కొరకు పైపోటి జరిగి, స్వల్ప కాలంలోనే అది యుద్ధ మార్గాన్ని పట్టునట్లు చేసింది. ఈ నేపథ్యంలో జరిగిన మూడు యుద్ధాలను కర్నాటిక్ ప్రదేశం ముఖ్య భూమిక అయింది. అందువల్ల ఈ యుద్ధాలను "కర్నాటిక్ యుద్ధాలు" గా చరిత్రలో గుర్తించారు.

## ప్రథమ కర్నాటిక్ యుద్ధం (క్రీ.శ.1746-1748)

**కారణాలు :**

- భారతదేశంలో ఆంగ్లేయులు మరియు ఫ్రెంచివారి మధ్య వ్యాపారాలపైన నియంత్రణ, పైపోటి మరియు రాజకీయ కారణాలు యుద్ధానికి కారణమైంది.
- ఐరోపా ఖండంలో ప్రారంభమైన ఆస్ట్రియా ఉత్తరాధికారత్వపు కారణం కొరకు ఇంగ్లాండ్ మరియు ఫ్రాన్స్‌ల మధ్య యుద్ధం ప్రారంభమయ్యింది. ఇది భారతదేశంలో వ్యాపారం చేస్తున్న ఇద్దరి మధ్య యుద్ధాలకు కారణమయ్యింది.

ఆర్కాట్ కర్నాటిక్ రాజధాని ఆంగ్లేయులు ఆగ్నేయతీర ప్రాంతాలను జయించి, ఫ్రెంచ్‌వారి రాజధాని పాండిచ్చేరిని వశపరచుకొనుటకు ప్రయత్నించుచుండిరి. దానికి ప్రతీకారం తీర్చుకోవడానికి ఫ్రెంచివారి గవర్నర్ డూప్లె మద్రాసును వశపరచుకొన్నాడు. ఆంగ్లేయులు ఆర్కాట్ నవాబ్ అన్వరుద్దీన్ సహాయం కోరాడు. నవాబు తిరిగి మద్రాసును వశపరచుకొనుటకు సైన్యాన్ని పంపాడు అయితే నవాబు సైన్యం ఓడిపోయింది అంతలో ఐరోపా ఖండంలో ఆంగ్లేయులు మరియు ఫ్రెంచివారి మధ్య యుద్ధం ఆగిపోయి ఒప్పందం ఏర్పడింది. ఈ ఒప్పందం భారతదేశంలో కూడా అన్వయించబడింది.

> మొదటి కర్నాటిక్ యుద్ధంలో ఫ్రెంచివారు పైచేయి సాధించారు ఇది 'ఏక్స్ - లా - చాపెల్' ఒప్పందంతో అంతమొందింది.

**పరిణామాలు :**

- మద్రాసు ఆంగ్లేయుల చేతికి వశమయింది.
- ఫ్రెంచివారు ఆర్కాట్‌లో తమ స్థానాన్ని భద్రపరచుకొన్నారు దీనివలన డూప్లె ఘనత పెరిగింది.
- పరస్పరం యుద్ధ ఖైదీలను విడుదల చేశారు.

## రెండవ కర్నాటిక్ యుద్ధం (క్రీ.శ1749-1754)

**కారణాలు :** ఆర్కాట్ మరియు హైద్రాబాద్‌లలో సింహాసనం కోసం సమస్యలు ఉద్భవించాయి. ఇది యుద్ధానికి ముఖ్య కారణమైంది.

ఆర్కాట్‌లో చందాసాహెబ్, అన్వరుద్దీన్ హైద్రబాద్ లో నాసిర్ జంగ్ మరియు ముజాఫరజంగ్‌ల మధ్య సింహాసనం కోసం పైపోటి ప్రారంభమయ్యింది.

గుంపుల మధ్య అనుసందానం చేయడం ద్వారా డూప్లే చందాసాహెబ్ మరియు ముజాఫరజంగ్ మధ్య ఒకే కూటమి చేసుకున్నారు. అన్వరుద్దీన్‌ను ఓడించి, హత్య చేశాడు అతని కుమారుడు మహమ్మద్ అలి తిరుచిరాపళ్ళికి పారిపోయాడు.

చందాసాహెబ్ ఆర్కాట్‌లో ముజాఫర్ జంగ్ హైద్రాబాద్‌లో నవాబు అవ్వడానికి ఫ్రెంచివారు సహాయం చేశారు కొద్దికాలం తరువాత ముజాఫర్ జంగ్ హత్యకు గురి అయ్యాడు అతని స్థానంలో

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఫ్రెంచివారు సలాబత్ జంగ్‌ను నవాబును చేశారు అందువలన కోపగించుకున్న ఆంగ్లేయులు రాబర్ట్ క్లైవ్ నాయకత్వంలో ఆర్కాట్‌ను వశపరచుకొని, చందాసాహెబ్‌ను హత్యచేశారు. అంతేకాకుండా మహమ్మద్ అలిని ఆర్కాట్ నవాబుగా చేశారు. ఈ యుద్ధం తరువాత డూప్లెను ఫ్రెంచి ప్రభుత్వ వాపస్సు పిలుచుకొంది 1754 లో 'పాండిచేరి ఒప్పందం' తో యుద్ధం ముగిసింది.

**పరిణామాలు :**

- ఆర్కాట్ లో ఫ్రెంచివారి శక్తి ప్రభావాలు తగ్గాయి.
- ఆంగ్లేయులు పన్ను వసూలు చేయు మరియు సైన్య విభాగాలను పెట్టుకొను అధికారం పొందారు.

రెండవ కర్నాటిక్ యుద్ధం చివరినాటికి ఆంగ్లేయులు ఆర్కాట్‌లో, ఫ్రెంచివారు హైదరాబాద్‌లో తమ ప్రాబల్యం నిలబెట్టు కున్నారు.

## మూడవ కర్నాటిక్ యుద్ధం (క్రీ.శ. 1758-1763)

**కారణాలు :** ఐరోపా ఖండంలో సప్తవార్షిక యుద్ధం క్రీ.శ 1756 లో ప్రారంభమయ్యింది. దీని పరిణామంగా భారతదేశంలో ఫ్రెంచివారు మరియు ఆంగ్లేయుల మధ్య మూడవ కర్నాటిక్ యుద్ధం ప్రారంభమయ్యింది.

క్రీ.శ 1760 సంవత్సరంలో ఆంగ్లేయుల సేనాని సర్ ఐర్‌కోట్‌కు ఫ్రెంచ్ గవర్నర్ కౌంట్ డి ల్యాలి కి పాండిచేరి సమీపంలో వాండివాష్‌లో యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో ఫ్రెంచ్‌వారు ఓడిపోయారు. ఫ్రెంచివారు ఆంగ్లేయులకు శరణులయ్యారు యూరప్‌లో ఇదే సమయానికి యుద్ధాలు ముగిసి, ప్యారిస్ ఒప్పందమయింది. దీని పరిణామంగా కర్నాటిక్ యుద్ధాలు అంత్యమయ్యాయి.

**పరిణామాలు :**

- భారతదేశంలో ఫ్రెంచివారి రాజకీయ మరియు సైనిక ప్రభావం అంతమయింది.
- భారతదేశంలో ఆంగ్లేయులు యూరప్ యొక్క ప్రతిభాశక్తిగా ఎదిగారు.



లార్డ్ వెల్లెస్లి

## సైన్య సహకార పద్ధతి (క్రీ.శ 1798)

ఆంగ్లేయుల గవర్నర్ జనరల్ లార్డ్ వెల్లెస్లి సైన్య సహకార పద్ధతిని క్రీ.శ 1798 లో అమల్లోకి తెచ్చాడు ఇది ఆంగ్లేయుల రాజ్య విస్తరణకు మరియు భారతదేశం మీద బ్రిటిష్ రాజకీయ నియంత్రనకు సహాయపడు ఒక గొప్ప చట్టం అయింది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

తమ సరిహద్దు రాజులనుండి ప్రమాదాలు కలుగకుండా ఆంగ్లేయుల సేనా సహాయం పొందడానికి భారతదేశ రాజులను ప్రేరేపించాడు. ఈ దృష్టితో ఒక్కొక్కసారి వారిని బలవంతం కూడాచేశాడు.

**షరతులు (కరారులు) :**

- ఈ పద్ధతిని ఒప్పుకున్న రాజులు ఆంగ్లేయుల సైనికదళాన్ని తమ రాజ్యంలో పెట్టుకోవాలి.
- సైనికదళానికి అగు ఖర్చులను నగదు రూపంలో ఆంగ్లేయులకు అందించాలి.
- వారి ఆస్థానంలో బ్రిటిష్ నివాసి (Resident) ని పెట్టు కోవాలి అతని ఖర్చును వారే భరించాలి.


### సైన్య సహకారపద్ధతి పరిణామాలు

- సైనిక ఖర్చుల అగాధ భారం భారతీయ రాజ్యాలను ఆర్థికంగా బలహీనపరిచింది.
- ఆంగ్లేయులు భారీ భూప్రదేశాలను తమ ఆధీనంలోనికి తీసుకున్నారు.
- ఈ పద్ధతికి లోబడిన రాజ్యాలు తమ పరమాధికారాన్ని పోగొట్టుకున్నాయి.

**సైన్య సహకార పద్ధతికి ఒప్పుకున్న రాజ్యాలు :**
హైద్రాబాద్, మైసూర్, తిరువాంకూర్, బరోడా, జైపూర్, జోధ్‌పుర్, భరత్‌పుర్, నాగపూర్, గ్వాలియర్, ఔద్, తంజావూరు, సూరత్ మొదలైనవి.

### దత్తు పిల్లలకు హక్కు లేని చట్టం (1848)

దత్తుపిల్లలకు హక్కు లేదు చట్టాన్ని లార్డ్ డల్‌హౌసి అను గవర్నర్ జనరల్ అమల్లోకి తెచ్చాడు. ఏ ఒక భారతీయ రాజుకు మగపిల్లలు లేనిచో వారు దత్తు పుత్రునికి పట్టాభిషేకం చేయుహక్కు లేదని ఇతడు ప్రతిపాదించాడు


లార్డ్ డల్‌హౌసి

పుత్ర సంతానం లేకుండా చనిపోయిన రాజుల రాజ్యాలు ఆంగ్లేయుల వశమయ్యాయి దత్తు స్వీకార పద్ధతి భారతదేశంలో ప్రాచీనకాలం నుండి ఆచరణలో ఉండేది. అది రూఢీకి వ్యతిరేకంగా ఉండేది.

**పరిణామాలు :**

- ఈ కుట్ర పద్ధతి పరిణామంగా ఔధ్, సతారా, నాగపూర్ మరియు ఝాన్సి మొదలైన రాజ్యాలు నేరుగా ఆంగ్లేయుల వశమయ్యాయి.
- క్రీ.శ 1556లో డల్‌హౌసి తన దేశానికి తిరిగి వెళ్ళునప్పుడు భారతదేశలో $\frac{2}{3}$ (మూడింట రెండు భాగాలు) భూప్రదేశం ఆంగ్లేయుల పరిపాలనకు లోబడింది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**ముఖ్య సంవత్సరాలు (క్రీ.శ)**

- 1757 : ప్లాసి యుద్ధం
- 1764 : బక్సార్ యుద్ధం
- 1746 నుండి 1763 : కర్నాటిక్ యుద్ధాలు
- 1798 : సైన్య సహకార పద్ధతి
- 1848 : దత్తు పిల్లలకు హక్కులేని చట్టం

**I కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. ప్లాసి యుద్ధం తరువాత బెంగాల్‌కు ____________ నవాబు అయ్యాడు
2. బక్సార్ యుద్ధం లో పాల్గొన్న మొగల్ రాజు ____________ .
3. రెండవ కర్నాటిక్ యుద్ధం ____________ ఒప్పందంతో ముగిసింది.
4. వాండివాష్ యుద్ధం ____________ లో జరిగింది

**II కింది ప్రశ్నలను ఒక వాక్యంలో సమాధానమివ్వండి.**

1. బక్సార్ యుద్ధం ఎవరి మధ్య జరిగింది?
2. కర్నాటిక్ యుద్ధాలలో అంతిమంగా ఎవరు గెలిచారు?
3. సైన్య సహకార పద్ధతిని ఎవరు అమలు చేశారు?
4. దత్తు పిల్లలకు హక్కులేదు అను పద్ధతిని ఎవరు అమలు చేశారు?

**III కింది ప్రశ్నలను గుంపులో చర్చించి, సమాధానాలివ్వండి.**

1. బక్సార్ యుద్ధ పరిణామాలు ఏవి?
2. ప్లాసియుద్ధానికి కారణాలు ఏవి?
3. "సైన్యసహకార పద్ధతి" పరిణామాలు తెలపండి?
4. "దత్తు పిల్లలకు హక్కులేదు' పద్ధతికి లోనైన భారతీయ రాజ్యాలను పేర్కొనండి?

☆ ☆ ☆

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 3 | బ్రిటిష్ పరిపాలనా పరిణామాలు |
| --- | --- |

## పాఠం పరిచయం

క్రీ.శ. 1600 నుండి 1757 వరకు బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెని కేవలం ఒక వ్యాపార కంపెనీగా ఉండేది. వ్యాపార హితాసక్తిని ఎత్తుకొనివచ్చిన ఆంగ్లేయులు క్రమేణ రాజకీయ ఆసక్తిని పెంచుకున్నారు. ప్రారంభంలో భారతదేశ వివిధ రాజకీయ శక్తులకు మనవి చేస్తూ తమ వ్యాపార హితాసక్తిని పెంచుకున్నారు. క్రమేణ వారు మనవి సూత్రానికి బదులు యుద్ధ సూత్రం అలవరచుకొన్నారు. దీనివల్ల రాజకీయంగా బలాఢ్యులయ్యారు. యుద్ధాలతో పొందిన భారతదేశాన్ని భౌద్ధికంగా తమ ఆధీనంలోనికి తెచ్చుకొను దూరదృష్టి ఉపాయాలు రూపించారు. వారి దూరదృష్టి కలను నెరవేర్చుకోవడానికి పరిపాలనా సంస్కరణలను ఒక సాధనా మార్గంగా ఉపయోగించుకున్నారు. రాజకీయ, ఆర్థిక వ్యవస్థ, సామాజిక క్షేత్రాలలో వివిధ చట్టాలు అమలుచేశారు. తమ బహుముఖ హితాసక్తియే వారి లెక్కాచారంగా ఉండేది. అయితే, అమల్లోకి వచ్చిన చట్టాలను 'సంస్కరణలు'అని పిలిచారు. ప్రారంభంలో భారతీయులు అలాగే నమ్మేవారు. వారు అమలు చేసిన సంస్కరణల వలన భారతీయ సమాజంపై మంచి పరిణామాలంనచో అది ఆకస్మికం అని మనం భావించవచ్చు. ఈ పాఠంలో 'సంస్కరణల'కు సంబంధించిన నాలుగు క్షేత్రాలలో వివేచన జరపడమైంది. పన్ను, ఆంగ్లవిద్య, ఆర్థిక ప్రభావం మరియు చట్టపరమైన అభివృద్ధి ఆ నాలుగు క్షేత్రాలు.

**సామర్థ్యాలు**

1] పన్ను (శిస్తు) వ్యవస్థలో అమల్లోకి తెచ్చిన శాశ్వత జమీన్దారి పద్ధతి, మహల్‌వారి పద్ధతి, రైతువారి పద్ధతులు, లక్షణాలను గుర్తించగలరు.

2] భారత దేశంలోనికి ప్రవేశించిన ఆంగ్లవిద్య పద్ధతి గురించి వివరాలు పొందగలరు.

3] ఆర్థిక ప్రభావాలను పట్టీచేయగలరు.

4] చట్టపరమైన అభివృద్ధిలను గురించి తెలుసుకుంటారు.

©KTBS Not to be republished

## భూశిస్తు చట్టం

ఒక నిర్దిష్ట ప్రమాణంలో ఆదాయం ప్రభుత్వ ఖజానాకు వచ్చేటట్లు చేయడం. అంతేగాక




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

భారత దేశంలో యుద్ధాల ఖర్చులను నింపడానికి చేతినిండా వేతనం పొందుతున్న వేలాది మంది బ్రిటిష్ సిబ్బంది వేతనం కొరకు, ఇతర ఉద్దేశాలకు కంపెనీకి అగాధమైన డబ్బు అవసరముండేది. దానికొరకు కంపెని భారతీయ రైతులనుండి దుబారిగా భూశిస్తును వసూలు చేసింది.

గవర్నర్ జనరల్ వారన్ హేస్టింగ్స్ తన అధికారావధిలో శిస్తు (పన్ను) వసూలు కొరకు వేలం వేయు వ్యవస్థను అమల్లోకి తెచ్చారు. వేలం సమయంలో జమీన్దారులు పరస్పర పైపోటీతో ఎక్కువ మొత్తం శిస్తు ఇవ్వడానికి ఒప్పుకొన్ననూ, తరువాత వసూలు చేయడంలో విఫలం చెందేవారు. ఈ విధంగా శిస్తు ప్రమాణం హెచ్చు తగ్గులయ్యేది. ఆంగ్లేయుల సమస్యల పరిష్కారంగా ఇంకా ఇతర మూడు రకాల పద్ధతులను వారు ఆచరణలోనికి తెచ్చారు.

### 1. శాశ్వత జమీన్దారి పద్ధతి (క్రీ.శ. 1793)



కార్న్ వాలీస్

గవర్నర్ జనరల్ కార్న్ వాలీస్ బెంగాల్, బీహార్, ఒరిస్సాలలో భూశిస్తును శాశ్వత పద్ధతిలో నిర్దిష్టపరచడానికి నిర్ణయించాడు. శిస్తు సేకరణకు సంబంధించి, కార్న్‌వాలీస్ జమీన్దార్‌లతో చేసుకొన్న ఒప్పందాన్ని శాశ్వత జమీన్దారి పద్ధతి అంటారు. శాశ్వత జమీన్దారి పద్ధతిలో జమీన్దారులు బ్రిటిష్ ప్రభుత్వ ఏజెంట్లుగా పనిచేశారు. కంపెని గుత్త భాగం శాశ్వతంగా నిర్దిష్ట పరచబడింది. అందువల్ల ప్రభుత్వానికి నిర్దిష్టప్రమాణంలో ఆదాయం వచ్చినట్లయింది. శిస్తు వసూలు కొరకు ప్రభుత్వం చేయు ఖర్చు తక్కువయింది. భూయజమానులైన ప్రబల జమీన్దారులు అనేక కఠిణ సందర్భాలలో ప్రభుత్వానికి మద్ధతు నిచ్చారు. తమను మద్ధతివ్వడానికి, సమర్థించడానికి ఇలాంటి అనేక క్రొత్త వర్గాలను ఆంగ్లేయులు సృష్టించారు.

**రైతులపైన పరిణామాలు** : అధికంగా శిస్తు సేకరించడం ద్వారా జమీన్దారులు వ్యవసాయదారులపైన పెత్తనం చలాయించారు. భూయజమానులు వ్యవసాయ ఉత్పత్తులను పెంచడంలో ఎటువంటి ఆసక్తి చూపలేదు. పంటలు నాశనమైననూ రైతులు గుత్త కట్టాల్సి వచ్చేది. మొత్తానికి శాశ్వత జమీన్దారి పద్ధతిలో వ్యవసాయ రంగం కుంటుపడింది. తమ పరిశ్రమలకు కావలసిన వాణిజ్య పంటలు పండించడానికి రైతులను ఒత్తిడి చేయడం ద్వారా రైతులను మరింత పేదలను చేశారు. ఈ కారణంతో జీతగాళ్ళ పద్ధతి తీవ్రంగా పెరిగింది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**2. రైతువారి పద్ధతి. (క్రీ.శ. 1820)**

రైతువారి పద్ధతి అనగా మధ్యవర్తుల సహాయం లేకుండా రైతులే నేరుగా ప్రభుత్వానికి శిస్తు చెల్లించు పద్ధతి. ప్రభుత్వం సాగుబడిదారుల మధ్య నేరు సంబంధమే రైతువారి పద్ధతి ముఖ్య లక్షణం. ఈ పద్ధతిని దక్షిణ మరియు ఉత్తర భారతదేశంలో అమల్లోకి తేవడమైంది. ఈ పరిణామంలో ఈ పద్ధతి శాశ్వత జమీన్దారి పద్ధతికంటే భిన్నంగాలేదు.

రైతువారి పద్ధతిలో భూమిని కొలచి, భూసారవంతం, నీటిపారుదల అనుకూలాలు గమనించి శిస్తును నిర్ణయించేవారు. ఉత్పత్తిలో నిర్దిష్ట భాగం శిస్తుగా మార్చడమైంది. కాలానుగుణంగా శిస్తును నిర్ణయించబడేది. నిర్ణయించిన భూశిస్తు విపరీతంగా పెరుగుతుండేది. కరువు లేదా వరదల వల్ల పంట పూర్తిగా హానికిలోనైననూ రైతులు శిస్తు తప్పకుండా కట్టాల్సి వుండేది. ఈ పద్ధతిని మద్రాస్ ప్రాంతమంతటా సర్ థామస్ మన్రోగారు 1820 లో అమల్లోకి తెచ్చారు.

**3. మహల్వారి పద్ధతి (క్రీ.శ. 1833)**

మహల్ అనగా గ్రామం లేదా ఎస్టేట్ అని అర్థం. మహల్‌కు భూశిస్తును నిర్ణయించేవారు. స్థానిక జమీన్దారులు రైతులందరి భూశిస్తుకు భాధ్యుడుగా ఉండేవాడు. 19వ శతాబ్దంలో అమల్లోకి వచ్చిన ఈ పద్ధతి ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లోని కొన్ని భాగాలు మరియు పంజాబ్‌లో అమల్లో ఉండేది.

**భూశిస్తు పద్ధతుల మొత్తం పరిణామాలు**

- భూమిని అమ్మకపు వస్తువుగా ఆంగ్లేయులు మార్చారు.
- భూ వేలం మరియు అమ్మకపు ప్రకరణలు పెరిగాయి.
- భూశిస్తును నగదు రూపంలో ఇస్తున్న కారణంతో డబ్బు మహత్వం పెరిగింది.
- ఆదాయం పెంచుకోవడానికి. చాలామంది జమీన్దారులు ఆహార ధాన్యాలకు బదులుగా ప్రత్తి, జనుము, దుంపలు, చెరకు లాంటి వాణిజ్య పంటలు పండించడానికి రైతులను ఒత్తిడి చేశారు. వాణిజ్య పంటలు ఎగుమతికి యోగ్యంగా ఉండేవి. వాటిద్వారా ఆంగ్లేయులకు లాభదాయకం అనిపించింది. దీని ఫలంగా ఆహార పదార్థాల కొరత ఏర్పడింది.
- జమీన్దారి పద్ధతిలోనే అనేక క్రొత్త రైతు వర్గాలు పుట్టుకొచ్చాయి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ఆంగ్లవిద్య

విద్య ప్రతి వ్యక్తిని స్వతంత్రున్ని చేయు సాధనం. విద్య ద్వారా లభించు జ్ఞానంతో జీవితాన్ని సుమధురంగా తీర్చిదిద్దుకోవడానికి సాధ్యపడుతుంది. ఆంగ్లేయులు ఆంగ్లవిద్యను సార్వత్రీకరణం చేసినందున భారతీయులు వాటి లాభాలు పొందారు. అన్ని వర్గాల వారికి విద్యలభించినట్లయింది.

1813 నాటి చార్టర్ చట్టంలో భారతీయుల విద్యకొరకు ఒక లక్ష రూపాయలు కేటాయించబడింది. అయితే, ఈ డబ్బులో ప్రభుత్వం 1823 వరకు ఒక రూపాయి కూడా విద్యకొరకు ఖర్చు చేయలేదు. భారతీయ చింతనాకారులు, విదేశీ క్రైస్తవ మత ప్రచారకులు ఆధునిక విద్య ఇచ్చేదానిపరంగా ఉద్యమం నడిపారు. ఈ దృష్టిలో కంపెని లెక్కాచారం భిన్నంగా ఉండేది. తన పరిపాలనలో కింది స్థాయి ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేయడానికి ఆంగ్లం రాని భారతీయులు తక్కువ వేతనంలో కావాల్సివచ్చారు. తమకు నిష్ఠావంతులైన భారతీయ విద్యావంత వర్గాన్ని సృష్టించడం వారి ఉద్దేశం. క్రొత్త విద్యాచట్టాన్ని అమలు చేసిన కీర్తి లార్డ్ మెకాలె మరియు చార్లెస్‌వుడ్‌లకు దక్కుతుంది.


లార్డ్ మెకాల


చార్లెస్ వుడ్

## విద్యా మాధ్యమం గురించిన వివాదం

విద్యా మాధ్యమానికి సంబంధించి కొంతమంది ఆంగ్ల విద్వాంసులు భారతీయ భాషల ద్వారా భారతీయ విషయాలను నేర్పాలని వాదించారు. మరికొంతమంది పాశ్చాత్య విజ్ఞానం, సాహిత్యాన్ని ఆంగ్ల భాషలో నేర్పాలని వాదించారు. వివాదం చివరకు పరిష్కారమై (1835లో), గవర్నర్ జనరల్ విలియం బెంటింక్ పాశ్చాత్య విజ్ఞానం మరియు ఆంగ్ల మాధ్యమం పరంగా విద్యాచట్టాన్ని ప్రతిపాదించాడు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

కొంతమంది ఐరోపా విద్వాంసులు ప్రాచీన భారతీయ సాంస్కృతిక ఉన్నతిని పశ్చిమంలోని ప్రపంచానికి పరిచయం చేశారు. 1784లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా వచ్చిన సర్ విలియం జోన్స్ కల్కత్తాలో 'ఏషియాటిక్ సొసైటి ఆఫ్ బెంగాల్' స్థాపించాడు. సంస్కృత భాష ఉన్నతిని చాటి చెప్పాడు. సర్ చార్లెస్ విల్కిన్స్ 1785లో భగవద్గీతను ఆంగ్లంలోనికి అనువాదం చేశాడు. మ్యాక్స్ ముల్లర్ 'ఋగ్వేదం' మరియు ఇతర గ్రంథాలను అనువాదం చేశాడు.

బెంటింక్ ప్రతిపాదనకు అతని కార్యనిర్వాహక సమితిలో సభ్యుడైన మెకాలెగారి టిప్పణి ఆధారంగా ఉండేది. మెకాలె ఒక కరుడు గట్టిన ఆంగ్లవాది అయ్యాడు. పౌర జ్ఞానం తక్కువ స్థాయిదని అతని వాదం. సంస్కృత వ్యాకరణాన్ని అతను కఠినంగా అపహాస్యం చేశాడు. భారతీయులను వారి సాంస్కృతిక వేర్లనుండి దూరం చేయడం అతని అంతిమ గురి. "ఒక మంచి ఐరోపా గ్రంథాలయంలోని ఒక బీరువాలోని ఒక వరుసలోని పుస్తకాలకు మొత్తం పూర్వ జ్ఞాన సరి సాటికాదు'' అను అతని మాటలు అతనిలో గల చెడు మనస్సుకు సాక్షి.

1854లో ఆంగ్లేయులు భారతదేశంలో క్రొత్త విద్యా చట్టాన్ని రూపించారు. ఇది చార్లెస్ వుడ్ నివేదిక మీద ఆధార పడింది. స్వల్ప కాలంలోనే కల్కత్తా, ముంబై మరి యు మద్రాసులలో విశ్వవిద్యాలయాలు (1857) స్థాపించబడ్డాయి. ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయం ఇలా దశదశలుగా విద్యా వ్యవస్థ అమల్లోకి వచ్చింది. విద్యా క్షేత్రంలో పర్యవేక్షణకు విద్యాశాఖలను ప్రాంతాలలో ఏర్పాటు చేయడమైంది. 1844లో ఆంగ్ల భాష పరిపాలనయొక్క అధికార భాష అయింది.



బాంబె విశ్వవిద్యాలయం

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



మద్రాస్ విశ్వవిద్యాలయం

©KTBS Not to be republished

## పాశ్చాత్య విద్య పరిణామం

తరతరాల విద్యాపద్ధతి క్రమేణ పతనంవైపు మళ్ళింది. క్రొత్త విద్యావిధానంతో వివిధ భాషల భారతీయులు ఆంగ్ల భాషలో పరస్పరం చర్చించడానికి సాధ్యమైంది. ఇది జాతీయ భావాన్ని ప్రజలలో పెంచడానికి సహాయపడింది. యూరప్ భౌద్ధిక ఆలోచనలు క్రమేణ భారతీయ సమాజాన్ని ప్రవేశ దూరదృష్టి పరిణామాలను ఏర్పరచాయి. భారతీయ సాహిత్యంపైన కూడా తీవ్ర పరిణామాలు ఏర్పరచి, క్రొత్త సాహిత్య ఉద్యమాలకు కుడా ఈ విద్యాపద్ధతి కారణమయింది. అనేక వర్గాలు క్రొత్త సామాజిక హెచ్చరికను పొందాయి.

## ఆర్థిక ప్రభావం

18 మరియు 19వ శతాబ్ధాలలో జరిగిన ఇంగ్లాండులోని పారిశ్రామిక విప్లవం భారతీయ వ్యాపారం, వాణిజ్యంపైన తీవ్ర పరిణామాలు ఏర్పడ్డాయి. 1600 నుండి 1757 వరకు కంపెని కేవలం ఒక వ్యాపార కంపెనీగా ఉండేది. ప్లాసియుద్ధం తరువాత అది భారతీయ వ్యాపారం, ఉత్పత్తుల పైన ఏక చక్రాధిపత్యం సాధించడానికి బెంగాల్‌లో తన రాజకీయ అధికారాన్ని బాగా ఉపయోగించుకుంది. అదే సమయంలో ముడి ప్రత్తి అమ్మకం పైన కూడా అది ఏక చక్రాధిపత్యం స్థాపించింది. దీని పరిణామంగా చేనేతవారు ముడి వస్తువులను అధిక దరలకు కొనుక్కొనునట్లు అయింది. మొత్తానికి బ్రిటిష్ వాణిజ్యనీతి యొక్క లక్ష్యం బ్రిటిష్ పరిశ్రమల అవసరాన్ని పూరించడమేతప్ప వేరే ఏమి కాదు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

భారతదేశం బ్రిటన్‌లోని యంత్ర నిర్మిత సరుకుల దిగుమతి మరియు బ్రిటన్‌కు కావలసిన ముడి వస్తువుల ఎగుమతి కావలసినంత మాత్రమే దాని ముఖ్య గురి. స్వతంత్ర వ్యాపార నీతిని అమలు చేయడం ద్వారా భారతదేశ కుటీర పరిశ్రమలు పతనం వైపు మళ్ళాయి.

బ్రిటిష్ పరిపాలనా సమయంలో భారతదేశం పేద దేశంగా మార్పు చెందడానికి ముఖ్య కారణం దేశ సంపద ఇంగ్లాండుకు తరళివెళ్ళడమే. ఇంగ్లాండుకు డబ్బు రవాణాను దాదాబాయి నౌరోజిగారు చెప్పినట్లుగా సంపదను ఖాళీచేయుట (Drain of wealth) ముఖ్య కారణం. భారత దేశంలోని బ్రిటిష్ పౌరులు వివిధ క్షేత్రాలలో పెట్టుబడులు పెట్టి సంపాదించిన లాభాలు సంపద ఖాళీ (కారిపోవడం) కావడానికి మరొక ప్రముఖ మూలం.




దాదాబాయి నౌరోజి

సంపద ఖాళీ చేయడం పరిణామంగా భారత దేశం పేద దేశం కావడంతోపాటు, దేశంలో పెట్టుబడుల కొరత ఏర్పడింది. దీనివల్ల పారిశ్రామికాభివృద్ధికి ఆటంకం ఏర్పడింది. అర్థశాస్త్ర పితామహుడు ఆడంస్మిత్ భారతదేశంలో పరిపాలన చేస్తున్న ఆంగ్లేయులను 'దోపిడీదారులు'గా వర్ణించాడు.

## చట్టపరమైన అభివృద్ధి

### రెగ్యులేటింగ్ చట్టం (క్రీ.శ. 1773)

భారతదేశ రాజ్యాంగ సంస్కరణలు ఆంగేయుల పరిపాలనా కాలనుండి ప్రారంభమయ్యాయని చెప్పవచ్చు. ఈ దేశపు రాజ్యాంగ చరిత్రలో రెగ్యులేటింగ్ చట్టం ఒకప్రముఖ కాలఘట్టం భారతదేశంలో గవర్నర్ జనరల్ వారన్ హేస్టింగ్స్ ఈ చట్టాన్ని 1773 లో అమలులోకి తెచ్చారు. భారత దేశంలో బ్రిటీషుల పరిపాలకు ఈ చట్టమే పునాది అయింది ఇది ఈస్ట్ ఇండియా కంపెనీకి రాజ్యాంగాన్ని సమకూర్చింది.



వార్న్ హేస్టింగ్స్

### పిట్ ఇండియా చట్ట (క్రీ.శ. 1784)

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

భారతదేశ పరిపాలనావిధానం గురించి ఇంగ్లాండ్ ప్రభుత్వానికి తృప్తివుండలేదు. దాని వైపు ఇంకా ఎక్కువ దృష్టి పెట్టాలని నిర్ణయించింది. అందువలన ప్రధానమంత్రి పిట్ ఒక చట్టాన్ని తెచ్చారు. ఈ చట్టం ఈస్ట్ ఇండియా కంపెనీని బ్రిటిష్ రాజ్యపు ఆధీనంలోనికి తెచ్చి దానిని ఒక విభాగమని పరిగణించింది తరువాత అనేక చట్టాలను బ్రిటీషులు ప్రవేశపెట్టారు.

### మార్లె మింటో సంస్కరణలు (క్రీ.శ 1909)

లార్డ్ మింటో భారతదేశంలో వైస్‌రాయ్‌గావుండేవాడు అదే సమయంలో లార్డ్ మార్లె సెక్రెటరి ఆఫ్ స్టేట్‌గా వుండేవారు. లార్డ్ కర్జన్ యొక్క పారదర్శక పరిపాలన భారతీయ విప్లవకారులు నడిపించిన ఉగ్రఉద్యమం మొదలైన కారణాలవలన మార్లెమింటో సంస్కరణలు అమలులోకి వచ్చునట్లు చేశారు ఈ చట్టం ప్రకారం ప్రభుత్వ కార్యక్రమాలలో అర్హులైన భారతీయులను చేర్పించుకోవడానికి అవకాశం కల్పించాయి కేంద్ర శాసనసభలో సభ్యుల సంఖ్యను పెంచడానికి నిర్ణయించబండింది ప్రాంత్య శాసనసభను విస్తరించబడింది.

మార్లె మింటో సంస్కరణలు భారతదేశ రాజ్యాంగ ఘటనలో ఎటువంటి. విప్లవాత్మక మార్పు తీసుకురాలేదు ప్రజాప్రతినిధులకు ఏ జవాబ్దారి కూడా ఇవ్వలేదు.

### మాంటెగ్యు - చార్లెస్ ఫర్డ్ సంస్కరణలు (క్రీ.శ 1919)

మార్లె మింటో సంస్కరణలు భారతీయులకు సమాధానాన్ని కల్గించ లేదు. 1917లో అప్పుడు సెక్రెటరి ఆఫ్ స్టేట్‌గావున్న మాంటేగ్యు ఒక ప్రతిపాదన ప్రవేశపెట్టారు భారతీయులకు పరిపాలనలో ఎక్కువ ప్రాధాన్యతనిచ్చే స్వయం అధికార సంస్థలు అభివృద్ధి చెందున్నట్లు చేయడమే బ్రిటిష్ ప్రభుత్వపు నీతి అయిందని ఈ ప్రకటనలో స్పష్టంచేశారు అప్పుడు భారతదేశ వైస్‌రాయ్‌గావున్న లార్డ్ మింటో ఈ చట్టాలకు భారతదేశంలో అమలులోకి తెచ్చాడు సెక్రెటరి ఆఫ్ స్టేట్ యొక్క ఇండియా కౌన్సిల్‌లో సభ్యుల సంఖ్యను పెంచడ మైంది వీరి అధికారావధి 5 సంవత్సరాలుగా నిర్ధారించబడింది భారతదేశ హై కమిషనర్ ఒకరిని లండన్‌లో నియమించబడింది.

### 1935 నాటి చట్టం

మార్లె మింటో సంస్కరణలు భారతీయులకు తృప్తి తెచ్చిపెట్టలేదు. ప్రజలను సమాధాన పరచుటకు 1935 యొక్క భారతప్రభుత్వ చట్టం మహత్తర మార్పును కల్గించింది. ప్రాంతాలు మరియు రాజ్యాల కూటమివలన భారతదేశ కూటమి నిర్మాణం అయింది. కేంద్ర ప్రభుత్వంలో ద్విముఖ పరిపాలన పద్ధతిని అమలులోకి తెచ్చారు. ప్రాంతీయ ప్రభుత్వంలో జవాబ్దారి ప్రభుత్వాలు ఉనికిలోనికి వచ్చాయి ఈ చట్టం భారతదేశ ఘటనాత్మక చరిత్రలో ఒక మైలురాయి అయ్యింది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అభ్యాసాలు

**I. ఈ కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానమివ్వండి.**

1. శాశ్వత జమీన్దారి పద్ధతిని అమలులోనికి ఎవరు తెచ్చారు?
2. రైతువారి పద్ధతి అనగా నేమి?
3. 1813 యొక్క చార్టర్ చట్టంలో భారతీయ విద్యకు కేటాయించిన మొత్తం డబ్బు ఎంత?
4. భారతదేశంలో రెగ్యులేటింగ్ చట్టాన్ని ఎవరు, ఎప్పుడు అమలులోనికి తెచ్చారు?
5. 1857లో స్థాపింపబడ్డ భారతీయ విశ్వవిద్యాలయాలు ఏవి?

**II. ఈ కింది ప్రశ్నలకు గుంపులో చర్చించి సమాధానాలివ్వండి.**

1. శాశత్వ జమీన్దారి పద్ధతివలన రైతులు మీద ఏర్పడిన పరిణామలేవి?
2. పాశ్చాత్య విద్యా పరిణామాలను తెలపండి.
3. భారతదేశంలో ప్రముఖ చట్టపరమైన సంస్కరణలను పేర్కొనండి.

**III. జతపరచండి.**

| ఎ | బి |
|---|---|
| వారన్ హేస్టింగ్స్ | శాశ్వత జమీన్దారి పద్ధతి |
| కార్న్ వాలీస్ | ఇంగ్లీష్ విద్యా నీతి |
| థామస్ మన్రో | పన్ను వసూలు వేలం వ్యవస్థ |
| విలియం బెంటింక్ | సంపదకారిపోవు సిద్ధాంతం |
| దాదాబాయి నౌరోజి | రైతువారి పద్ధతి. |

**IV. చర్చించండి.**

1. బ్రిటిష్ కాలంలోని పన్ను పద్ధతి మరియు ప్రసిద్ధ పన్ను పద్ధతి.

☆ ☆ ☆



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 4 | సాంఘిక - మత సంస్కరణలు |
|---|---|

## పాఠం పరిచయం

పాశ్చాత్య విద్య అమలు భారతీయులలో ఒక క్రొత్త చైతన్యాన్ని కల్పించింది. అంతేగాక అది భారతీయ సమాజ బలహీనతలు మరియు పతనాన్ని బహిరంగం చేసింది. దీనివల్ల భారతీయులకు తమ సమాజంలోని లోపాల గురించి తెలియడమేగాక, వాటిని సరి చేయడానికి మార్గాలు వెతకడం ప్రారంభించారు. ఈ దిశలో సంఘ సంస్థలను స్థాపించడం ద్వారా భారతీయ సమాజాన్ని సంస్కరించడానికి శ్రమించిన 19వ శతాబ్దపు సాంస్కృతిక నాయకుల కార్యాలను మనమిప్పుడు నేర్చుకుందాం.

**సామర్థ్యాలు**

1] 19వ శతాబ్దంలో భారతీయ సమాజ చైతన్యానికి కారణమైన అంశాలు, ఆలోచనాకారుల ప్రయత్నాలను గురించి తెలుసుకోవడం.

2] సమాజ జాగృతికి సంఘ సంస్థలు, సంస్కర్తలు చేసిన సేవలను స్మరించుకోవడం.

3] సామాజిక సంస్కరణోద్యమం నుండి ఏర్పడిన పరిణామాలను అర్థం చేసుకోవడం.

©KTBS Not to be republished

ఆధునికపాశ్చాత్యవిచారధారయొక్కపరిణామంగా భారతదేశంలో ఒకనూతనజాగృతిఏర్పడింది, పాశ్చాత్య సంస్కృతి, వేషభూషణాలు, ప్రవర్తనలు, సమాజం, మత (ధార్మిక) విచారాలు, నమ్మకాలు మరియు ఆంగ్లేయుల సామాజికఆదర్శాలు భారతీయులపైనగట్టిప్రభావం చూపాయి. విశేషంగా భారతీయులు పాశ్చాత్యుల వైజ్ఞానిక విచారధారలు, మానవతావాదం మరియు కార్యకారక పాశ్చాత్యుల సిద్ధాంతాలకు ప్రభావితులయ్యారు. ఈ అభివృద్ధుల పరిణామం వర్తకస్థావరాల పాలన కాలంలో భారతదేశంలో నవోదయం ఉద్భవించడానికి నాందిఅయింది. సమానత్వ ఆశయాలను చాటు క్రొత్తజ్ఞానమే ఈ నవోదయ ఉద్యమం. దీనిని సంఘ సంస్కరణ పేరుతో కూడా పిలుస్తారు. ఈ ఉద్యమాలు దలిత మరియు మహిళా వర్గాల సామాజిక సబలీకరణానికి అధిక ప్రాధాన్యతనిచ్చాయి. ఆంగ్లవిద్యను భారతీయుల విమోచనాదారి అని ప్రతిపాదిస్తూనే, వర్తక స్థావరాల సిద్ధాంతాలను భారతీయులపైన మోపుతూ వెళ్ళారు. మన దేశానికి పెద్ద పరంపర ఉంది. అయితే పరంపరలోని విషయాలన్నీ అనుకరణీయమైనది కావు అందులోని మూఢనమ్మ కాలను నిర్మూలించ వలసిన అవసరం ఉంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

### రాజారామ మోహన్ రాయ్ (బ్రహ్మ సమాజం క్రీ.శ.1828)

ఆధునిక కాలపు భారత దేశంలో సామాజిక జాగృతి కల్పించడంలో రాజారామ్ మోహన్‌రాయ్ మొదటివారు. వీరిని 'భారత దేశ నవోదయ పితామహుడు' అని రవీంద్రనాథ్ టాగూర్ పిలిచి ఉండుట సమర్థనీయమైనది.



రాజారామ్ మోహన్ రాయ్

జడ (నిదాన) భారతీయ సమాజంలో చైతన్యం నింపు ఉద్దేశ్యంకలిగియుండిన రాజా రామ్‌మోహన్ రాయ్ 1814లో 'ఆత్మీయ సభా' అను సంస్థను స్థాపించారు. ఇది 1819 నాటికి బలహీనపడింది. తరువాత 1828లో "బ్రహ్మసభా"ను స్థాపించారు. అది మరుసటి సంవత్సరం 'బ్రహ్మసమాజం'గా నామకరణం చెందింది. రాజారామ్ మోహన్ రాయ్ తూర్పు మరియు పశ్చిమంయొక్క ఆలోచనల సమన్వయ ప్రతినిధి అయ్యారు. సతీ సహగమనపద్ధతి, కులవ్యవస్థ, విగ్రహపూజ, బహు భార్యత్వం, బాల్య వివాహాలు మరియు అన్ని రకాల మూఢ నమ్మకాలను బ్రహ్మసమాజం బలంగా వ్యతిరేకించింది. రాజారామ్ మోహన్‌రాయ్ మరియు వారి సహచరులు అర్థహీన సతీసహగమన పద్ధతిని నిర్మూలించమని బ్రిటిష్ ప్రభుత్వాన్ని కోరారు. దీనివలన అప్పటి గవర్నర్ జనరల్ అయిన విలియమ్ బెంటింక్ సతీసహగమన పద్ధతి ఆచరణను చట్టవ్యతిరేకమని ప్రతిపాదించాడు (1829). పాశ్చాత్య విద్యను ప్రతిపాదించిన రాజా రామ్‌మోహన్ రాయ్ వాటి ద్వారా అమానవీయ పద్ధతులను అరికట్టాలని బలంగా నమ్మారు. వితంతువుల పునర్వివాహం మరియు ఏకదేవతారాధనపరంగాగల రాజా రామ్‌మోహన్ రాయ్ 'సంవాద కౌముది' పత్రిక ద్వారా సంఘ సంస్కరణోద్యమ ప్రక్రియ ప్రారంభించారు.



వితంతువుల శోచనీయ స్థితి

వైచారికత్వం ద్వారా హిందూమతాన్ని పరిశుద్ధం చేయడానికి రాజా రామ్‌మోహన్ రాయ్ ప్రయత్నించారు. రాజారామ్ మోహన్ రాయ్ ఆంగ్లవిద్యను ప్రతిపాదించిన మొదటివారిలో ఒకరు. తమ ఖర్చుతో ఆంగ్లపాఠశాల నడిపేవారు. వారు వేదాంత కళాశాలను కూడా స్థాపించారు. రాజారామ్ మోహన్‌రాయ్ భారతీయ పత్రికోద్యమ ప్రధాన పబ్లిషర్స్‌లో ఒకరు. వీరు చాలా వార్తా పత్రికలు ప్రకటించారు. మొత్తానికి వీరు జీవితమంతా సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడినారు. వారి సమాజముఖ కార్యాలను తరువాత దేవేంద్రనాథ్ టాగూర్ మరియు కేశవ చంద్ర సేన్ కొనసాగించారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

మీరు తెలుసుకోండి : 'రాజా' అన్నది రామ్‌మోహన్ రాయ్‌గారికి మొఘల్ బాద్‌షా 1829 లో ఇచ్చిన బిరుదు.

### ఆత్మారామ్ పాండురంగడు (ప్రార్థనా సమాజం క్రీ.శ1867)

ప్రార్థనా సమాజాన్ని ఆత్మారామ్ పాండురంగడు ప్రారంభించారు. బ్రహ్మసమాజం తరువాత ఇది ముఖ్యంగా వృద్ధిచెందిన సామాజిక ఉద్యమం. ఇది ముంబై ప్రదేశంలో ప్రారంభమైన ప్రముఖ సాంఘిక సంస్కరణా సంస్థ బాల్ వాగ్లె, ఎన్.జి. చందావర్కర్, యం.జి.రానడె మరియు ఇతరులు దీని ముఖ్య నాయకులు. సాంఘిక సంస్కరణలు వారి ముఖ్య గురి. వితంతు పునర్వివాహం, కులాంతర వివాహం, మహిళల హోదా ఉన్నతీకరణం మరియు శోషిత వర్గాలవారి అభివృద్ధివైపు దృష్టి సారించారు. అంతేగాక నిర్గతికరులకు, అనాథలకు ఆశ్రమాలు స్థాపించారు. వితంతువుల ఉద్ధారంకొరకు విద్యా సంస్థలు స్థాపించారు.



యం. జి. రానడె

### జ్యోతిబా పులె (సత్యశోధక సమాజం క్రీ.శ 1873)

జ్యోతిబాపులె నుండి మహారాష్ట్రలో బ్రాహ్మణేతర ఉద్యమం ప్రారంభమయింది, మహారాష్ట్రలోని బడుగువర్గాల వారిలో జాగృతి కల్గించు నేపథ్యంలో వారు సత్యశోధక సమాజాన్ని స్థాపించారు. అస్పృశ్యులు, అనాధల, కొరకు పాఠశాలలు తెరిచారు. బ్రాహ్మణ పురోహిత ఆధిపత్యాన్ని ఖండించిన వీరు గులామగిరి (బానిసత్వం) అను కృతిని రాసి, తమ ఆలోచనలు వివరించాడు. వీరి పత్ని సావిత్రి బాయి జతలో పూణెలో బాలికల పాఠశాల ప్రారంభించాడు. బాల వితంతువులకు 1863లో పునర్వసతి కేంద్రం ప్రారంభించడం ద్వారా జరుగుతున్న శిశుహత్యా ప్రకరణలను తప్పించు ప్రయత్నం చేశాడు. వితంతు పునర్వివాహాలను ప్రేరేపించాడు. వాస్తవంగా పులెను బి.ఆర్. అంబేద్కర్ తమ తాత్విక మార్గదర్శకులుగా స్వీకరించారు



జ్యోతిబాపులె

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**యువ బెంగాల్ ఉద్యమం.**

రాజా రామ్‌మోహన్ రాయ్ సంస్కరణా స్పందన బెంగాల్‌లోని అనేక యువగాను ఆలోచనాకారులను ప్రేరేపించింది. ఇది "యువ బెంగాలి" ఉద్యమానికి నాంది అయింది. ఆంగ్లో - ఇండియన్ యువకుడు వెన్రి వివియన్ డిరోజియో ఈ ఉద్యమ నేత. స్పందన మరియు వివేచనతో ఆలోచించునట్లు వారు యువకులకు పిలుపునిచ్చారు. అయితే భారతీయులు ఆ సమయంలో వారి పిలుపుకు సరిగ్గా స్పందించలేదు..

## స్వామి దయానంద సరస్వతి (ఆర్య సమాజం క్రీ.శ. 1875)



స్వామి దయానంద సరస్వతి

స్వామి దయానంద సరస్వతి (1824-1883) ఆర్యసమాజం స్థాపించారు. వారి మొదటి పేరు మూలశంకర్. ప్రాచీన భారతీయ వేదాల కాలంలో ఆదర్శ సమాజం ఉండేది. అలాంటిదే సమాజం నేడు స్థాపన కావాలనేది వారి ఆశయం ఈ నేపథ్యంలో దయానంద సరస్వతి "వేదాలకు వెనుతిరగండి" అని పిలుపునిచ్చారు, వీరు విగ్రహపూజ, అస్పృశ్యత, బాల్య వివాహం మరియు కులవ్యవస్థను ఖండించారు. స్వామి దయానంద సరస్వతి కులాంతర వివాహాలు మరియు వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారు. అంతేకాకుండా ఏకదేవతారాధనను ప్రతిపాదించారు.

స్వామి దయానంద సరస్వతి తమ విచారధారలను ప్రసిద్ధ కృతియైన "సత్యార్థ ప్రకాశం"లో వ్యక్తపరచారు. ఆర్య సమాజం భారతీయ విద్యాభివృద్ధికి శ్రమించడంతో పాటు, జాతీయోద్యమానికి స్ఫూర్తినిచ్చింది, ఆర్యసమాజ నాయకులైన లాలా హంసరాజ్ లాహోర్‌లో "దయానంద ఆంగ్లోవేదిక్ పాఠశాల"(DAV-1886) స్థాపించారు. తిలక్, లాలా లజపతి రాయ్ లాంటి జాతీయ నాయకులు ఆర్యసమాజ సిద్ధాంతం మరియు ఆలోచనలతో గాఢంగా ప్రభావితులయ్యారు. మతమార్పిడి చెందిన వారిని మళ్ళీ హిందూ మతానికి రావడానికి దయానంద శిష్యులైన శ్రద్ధానంద 'శుద్ధి ఉద్యమం' ప్రారంభించారు.


స్వామి దయానంద సరస్వతి కేవలం జన్మాధారంగా బ్రాహ్మణులు అధికారం పొందడాన్ని తిరస్కరించారు. స్త్రీలతోపాటు అందరికీ వేదాలను నేర్చుకొను అధికారముందని ప్రతిపాదించారు. గోపూజను ప్రతిపాదించారు. సంక్షిప్తంగా చెప్పాలంటే ఆర్య సమాజం స్వరాజ్యం మరియు స్వదేశీ భావనలను ప్రేరేపించండం ఒక ఆందోళనంగా ఉండేది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




©KTBS Not to be republished

**స్వామి వివేకానందుడు (రామకృష్ణ మిషన్ క్రీ.శ.1897)**

"మేల్కొండి! మేల్కొని లేవండి! గురి(గమ్యం) చేరేవరకు నిలబడవద్దు" ఇది స్వామి వివేకానందుడు భారతీయ యువతకు పిలుపునిచ్చారు. వీరి మొదటి పేరు నరేంద్రనాథ్ దత్త. వీరు కల్కత్తాలో 1863 జనవరి 12న జన్మించారు. రామకృష్ణ పరమహంసుల శిష్యులైన




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

వీరు తదనంతరం సన్యాసం స్వీకరించారు. రామకృష్ణ పరమహంస మరణానంతరం వారి శిష్యులందరిని కలిపి మార్గదర్శనం ఇచ్చు బాధ్యత నరేంద్రనాథ దత్త భుజస్కందాల పైన పడింది. 1892లో ఖేత్రి సంస్థానపు రాజు సలహామేరకు నరేంద్రనాథ్ దత్త స్వామి వివేకానంద అను పేరుగా మార్చుకొన్నారు. అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన ప్రథమ విశ్వమత సమ్మేళనంలో (1893) వారు హిందూ మతం ప్రతినిధిగా పాల్గొన్నారు. అక్కడ వారు వేదాంతాలను గురించి చేసిన ఉపన్యాసం వారిని విశ్వవిఖ్యాతుల్ని చేసింది. పశ్చిమ సంస్కృతియొక్క సాధనలు, మహిళా సమానత్వ ఆశయాలు వారిని పట్టుకొన్నాయి.

భారతదేశాన్ని కాలినడకతో సంచరించిన వివేకానందుడు భారతదేశంలోని అప్పటి సాంఘిక స్థితిగతులు చూసి బాధపడ్డారు. ప్రజలు ఎప్పటివరకు ఆకలి, పేదరికం మరియు అజ్ఞానంలో ఉంటారో అప్పటివరకు నేను మళ్ళీ మళ్ళీ జన్మమెత్తి దానిని నిర్మూలించడానికి శ్రమిస్తాను అనేవారు.



శ్రీరామ కృష్ణపరమహంస



స్వామి వివేకానందుడు

పండిత్ ఈశ్వర చంద్ర విద్యాసాగర్ బ్రాహ్మణేతర విద్యార్థులకొరకు సంస్కృత కళాశాలను స్థాపించారు. 1856లో మొదటిసారి ఉన్నత వర్గాలలో చట్టబద్ధ విధవా పునర్వివాహం కల్కత్తాలో విద్యాసాగర్ నేతృత్వంలో జరిగింది.

మానవహిత మరియు సమాజ సేవను నిరంతరం జరుపుకొనిపోవడానికి వారు రామకృష్ణ మిషన్ స్థాపించారు. స్త్రీల గురించి అపారమైన శ్రద్ధ, గౌరవం కల్గిన స్వామీజీ, "స్త్రీల ఉద్ధరణ మన దేశ ఉద్ధరణ" అని నొక్కి చెప్పారు. 'దరిద్ర నారాయణు'ల (పేదలు) సేవకు పిలుపు నిచ్చారు. మొత్తానికి భారతదేశ ఉన్నతికి కలగన్నారు.

బాల గంగాధర తిలక్ స్వామివివేకానందున్ని "భారతదేశ జాతీయత యొక్క నిజమైన పితామహుడు"గా వర్ణించాడు. సుభాష్ చంద్ర బోస్‌తో కలిపి అనేక మంది జాతీయ పోరాటవీరులు వీరి రచనల వలన ప్రేరేపితులయ్యారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

స్వామి వివేకానందుడు విశ్వ మత సమ్మేళనానికి వెళ్ళడానికి ముందు మైసూరు సంస్థానాన్ని సందర్శించారు. వివేకానందున్ని తమ అంతఃపురానికి ఆహ్వానించిన 10వ చామరాజ ఒడెయార్ సమ్మేళనానికి వెళ్ళడానికి ధనసహాయం చేశారు. వివేకానందుడి సలహామేరకు దళితులకు మూడు ప్రత్యేక పాఠశాలలను మైసూరు ఒడెయార్ ప్రారంభించారు.

**కార్యాచరణం :** వివేకానందుడు షికాగో మత సమ్మేళనంలో చేసిన ఉపవ్యాసం గురించి ఎక్కువ వివరాలు సేకరించండి.

## మేడం హె.చ్.పి. బ్లావట్స్కి మరియు కర్నల్ హెచ్.ఎస్.ఆల్కాట్

## (థియోసాఫికల్ సొసైటి-క్రీ.శ1875)

థియోసాఫికల్ సొసైటీని రష్యన్ మహిళ మేడం హెచ్.పి. బ్లావట్స్కి మరియు అమెరికాకు చెందిన కర్నల్ హెచ్.ఎస్. ఆల్కాట్ న్యూయార్క్‌లో స్థాపించారు. భారత దేశానికి ఆగమించి, చెన్నై సమీపంలోని ఆడ్యార్ అను చోట కేంద్ర కార్యాలయం ప్రారంభించారు. తరువాత డా. అనిబెసెంట్ ఆ సంస్థ అధ్యక్షులైరి. హెచ్. పి. బ్లావట్ స్కి రచయితగా చాలా ప్రముఖ్య గ్రంథాలు రాశారు. ఈ గ్రంథాలలో మానవీయ విశ్వ బాతృత్వం, తత్వశాస్త్రం, తులనాత్మక మతం మరియు ప్రకృతియొక్క సత్యం అవగాహన చేసుకోవడమని అభిప్రాయ పడ్డారు.

భారతీయ సంస్కృతికి ప్రభావితులైన వీరు భగవద్గీతను ఆంగ్లభాషకు అనువాదం చేశారు. "న్యూ ఇండియా" అను పత్రికను నడిపించారు, భారతదేశంలో థియోసాఫికల్ ఉద్యమ కేంద్ర శక్తిగా ముందుకు నడిపించారు.

©KTBS Not to be republished



మేడం హె.చ్.పి. బ్లావట్స్కి



అనిబెసెంట్



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com


### థియోసాఫికల్ సొసైటి ఉద్దేశాలు :

1. భేధ-బావాలన్ని వదిలి విశ్వ భాతృత్వాన్ని నెలకొల్పడం
2. మతం, తత్వశాస్త్రం మరియు విజ్ఞానం మొదలగువాటి గురించి తులనాత్మక అధ్యయనం చేయడం.
3. ప్రకృతి మరియు మానవులలో అంతర్గతమైన రహస్యాలు మరియు సుప్త శక్తుల గురించి పరిశోధన చేయడం.

అనిబెసెంట్ బనారస్‌లో సెంట్రల్ హిందూ కళాశాల స్థాపించారు. ఇది తరువాత బనారస్ హిందూ విశ్వవిద్యాలయం అను పేరు పొందింది. వారు తరువాత హోంరూల్ ఉద్యమం కూడా ప్రారంభించారు. వారు భారతీయ జాతీయ కాంగ్రెస్ మొదటి మహిళా అధ్యక్షురాలయ్యారు (1917).

### సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్ (అలిఘర్ ఉద్యమం)

చాలామంది ముస్లింలు పాశ్చాత్య విద్యను సంశయంతో చూసేవారు. తమ మత హితాసక్తికి ప్రమాదమని నమ్మారు. ప్రారంభంలో నవాబ్ అబ్దుల్ లతీఫ్ 1863లో "మహ్మడన్ లిటరరి సొసైటి"ని స్థాపించారు. ఈ సంస్థ ద్వారా ముస్లింలలో ఆంగ్ల విద్య విస్తరించడానికి ప్రయత్నించారు. దీనికితోడు హిందూ - ముస్లింల మధ్య సామరస్యం తెచ్చే ప్రయత్నం చేశారు. ఈ ప్రయత్నానికి ఉద్యమ స్వరూపం ఇచ్చినవారు సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్. 1817లో ఢిల్లీలో జన్మించిన వీరు బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీలో న్యాయాంగ అధికారిగా నియమించబడ్డారు. తన సముదాయం (మతం) ఆంగ్ల విద్యనుండి వంచితులై ఆర్థిక, సామాజిక అవకాశాలు పోగొట్టుకున్నారని భావించారు. విద్య పొందడం ద్వారా ప్రభుత్వంలో తన సముదాయం సరైన ప్రాతినిత్యం పొందుతుందని వారి గొప్ప ఆశగా ఉండేది.



సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్

అదేవిధంగా ఒక సాంఘిక సంస్కర్తగా పరదా పద్ధతి, బహుభార్యత్వం మరియు వివాహ విచ్ఛేదన (విడాకులు) పద్ధతులను వ్యతిరేకించారు. ఆంగ్లంలోని వైజ్ఞానిక మరియు సాహిత్య కృతులను ఉర్దూ భాషలోనికి అనువాదం చేయడానికి 'ట్రాన్స్‌లేషన్ సొసైటి'ని ప్రారంభించారు. తదనంతరం ఈ సంస్థ 'సైంటిఫిక్ సొసైటి'గా నామకరణం చెందింది. ముస్లింలను వైజ్ఞానిక ఆలోచనలను ప్రభావం చేయడానికి "అలిఘర్ ఇన్స్‌టిట్యూట్ గెజెట్" అను పత్రిక ప్రారంభించారు. ఈ పత్రిక ఇంగ్లీష్ మరియు ఉర్దూ భాషలలో ప్రకటించబడేది.


Not to be republished ©KTBS



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

### శ్రీనారాయణ గురు



శ్రీనారాయణగురు

శ్రీనారాయణగురు ప్రసిద్ధ మత, సంఘ సంస్కర్తగా ప్రసిద్ధి చెందినారు, వారు 1854లో తిరువాంకూర్ లోని 'ఏళవ' సముదాయ కుటుంబంలో జన్మించారు, "శ్రీ నారాయణ మత పరిపాలనా యోగం" అను సంస్థను 1903లో స్థాపించారు. దాని ద్వారా వారు కేరళకు చెందిన ఏళవ కుల సామాజిక, ఆర్థిక మరియు సాంస్కృతిక ప్రగతికొరకు శ్రమించారు. కుల వ్యవస్థ, ప్రాణి బలిని వ్యతిరేకించారు. సంస్కృత పాఠశాలలను ప్రారంభించి, అందులో కులమత భేద రహితంగా అందరికి ప్రవేశం ఇచ్చారు. వారు సుమారు ముప్పై దేవస్థానాలు నిర్మించారు. కేరళలోని అంటరానివారితో కలిపి అన్ని కులాలవారికి ప్రవేశం కల్పించారు. దేవాలయాలలో అన్ని మతగ్రంథాలతో కూడిన ఉత్తమ గ్రంథాలయం ఉండాలని కోరుకున్నారు. శ్రీనారాయణగురు వ్యాఖ్యానంలో వారి ఆశయం వ్యక్తమవుతుంది. "ఒకే దేవుడు, ఒకే మతం, ఒకే కులం"(one God, one Religion and one Caste) వీరి ప్రభావం కర్నాటకపైన కూడా ఏర్పడియుండటం గమనించవచ్చు. నారాయణగురు 1928లో స్వర్గస్థులైనారు..

**కార్యాచరణం**

శ్రీ నారాయణగురు గురించి మరియు తమిళనాడులో 1920వ దశాబ్దంలోఆత్మగౌరవ ఉద్యమాన్ని ప్రారంభించిన పెరియార్‌ల గురించి ఎక్కువ వివరాలు సేకరించండి.

## మహిళా సంఘ సంస్కర్తలు

మేడం హెచ్.పి. బ్లావట్స్కి, అనిబెసెంట్,సావిత్రి బాయిపులె, తారాబాయి శిందె, పండిత్ రమాబాయి మొదలగువారు భారతదేశ ప్రముఖ సంఘ సంస్కర్తలు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

### సావిత్రి బాయిపులె


సావిత్రి బాయిపులె

సావిత్రి బాయిపులె భారత దేశ ప్రసిద్ధ సంఘ సంస్కర్త, విద్యా సంస్కర్త మరియు కవయిత్రి. ఆమె భర్త జ్యోతిబాఫులెతో కలిసి పూణెలో బాలికల పాఠశాల ప్రారంభించడమేగాక తానే ఉపాధ్యాయురాలుగా పని చేసింది. బాల్యవితంతువుల కొరకు పునర్వసతి కేంద్రాలు తెరవడం ద్వారా జరుగుతున్న శిశుహత్యల ప్రకరణలను అంతమొందించడానికి ప్రయత్నించింది. కుల వ్యవస్థ మరియు లింగ అసమానత్వానికి వ్యతిరేకంగా పోరాడింది. దానికొరకు ఆమె సమాజ వ్యతిరేకరను ఎదుర్కొనవలసి వచ్చింది.

ఆమె భర్త జ్యోతి బాపులె గారి సామాజిక పోరాటాలలో వెన్నుదట్టి పని చేశారు. అతని మరణానంతరం సత్యశోధక సమాజాన్ని కొనసాగించారు ప్లేగు వ్యాధికి గురైన వారికి సేవను తను కుమారునిలో కలిసి చేస్తున్నప్పుడు ఆమె ప్లేగు రోగానికి గురైంది.

### తారాబాయి శిందె


తారాబాయి శిందె

తారాబాయి శిందె మహారాష్ట్రకు చెందిన మొదటి మహిళా పోరాట కారిణి జ్యోతిబా ఫులె గారి సత్యశోధక సమాజంలో క్రియాశీలక సభ్యురాలై సామాజిక పోరాటాలలో తమను పాల్గొనునట్లు చేసుకున్నారు. బాలా వితంతువుల రక్షణ మరియు వితంతు పునర్వివాహాలకు మద్ధతునిచ్చారు. తమ గ్రంథం స్త్రీ - పురుష తులనలో మహిళల శోషణను గట్టిగా ప్రతిఘటించింది.

### పండిత్ రమాబాయి


పండిత్ రమాబాయి

పండిత్ రమాబాయి గారు భారతదేశ ప్రసిద్ధ క్రైస్తవ సమాజ సంస్కర్త అనంతశాస్త్రి డొంగ్రె మరియు లక్ష్మీబాయి దంపతుల పుత్రికగా పశ్చిమ కనుమలలోని గంగామూల అనుచోట జన్మించారు. అప్పటి సామాజిక పరిస్థితికి వ్యతిరేకంగా విద్య అభ్యసించారు. ఇంగ్లాండులో చదివేటప్పుడు క్రైస్తవ మతం స్వీకరించారు. భారతీయ మహిళా ఉద్ధరణ కొరకు జీవితాన్నే పణంగా పెట్టి 1889లో "ముక్తి మిషన్" సంస్థను స్థాపించారు. ఈ సంస్థ వితంతువులు, అనాథలు మరియు దివ్యాంగులకు జీవనోపాధి కల్పిస్తూ ఇప్పటికీ కార్యంనిర్వహిస్తోంది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అభ్యాసాలు

### I కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.

1. సంవాద కౌముది ప్రతికను ప్రారంభిచిన వారు __________.
2. గులామగిరి (బానిసత్వం) అను గ్రంథ రచయిత ____________
3. లాహోర్‌లో దయానంద ఆంగ్లో వేదిక్ పాఠశాలను ప్రారంభించిన వారు ____________

### II. కింది ప్రశ్నలకు వాక్యంలో సమాధానమివ్వండి.

1. 'భారతదేశ నవోదయ పితామహుడు' అని ఎవరిని పిలుస్తారు
2. మహాదేవ గోవింద రానడె ఎవరు?
3. సత్యశోధక సమాజ స్థాపకుడెవరు?
4. "మేల్కోండి! మేల్కొని లేవండి! గురి చేరేవరకు నిలబడవద్దు" ఇది ఎవరి పిలుపు?
5. అనిబెసెంట్ ఎవరు?
6. అలిఘుర్ ఉద్యమ నేత ఎవరు?
7. శ్రీనారాయణగురు స్థాపించిన సంస్థ ఏది?
8. స్త్రీ పురుష తులనా గ్రంథ రచయిత్రి ఎవరు?
9. భారతదేశ ప్రసిద్ధ క్రైస్తవ సంఘ సంస్కర్త ఎవరు?

### III. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, సమాధానాలివ్వండి.

1. రాజారామ్ మోహన్ రాయ్ గారి సంఘ మరియు మత సంస్కరణల విధానాలు తెల్పండి.
2. సమాజ సంస్కరణలో జ్యోతిబా పులె పాత్ర ఏమిటి?
3. థియోసాఫికల్ సొసైటి ఉద్దేశ్యాలేవి?
4. ముస్లిం సముదాయాన్ని సంస్కరణలో సయ్యద్ అహ్మద్ ఖాన్ పాత్ర ఏమిటి?
5. వెనుకబడిన వర్గాల ను సంస్కరించడంలో నారాయణ గురు చేపట్టిన విధానాలేవి?
6. మహిళల సంస్కరణలో పండిత్ రమాబాయి గారి పాత్ర ఏమిటి?

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## IV జత పరచండి..

| ఎ | బి |
|---|---|
| స్వామి వివేకానందండు | అలిఘర్ ఉద్యమం |
| స్వామి దయానంద సరస్వతి | సత్యశోధక సమాజం |
| సయ్యద్ అహ్మద్ ఖాన్ | థియోసోఫికల్ సొసైటి |
| జ్యోతి బా పులె | రామకృష్ణ మిషన్ |
| అనిబెసెంట్ | ఆర్య సమాజం |

## V చర్చించండి.

"స్త్రీల ఉద్ధరణ మన దేశ ఉద్ధరణ". స్వామి వివేకానందుడి ఈ మాట నేటికీవ్యక్తమవుతూనే ఉంది. దీనిని గుంపులో చర్చించండి.

**కార్యాచరణం:**

మహాదేవ గోవింద రానడె, జ్యోతిబా పులె, రాజా రామ్మోహన్ రాయ్, స్వామి వివేకానందుడు, స్వామి దయానంద సరస్వతి, సర్‌సయ్యద్ అహ్మద్ ఖాన్ మరియు శ్రీ నారాయణగురు గార్ల జీవన చరిత్రలు చదవండి.

☆ ☆ ☆

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 5 | స్వాతంత్ర్య పోరాటాలు |
|---|---|

## పాఠం పరిచయం

భారతీయులు తమ స్వాతంత్ర్యం కొరకు అనేక పోరాటాలు చేశారు. భారతదేశ చరిత్రలో ఇదొక గొప్పమైలురాయి. భారతదేశంలో పోర్చుగీసువారు, డచ్చివారు, ఫ్రెంచివారు మరియు ఆంగ్లేయులు తమ వ్యాపార కేంద్రాలు స్థాపించారు భారతీయులను నిరంతరం శోషణకు గురి చేశారు. వారి ఆక్రమణకారి పద్ధతులు, అన్యాయం, ఆర్థిక శోషణకు వ్యతిరేకంగా భారతీయులు తొడతట్టి నిలబడ్డారు. ఆంగ్లేయులను భాంతదేశం నుండి వెలియాలని సంకల్పించి, పోరాటాలకు దిగారు. ఈ పోరాటంలోని దశలను ఇక్కడ వివరించబడింది.

**సామర్థ్యాలు**

1] ఆంగ్లేయులకు వ్యతికరేకంగా జరిగిన ప్రారంభ. ప్రతిఘటనలను తెలుసుకోవడం.

2] 1857 నాటి భారతీయ స్వాతంత్ర్య సంగ్రామానికి కారణమైన అంశాలను తెలుసుకొవడం.

3] ప్రథమ స్వాతంత్ర సంగ్రామంలో పోరాటం చేసినప్రముఖ నాయకుల పోరాటాలను స్మరించుకోవడం.

4] 19వ శతాబ్దంలో జాతీయత అభివృద్ధికి కారణమైన ప్రముఖ అంశాలను అవగాహనం చేసుకోవడం

5] మితవాదులు, అతివాదులు మరియు విప్లవకారుల తాత్వకస్థితి పద్ధతులను అర్థంచేసుకోవడం.

6] ఆంగ్లేయులకు వ్యతిరేకంగా గాంధీజీ ప్రయోగించిన అహింస మరియు సత్యాగ్రహ నీతిని ప్రశంసించడం ద్వారా గర్వపడటం

7] గాంధీజీగారి నాయకత్వపు గుణం, ధైర్యం, సత్యంసరళం, మానవీయత మరియు వినయాలను మెచ్చుకోవడం.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**ఆంగ్లేయులకు వ్యతిరేకంగా జరిగిన ప్రారంభ ప్రతిఘటనలు**

ఆగ్లేయులు ప్రాబల్యానికి వ్యతిరేకంగా భారతీయులు ప్రతిఘటించారు. బెంగాల్ నవాబు మీర్ జాఫర్ ఆశ - ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలుడైనందున అధికారం తొలగించారు. అతని అల్లుడు మీర్ ఖాసీమ్‌కు తాత్కాలిక అధికారమిచ్చి, ఆశచూపి, వంచించారు. అంతేగాక క్రీ.శ. 1767 నుండి 1799 వరకు ఆంగ్లో - మైసూరు యుద్ధాలు, క్రీ.శ 1775 నుండి. 1818 వరకు ఆంగ్లో-మరాఠి యుద్ధాలు జరిగాయి.

ఆంగ్లేయులు సిఖ్ఖులు, ఆఫ్ఘన్లు, నేపాలీలు, బర్మావారి మీద యుద్ధాలు చేసి భారతీయ ఉపఖండం తమ రాజకీయ ప్రభుత్వాన్ని స్థాపించారు. కర్నాటకలో కూడా ఇలాంటి అనేక పోరాటాలు జరిగాయి.

క్రీ.శ 1800 లలో దోండియావాఘ్ ఆంగ్లేయులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశాడు అయితే, ఆంగ్లేయులు మరాఠులు మరియు నిజాముల సహాయంతో వాఘ్‌ను బంధించిన అర్థర్ వెల్లెస్లె కోనగన్‌లో హత్యచేశాడు. క్రీ.శ. 1819లో కొప్పళలో వీరప్ప అను జమీన్దార్ నిజామ్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశాడు అయితే, ఇతనిని ఆంగ్లేయులు బంధించారు

క్రీ.శ 1824లో విజయపురం (బీజాపూర్) జిల్లాలోని సిందగిలో దివాకర్‌దీక్షిత్ మరియు బాలాజి దేశపాండె ఆంగ్లేయులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి, అక్కడ స్వంతంగా తామే పన్నులు సేకరించాడు. అయితే, ఆంగ్లేయులు దీనిని ఆపి అతనిని కారాగారం పాలు చేశారు. క్రీ.శ 1924 నుండి 1830లో బెళగావి జిల్లాలోని కిత్తూరులో ఆంగ్లేయులకు వ్యతిరేకంగా రాణి చెన్నమ్మ మరియు నిష్టావంత సేవకుడు సంగొళ్ళి రాయణ్ణ వీరావేశంతో పోరాడి వీర మరణం పొందారు.

దీనితోపాటు బాదామి, బిదనూరు నగర తిరుగుబాటు మరియు కొడగు తిరుగుబాటు ముఖ్యంగా జరిగాయి అయితే, ఆంగ్లేయులు సులభంగా భారతీయుల ప్రతిఘటనలను నియంత్రించి, తమ స్థానాన్ని భద్రపరచుకున్నారు.

అక్కడ జరిగిన భారతీయ స్వాతంత్ర్యోద్యమాలు సశస్త్ర తిరుగుబాటు ఉద్యమాలుగా గుర్తింపు పొందాయి. ఇలాంటి అనేక ఉద్యమాలు భారత దేశ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి నాంది అయ్యాయి.

## భారత దేశ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం (క్రీ.శ. 1857-58)

ఆధునిక భారతదేశ చరిత్రలో క్రీ.శ 1857వాటి ఒక ప్రముఖ చారిత్రాత్మక మైలురాయి అయింది. ఆంగ్లేయులు క్రీ.శ 1857 నాటి చారిత్రక ఘటనను కేవలం సిపాయిల తిరుగుబాటు గా పరిగణించగా, భారతీయ జాతీయ వాదులు భారతదేశ ప్రథమ 'స్వాతంత్ర్య సంగ్రామం'గా చాటి చెప్పారు. అదే బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిగిన మహాపోరాటం సిపాయిలు మరియు పౌరులు సామ్రాజ్యవాద ధోరణులను వేరుతోపాటు లాగేయాలని కోరుకున్నారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**కారణాలు**

ఆంగ్లేయుల సుదీర్ఘమైన పరిపాలనవలన భారతదేశ ఆర్థికవ్యవస్థ క్షీణించింది. వివిధ వర్గాలవారు తీవ్రమైన సంకష్టాలకు లోనయ్యారు. రైతులు పన్నుల భారం వలన క్రుంగిపోయారు, కుటీరపరిశ్రమలు నాశనమై, వంశపారంపర్యంగా ఆచరిస్తూ వస్తున్న కులవృత్తులవారు వీధుల పాలైనారు. దీనికి గల కారణాలను ఆర్థిక, సామాజిక, ధార్మిక, పరిపాలనాత్మక మరియు సైనిక కారణాలుగా విభజించవచ్చు. వీటిలో కొన్ని ప్రత్యక్ష కారణాలైతే మరికొన్ని పరోక్ష కారణాలయ్యాయి.

**1. రాజకీయ కారణాలు**

లార్డ్‌వెల్లెస్లి సైన్య సహకార పద్ధతి మరియు లార్డ్ డల్‌హౌసి ఆక్రమణలు మరియు దత్తుపిల్లలకు హక్కులు లేదు అను నియమం వలన అనేకమంది మహారాజులు, నవాబులు తమరాజ్యాలను కోల్పోయారు. సతార, జైపూర్, సంబల్‌పూర్, ఉదయ్‌పూర్, ఝన్సీ, అవధ్ మొదలైన రాజ్యాలు డల్‌హౌసి నీతికి బలిపోయిన రాజ్యాలు. అంతేకాకుండా రాజుల వేతనం నిలిపివేయబడింది. రాజుల బిరుదులు రద్దయ్యాయి. అవి సహజంగానే భారతదేశ పాలక వర్గం మరియు ప్రజల భావనలకు అఘాతాన్ని ఏర్పరచింది.

**2. పరిపాలనాత్మక కారణాలు**

ఆంగ్లేయులు అన్నిరకాలైన పౌరులు మరియు సైనిక ఉన్నత పదవులను యూరోపియన్ వారికే కేటాయించే ఉద్దేశంతో తమ క్రొత్త పరిపాలనా వ్యవస్థను రూపొందించారు. ఈ వ్యవస్థ స్వరూపం సామాన్యప్రజలకు చేరుటలో విఫలమై, పరిపాలనలో మధ్యవర్తుల పాత్ర ప్రముఖంగా ఉండేది. చట్టపరిపాలనలో సామాజిక శ్రేణి వ్యవస్థ క్షీణించుటకు దారి చూపింది. పర్షియన్ భాషకు బదులుగా ఇంగ్లీషును న్యాయాలయ భాషయై, జనానికి, భారతీయ కింది వర్గానికి సరిపోలేదు.

**3. ఆర్థిక కారణాలు**

ఆంగ్లేయులు తమ లాభకోసం భారతదేశ ఆర్థిక వనరులను మరియు సంపదను దోచుకోవడానికే తమ అధికారాన్ని ఉపయోగించారు, ఆంగ్లేయుల వ్యాపారం కొరకు కుటీర పరిశ్రమలు నాశనం చెందాయి. పన్ను విధానం చాలా పీడించేదిగా ఉండేది. అనేక తాలూకాదారులు, జమీందార్ల హోదాను మరియు ఆదాయమూలాలను లాక్కొన్నారు. పెద్ద ప్రమాణంలో సంపద సృష్టించబడింది. వ్యవసాయం, వాణిజ్యీకరణంతో రైతుల ఆర్థిక శక్తి క్షీణించింది. తీవ్రమైన కరువులు లక్షలాది మందిని బలితీసుకొన్నాయి. ఈ అంశాలన్ని భారతదేశాన్ని పేదరికంలోనికి నెట్టాయి.



బహదూర్ షా

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




సాంప్రదాయమైన నేతపని

### 4. సామాజిక మరియు ధార్మిక కారణాలు

అనేక సామాజిక మరియు ధార్మికపరమైన అంశాలు కూడా తిరుగుబాటుకు కారణమయ్యాయి. వారు భారతీయులను సంస్కృతి మరియు నాగరికతలేని అనాగరికులని వర్ణించారు. భారతీయులను 'పంది' "నల్ల జాతీయులు" మొదలైన పదాలతో సంభోందించేవారు. యురోపియన్‌ల ఉన్నత స్థితిలో ఉన్న హోటల్ మరియు క్లబ్‌లలో భారతీయులకు ప్రవేశం ఉండేది కాదు. "కుక్కలకు మరియు భారతీయులకు ప్రవేశం నిషేదం" అనే నామఫలకాలను అక్కడ తగిలించేవారు. సతీసహగమనం మరియు బాల్య వివాహాల నిషేధం, వితంతుపునర్వివాహాలకు ప్రోత్సాహంవంటి వాటినుండి హిందువులు తమ సామాజిక వ్యవస్థలో ఆంగ్లేయులు చేస్తున్న చేతి విధానమని భావించారు. అంతేగాకుండా రైలు మార్గం భారతీయులకు మిశ్రలేని తొత్తు అయింది. అన్ని వర్గాల ప్రజలు ఒకే బోగీలో ప్రయాణం, చేయడం ఉన్నత వర్గాలలో అనుమానంతో చూడదగినట్లయి.

### 5. సైనిక కారణాలు

భారతీయ సైన్యంలో అనేక అసంతృప్తులు ఉండేవి. సైనికులు ధార్మిక గుర్తులను మరియు పేటలను (రుమాలు) ధరించకూడదనే నిషేధం ఉండేది. భారతీయ సైనికులకు అతి తక్కువ జీతాలు మరియు భక్తి అవకాశాలు తక్కువగా ఉండేవి. ఆంగ్లేయ సైనికులకు ఎక్కువ జీతాలు మరియు ఇతర సౌకర్యాలు ఇవ్వబడేవి. భారతీయ సైనికులను చాలా దూర ప్రాంతాలకు కార్యనిమిత్తం అధిక వేతనం ఇవ్వకుండానే చాలా దూరంగా నియోజనం చేసేవారు. లార్డ్ క్యానింగ్ "సామాన్య సైన్య సేవాచట్టం" ప్రకారం సైనికులందరు ఆంగ్లేయుల ఆదేశం ప్రకారం ఎక్కడంటే అక్కడ కార్యనిమిత్తం వెళ్ళాల్సి ఉండేది. ఇవన్నియు భారతీయ సైనికులలో అసహనం కల్గించాయి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

### 6. తక్షణ కారణాలు

జనసమూహ తిరుగుబాటుకు 1857 సన్నివేశం పరిపక్వమైనది. వారిలో పేల్చడానికి ఒకే ఒక మందుగుండు అవసరం ఉండేది. 1857లో ఒక కొత్త రకమైన తూపాకిని (ఎన్ ఫీల్డ్ రైఫిల్)సైన్యంలో తీసుకురావడం సిపాయల తిరుగుబాటుకు తక్షణం కారణమైనది. ఎన్‌ఫీల్డ్ రైఫిల్‌కు తూటాలను నింపటానికి ముందు దానికి పూసిన కాగితాన్ని పంటితో చించివేయాల్సి ఉండేది. ఈ కాగితానికి పంది మరియు ఆవుల కొవ్వును ఉపయోగించారనే వార్త సైనికులలో వ్యాపించింది. ఇది హిందూ మరియు ముస్లిం సిపాయిల ధార్మిక భావనలకు ఆటంకాన్ని కల్గించింది. ఎవరైతే వాటిని ఉపయోగించడాన్ని నిరాకరిస్తారో వారు ఆంగ్లేయులచే శిక్షకు లోనయ్యేవారు.

#### తిరుగుబాటు స్థితి

మీరట్‌లో 1857 మే 10వ తేదీన తిరుగుబాటు ప్రారంభమైనది. అనంతరం ఉత్తరభారతదేశ రాజ్యాలలో విస్తారంగా తీవ్రమై బలపడింది. మీరట్‌లో తిరుగుబాటు ఉద్యమం ప్రారంభంకాకముందే బరక్‌పూర్‌లో (బెంగాల్) భారతీయ సైనికుడైన మంగల్‌పాండే క్రొవ్వు పూసిన తూపాకీని ఉపయోగించడానికి తిరస్కరించి, బహిరంగంగానే ఒక బ్రిటిష్ అధికారిని కాల్చాడు తరువాత అతడు కూడా హత్యచేయబడ్డాడు. మీరట్‌లో కంటికి కన్పించిన ప్రతి యూరోపియన్‌ను సిపాయిలు కాల్చారు. 'మారో ఫిరంగికో' (యూరోపియన్లను చంపండి) అని ఉద్రిక్తంగా అరుస్తూ ఢిల్లీ వైపుకు వెళ్ళారు. ఢిల్లీలో సిపాయిలు వృద్ధుడైన మరియు శక్తిహీనుడైన మొఘల్ రాజు రెండవ బహదూర్ షాను భారతదేశ చక్రవర్తిగా ప్రకటించారు.



మంగల్ పాండే


**ఫిరంగి:** : ఫిరంగి పదం పర్షియన్ నుండి వచ్చినది. దీనిని ఉర్దూ మరియు హిందీలలో విదేశీయులను నీచంగా సూచించడానికి ఉపయోగిస్తారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




భూపటంలో తిరుగుబాటు ప్రదేశాలు



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



ఝాన్సీరాణి లక్ష్మీబాయి

స్వల్ప కాలంలోనే తిరుగుబాటు విస్తారంగా వ్యాపించింది. ఢిల్లీ, కాన్పూర్, లక్నో, బరేలి, ఝాన్సి మరియు బిహార్‌లోని ఆరా ప్రముఖ విప్లవ కేంద్రాలు. ఢిల్లీలో సేనాపతి బఖ్త్‌ఖాన్, కాన్పూర్‌లో నానాసాహేబ్, తాంతియా టోపి, లక్నోలో బేగమ్ హజ్రత్ మహల్, ఝాన్సీ లక్ష్మీబాయి మరియు బీహార్‌లో కుంవార్‌సింగ్‌ల నేతృత్వంలో తిరుగుబాట్లు జరిగాయి. ఆంగ్లేయులు తిరుగుబాట్లను ఒక్కొక్కటిగా అణచివేశారు. తిరుగుబాటు ఉత్తర భారతదేశానికీ పరిమితం కాకుండా మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, గోవా మరియు పాండిచ్చేరిలకు కూడా విస్తరించినది. కర్నాటకలో ముండరగి భీమ్‌రావ్, హలగలి బేడ కులస్థులు, సురపురం వెంకటప్ప నాయకుడు మరియు నరగుంద బాబాసాహేబ్ ముఖ్య నాయకులై ఉండిరి. ఉత్తర మరియు దక్షిణ భారతదేశంలో తిరుగుబాటు విస్తారంగా జరిగినా ఆంగ్లేయులు అల్పకాలంలోనే తిరుగుబాట్లను అణచివేశారు.

**కార్యాచరణం:** ఝాన్సీరాణి లక్ష్మీబాయి ఆంగ్లేయులకు వ్యతిరేఖంగా ఏ విధంగా పోరాడినదో వివరాలు సేకరించండి.



కుంవార్ సింగ్



నానాసాహేబ్

## ఫలితాలు

ఈ పోరాటం విఫలమైననూ అది దీర్ఘకాల పరిణామాలను ఏర్పరచింది. ఈ పోరాటం పరిణామంగా ఈస్ట్ ఇండియా కంపెని పరిపాలన అంతమయింది. ఈస్ట్ ఇండియా కంపెని చేతిలో ఉన్న భారతదేశ పరిపాలన బ్రిటిష్ రాణి చేతిలోకి వెళ్ళింది. 1858లో బ్రిటన్ రాణి విక్టోరియా ఒక ప్రతిపాదన

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

విడుదల చేసింది. దీని ప్రకారం భారతీయ ప్రజల హక్కులు, సాంప్రదాయాలు మరియు పద్ధతులను గౌరవించుటకు భరోసా ఇచ్చింది. అవి ప్రజల ధార్మిక స్వాతంత్రంలో కలుగచేసుకోబోమని స్పష్టం చేసింది.

క్రీ.శ.1857-58 తిరుగుబాటు అనంతరం ఆధునిక జాతీయోద్యమం ఆవిర్భానికి నాంది అయింది. ఇది తరువాత స్వాతంత్ర్య ఉద్యమానికి నిరంతర స్ఫూర్తిగా తిరుగుబాటుకు పరిణమించింది.

## 1857-58 లో తిరుగుబాటు స్వరూపం

ఆంగ్లేయ చరిత్రకారులు 1857 లో భారతీయుల తిరుగుబాటును కేవలం 'సిపాయిల తిరుగుబాటు'గా పరిగణించారు. అయితే భారతీయజాతీయ చరిత్రకారులు దానిని ప్రజల గొప్ప తిరుగుబాటుగా చాటడమేగాక భారతదేశ ప్రథమ స్వాతంత్ర్య సమరంగా' పిలిచారు.

ఈ పోరాటాన్ని దేశం స్వాతంత్ర్యం కోసం ప్రథమయుద్ధం అని పిలిచిన వారిలో వినాయక దామోదర సావర్కర్ ప్రథముడు. పట్టాభి సీతారామయ్యకూడా దీనిని భారతదేశ ప్రథమ స్వాతంత్ర్య సమరం అని వర్ణించారు. సిపాయిల తిరుగుబాటు అల్పకాలంలోనే ప్రజాతిరుగుబాటు స్వరూపాన్ని పొందినదని జవహర్‌లాల్ నెహ్రూ అభిప్రాయపడ్డారు. అది దేశంలోని బహు సముదాయాలు ఒకటిగా జరిపిన పోరాటమైంది.

1857లో పోరాటం భారతదేశ చరిత్రలో కొత్త రాజకీయ ప్రజ్ఞను సృష్టించినది. దీనిఫలితంగా వర్తక స్థావరాల అధికార పెత్తనాన్ని వ్యతిరేకించి, పోరాటాలు వివిధ రూపాలలో పుట్టి పెరిగాయి. ఈ పోరాటాలలో పాల్గొన్న అమరవీరులు చాలా త్వరగా దేశంలో కనమరుగైనారు. వారి త్యాగం బలిదానాలను మనం నిరంతరం స్మరించుకోవాల్సి ఉంది

## I కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానమివ్వండి.

1. స్వాతంత్ర్య పోరాటానికి తక్షణ కారణమేది?
2. మంగలపాండే ఎవరు?
3. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామపు ఏదైనా ఒక పరిణామాన్ని తెలపండి.
4. 1857 నాటి పోరాటాన్ని భారతదేశ ప్రథమ స్వాతంత్ర్య సమరమని మొదట ఎవరు పిలిచారు?
5. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్న మొగల్ చక్రవర్తి ఎవరు?
6. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలో పోరాడిన మహిళా నాయకురాళ్ళను పేర్కొనండి.

## II కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, సమాధానాలివ్వండి.

1. భారతదేశ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి కారణాలను పట్టీ చేయండి.
2. భారత దేశ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్న కర్నాటక నాయకులను పెర్కొనండి.

**కార్యాచరణం**

మంగల్ పాండే, ఝాన్సీ లక్ష్మీబాయి, తాంతియాటోపె, నానా సాహేబ్, బేగమ్ హజ్రత్, మహల్ కుంవార్ సింగ్, ముండరగి భీమ్‌రావ్ మొదలైన విప్లవకారుల జీవితకథలను చదవండి.

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## స్వాతంత్ర్యోద్యమం (1885 -1919)

ఆంగ్లేయుల శోషణాత్మక నీతుల వలన 19వశతాబ్దం ఉత్తరార్ధంలో జాతీయత చిగురించింది. ఆంగ్లవిద్యను నేర్చుకొన్న నూతన విద్యావంతుల వర్గం ఆంగ్లేయుల పరిపాలన నిజమైన ఉద్దేశాన్ని అర్థంచేసుకున్నారు. రైతులు, ఆదివాసులు, వెనుకబడిన వర్గాలు సహా ఆంగ్లేయులచే తీవ్రమైన సంకష్టానికి లోనై, ఆంగ్లేయులకు వ్యతిరేఖంగా తీవ్రమైన ప్రతిఘటనలు జరిగాయి.

### జాతీయత పెరుగుదల

భారతదేశం వైవిధ్యమైన సంస్కృతులను కల్గి ఉన్న దేశం. మనకు సుధీర్ఘమైన సంస్కృతి మరియు చారిత్రక నేపథ్యం ఉంది. ఇది 19వ శతాబ్దం ద్వితీయార్థంలో జాతీయతా పెరుగుదలకు ఒకరకమైన తాత్వికమైన పునాది ఏర్పరచాయి, జాతీయత అనగా ఒక నిర్ధిష్టమైన భౌగోళిక ప్రదేశంలోని ప్రజల మనస్సులో 'మనమంతా ఒకటే' అనే ఐక్యతా అభిప్రాయం ఏర్పడింది.

1857లో ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలో భారతీయులలో సరైన పొందిక లేక పోరాటం విఫలవై ంది అయితే, అది ప్రజ్ఞావంత భారతీయులలో నిర్వచన సామర్థ్య జ్ఞానాన్ని కల్గించింది. ఇది క్రమేణ జాతీయ పోరాటంగా రూపుతిద్దుకొని జాతియత పెరుగుదలకు చాలా అంశాలు ప్రేరణనిచ్చాయి. అవి కిందివిధంగా ఉన్నాయి..

- **పాశ్చాత్య విద్య మరియు ఆధునిక జ్ఞాన విజ్ఞాన పరిచయం :** ఆంగ్ల విద్య పొందిన ఐరోపాయొక్క ఆలోచనాపరమైన కృతులు చదవడంవలన దేశ రాజకీయ మనోభావన ఉద్భవించింది. ఐరోపాలో ఉద్భవించిన పరికల్పనలైన స్వాతంత్ర్యం, సమానత్వం, మరియు సౌభ్రాతృత్వం మొదలగునవి రాజకీయంగా ప్రేరేపించాయి. దానితో ప్రజలకు స్వాతంత్ర్యంపై అభిలాష స్ఫూర్తిగావించింది. ఆంగ్లం నేర్చుకున్న భారతీయులు తమ మద్ధతు కూడగడుతారనే ఆంగ్లేయుల లెక్కించారు.

- **ఏకరూప పరిపాలనా విధానం:** ఆంగ్లేయులు భారతదేశంలో ఏకరూప పరిపాలనా విధానాన్ని అమలుచేశారు. దీనివలన ఒకేరకమైన నియమాలకులోబడిన భారతీయులందరిలోను మేమందరమూ సమానులమనే భావన కలిగింది. అదేవిధంగా ఆంగ్లేయులు ప్రవేశపెట్టిన ప్రజావ్యతిరేకచట్టాలను ఐక్యంగా విరోధించడం ప్రారంభించారు. ఇది భారతీయులలో మనం అంతా ఒక్కటే అనే జాతీయభావం పెరగడానికి కారణమైంది.

- **ఆర్థిక శోషణ:** ఆంగ్లేయులు తమ ఆర్థిక నీతుల ద్వారా భారతీయుల వ్యాపారం, వ్యవసాయం మరియు కర్మాగారాల పతనానికి కారకులైరి. భూమిని వ్యాపార వస్తువుగా పరిగణించారు. దాదాభాయ్ నౌరోజి భారతదేశ సంపదను ఆంగ్లేయులు దోపిడి చేస్తున్న విధానాన్ని సంపద కారిపోవుసిద్ధాంతం ద్వారా ప్రతిపాదించారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

• **పరంపర పరిచయం** : సర్ విలియం జోన్స్, కోల్‌బ్రూక్, మ్యాక్స్‌ముల్లర్, కన్నింగ్‌హ్యామ్ మొదలగు విదేశీ విద్వాంసులు భారతదేశ చరిత్ర మరియు సాంస్కృతిక పరంపను వారి అధ్యయనం ద్వారా భారతీయులకు పరిచయం చేశారు. దీనివలన భారతీయుల పరంపర గ్రీక్, రోమ్ దేశాలకు తక్కువేమి కాదు అనేది దృఢమైంది. దీని ద్వారా జాతీయ మనోభావం ప్రజల మనుస్సులో దృఢంగా నాటుకుపోయింది.

• **సామాజిక ధార్మిక ఉద్యమాలు** : 19వ శతాబ్ధంలో భారతీయ సంఘు సంస్కర్తలైన రాజా రామమోహన్ రాయ్, ఈశ్వరచంద్ర విద్యాసాగర్, దయానంద సరస్వతి, వివేకానందుడు మొదలగువారు వంచిత మరియు శోషణకు గురైన సమాజానికి విద్యాప్రాముఖ్యతను తెలియజేశారు. దయానంద సరస్వతి స్వరాజ్యం మరియు స్వదేశీ విచారధారను తెలియచేయగా వివేకానందుడు సమాజాన్ని మేలుకొల్పే పనిని చేపట్టాడు. ఇది జాతీయతా మనోభావానికి కొత్త రూపురేఖలు తెచ్చిపెట్టింది విద్యావంత భారతీయులను క్రియాశీలులను చేసింది.

• **భారత దేశ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ స్ఫూర్తి** : ఈ ఘటన భారతీయులు రాజకీయంగా ఎక్కువ ఆసక్తి చూపడానికి ఆసక్తి కలిగింది. అంతేగాక. ఈ పోరాటంలో అమరులైన మంగలపాండే, లక్ష్మీబాయి, హజ్రత్ మహల్ మొదలగు నాయకులు ముందు తరాల నాయకులకు స్ఫూర్తిని కలిగించారు.

• **ప్రజల్లో అసమానత్వం** : ఆంగ్లేయులు శ్రేష్ఠులని భావించారు, భారతీయులను అనాగరికులని పిలిచారు. పరిపాలనలో ఉన్నత పదవులను ఆంగ్లేయులకు మాత్రమే కేటాయించారు.

దీనివలన ఒకేవిధమైన నీతి, నియమాలకులోబడిన భారతీయులలో సహజంగానే మనమంతా ఒక్కటే అనే భావన ఉద్భవించింది ఆంగ్లేయులు ప్రవేశపెట్టిన 'ప్రజా విరోద చట్టం'ను భారతీయులందరు ఏక కంఠంతో విరోధించారు. ఇది భారతీయులలో మనమంతా ఒక్కటే అనే జాతీయ మనోభావం పెరగడానికి కారణమయింది.

## భారత జాతీయ కాంగ్రెస్ (1885)


నివృత్త బ్రిటిష్ పౌర సేవాధికారి ఎలెన్ ఆక్టేవియన్ హ్యూమ్ (ఎ.ఓ.హ్యూమ్) కల సాకారమైంది. 1885లో భారత జాతీయ కాంగ్రెస్ ముంబాయిలో స్థాపించబడింది. ఉమేశ చంద్ర బెనర్జీ కాంగ్రెస్‌కు మొదటి అధ్యక్షులైరి. ముంబాయిలో జరిగిన మొదటి సమావేశంలో 72 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. వీరిలో ఎక్కువగా లాయర్లు, విలేకర్లు మరియు సమాజంలో గొప్పవర్గానికి చెందినవారు. కాంగ్రెస్ జాతీయ ఉద్యమానికి నాంది పలికిన మొదటి రాజకీయ వేదిక అయింది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



ఎ. ఓ. హ్యూమ్
కాంగ్రెస్ వ్యవస్థాపకులు



ఉమేశ్‌చంద్ర బెనర్జీ
మొదటి సమావేశ అధ్యక్షులు

**భారత జాతీయ కాంగ్రెస్ యొక్క కొందరు అధ్యక్షులు**



సయ్యద్ బద్రుద్దీన్ త్యాబ్జి



ఫిరోజ్ షా మెహతా



దాదాబాయ్ నౌరోజి

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com


**భారత జాతీయ కాంగ్రెస్ ఉద్దేశ్యాలు:**

- దేశంలోని వివిధ ప్రాంతాలలో వున్న రాజకీయ కార్యకర్తల మధ్య స్నేహ సంబంధాన్ని పెంపొందించడం.
- జాతీయ ఐక్యతను ప్రోత్సహించడం.
- ప్రజాకోరికలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి, జనాభిప్రాయాన్ని సేకరించడం.
- ప్రాంతీయతత్వాన్ని విడనాడి, జాతీయ తత్వాన్ని కల్గించడం.

**మితవాదుల యుగం (1885-1905)**

భారత జాతీయ కాంగ్రెస్ ప్రారంభ నాయకులు మితవాదులు అని పిలువబడ్డారు. 1885 నుండి 1905 మధ్య కాలాన్ని మితవాదుల కాలమని పిలిచారు. వీరు రాజ్యాంగంపైన అపారనమ్మకం కలిగివుండేవారు. బ్రిటిష్ పరిపాలనకు నిష్టావంతులైనవారు. ప్రార్థన, విభిన్న రీతిలో ప్రతిఘటనలను అనుసరించారు. దీనికి తోడు రాజకీయ, సామాజిక మరియు ఆర్థిక క్షేత్రాలలో సంస్కరణలు అమల్లోకి తెచ్చునట్లు ఆంగ్లేయులను ఒప్పించడానికి ప్రయత్నించారు. ప్రముఖ మితవాదులు దాదాభాయ్ నౌరోజి, సురేంద్రనాథ్ బెనర్జీ, గోపాలకృష్ణ గోఖలే, మహదేవ గోవింద రానడే మరియు ఇతరులు.

మితవాదుల పోరాటం ఫలితంగా భారతీయులు శాసన సభలలో ప్రవేశించడానికి సాధ్యమైంది. అంతేకాకుండా భారతదేశపేదరికానికి ఆంగ్లేయులే కారకులని తెలిసివచ్చింది. దీనికితోడు భారతీయ రాజకీయ సంఘర్షణకు కావలసిన తర్ఫీదు ఇవ్వడం వలన ఆంగ్లేయులకు వ్యతిరేకపోరాటానికి జాతీయ మనోభావం సృష్టించుకొన్నారు.



సురేంద్రనాథ్ బెనర్జీ



గోపాలకృష్ణ గోఖలే

ప్రముఖ మితవాద నాయకులు

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com


**మితవాదుల కోరికలు (డిమాండ్స్)**


వాక్‌స్వాతంత్ర్యం మరియు ముద్రణాస్వాతంత్ర్యం, కార్యాంగం నుండి న్యాయాంగానికి మార్చడం, సైనిక ఖర్చులను తగ్గించడం, ప్రాథమిక, ఉన్నత మరియు సాంకేతిక విద్యను అమలుచేయడం. శస్త్రాస్త్ర నిషేధ చట్టం రద్దు చేయడం, బ్యాంకింగ్, నీటి పారుదల, వైద్యరంగం, మరియు ఆరోగ్య సదుపాయాలను కల్పించడం. ఉప్పు పన్నును సంపూర్ణంగా రద్దు చేయడం. ఇంగ్లాండ్ మరియు భారతదేశంలో ఏక కాలంలో ఐ.సి.యస్ పరీక్షలు నిర్వహించడం. కేంద్రం మరియు ప్రాంతీయ శాసన సభలలో భారతీయులకు ప్రాతినిథ్యం ఇవ్వడం, ఉన్నత పదవులకు భారతీయులను నియమించడం మొదలైనవి.


## అతివాదుల యుగం (1905-1919)

మితవాదులు సామాన్య ప్రజలకు దూరంగా వుండిరి. వీరు అనుసరించిన 'ప్రార్థన' మరియు మనవి నీతులను "బ్రతిమలాడు నీతి" (పాలిసి ఆఫ్ మెండికెన్సి) అని అతివాదులు అవహేళన చేశారు. యువతను ఈ విధానం ఆకర్షించలేదు. ఈ విధానాన్ని ప్రశ్నించే నాయకులు కాంగ్రెస్‌లో ఉద్భవించారు. వీళ్ళే అతివాదులు. లాలా లజపతి రాయ్, బాలగంగాధర తిలక్, మరియు బిపిన్ చంద్ర పాల్ మొదలగువారు అతివాదుల నాయకులైనారు. లాలా-బాల్-పాల్ అని జనప్రియులైనారు. 1905 నుండి 1919 కాలాన్ని అతివాదుల రాజకీయ కాలమని గుర్తించడమైంది.

©KTBS Not to be republished


లాలా లజపతి రాయ్
(లాల్)


బాలగంగాధర తిలక్
(బాల్)


బిపిన్ చంద్రపాల్
(పాల్)

ప్రముఖ అతివాద నాయకులు



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**అతివాదుల పెరుగుదలకు కారణాలు**

- భారతీయులను ఉన్నత పదవులకు పరిగణించకపోవడం.
- 1905లో లార్డ్‌కర్జన్ బెంగాల్‌ను విభజించడం ద్వారా రాజకీయానికి ప్రయత్నించడం.
- 1905లో రష్యాను చిన్న దేశమైన జపాన్ ఓడించిన ఘటన ఐరోపా వారిని ఆసియావారు ఓడించవచ్చు అనే ఆత్మవిశ్వాసం కల్గించింది.
- ఐర్లాండ్, రష్యా, చైనా, టర్కీ , ఈజిప్ట్ మొదలగు దేశాలలో నడుస్తున్న విప్లవాత్మక ఉద్యమాలు భారతీయులను ప్రేరేపించింది.

బాలగంగాధర్ తిలక్ అపారమైన దేశభక్తుడు "స్వరాజ్యం నా జన్మహక్కు దానిని నేను సాదిస్తా" అనే ప్రతిపాదనకు స్వాతంత్ర్య నినాదంగా ఉండేది. భారతీయులందరినీ ఐక్యం చేసే దృష్టితో గణపతి మరియు శివాజి ఉత్సవాలను పరిచయం చేశారు. మరాఠ (ఇంగ్లీష్) మరియు కేసరి (మరాఠి) పత్రికలను ప్రచురించడం ద్వారా ప్రజలను రాజకీయంగా ప్రేరేపించారు. బిపిన్ చంద్రపాల్ 'న్యూ ఇండియా' మరియు అరవింద్ 'వందేమాతరం' అను దిన పత్రికలను ప్రారంభించారు. లాలా లజపతి రాయ్ 'పంజాబ్ సింహం' అని జనప్రియులైరి. "మేము స్వరాజ్యాన్ని హక్కు రూపంలో పొందుతామేగాని బిక్ష రూపంలో కాదు" అని చాటి చెప్పారు. బిపిన్ చంద్రపాల్ బెంగాల్‌లో 'సామూహిక ప్రతిఘటన నిర్వహించారు. అతివాదాన్ని ప్రతినిధించిన మరొక నాయకుడు అరవింద్ ఘోష్ విదేశీ వస్తువులను బహిష్కరించడం, స్వదేశీ వస్తువులను వినియోగించడం జాతీయ పాఠశాలలను ప్రారంభించడం వారి కార్య విధానమైవుండేది'. అతివాదులు జాతీయ పోరాటాన్ని తీవ్రంచేశారు.

## బెంగాల్ విభజన (1905)

అతివాదుల జాతీయ పోరాటాన్ని ప్రేరేపించిన ప్రముఖ ఘటన అంటే 1905లో బెంగాల్ విభజన. బెంగాల్‌లో జాతీయతా భావన పెరగడం చూసిన ఆంగ్లేయులు కలవరం చెందారు. అందువలన బెంగాల్‌ను హిందూ, ముస్లిం అను మతాల ఆధారంగా విభజించి జాతీయతామనోభావాన్ని రూపుమాపుటకు వైస్రాయ్ లార్డ్‌కర్జన్ ప్రయత్నించారు. ఈ విభజనను విరోధించి 1905 అక్టోబర్ 16న బెంగాల్‌లో జాతీయ శోకదినంగా ఆచరించారు. రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన 'అమర్ సోనార్ బాంగ్ల' గీతాన్ని, జాతీయ గీతంగా పాడినారు. 'వందే మాతరం' సర్వసామాన్య ఘోషణగా వుండేది. బెంగాల్ ఐక్యతను తెలియచేయడానికి హిందూ-ముస్లింలు పరస్పరం 'రక్షాబందన్ కట్టుకొన్నారు. ప్రజల తీవ్రప్రతిఘటనలకు లొంగి 1911 లో బెంగాల్ విభజన రద్దుచేశారు.



లార్డ్ కర్జన్



బంకిమ్ చంద్ర చటర్జీ

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ముస్లిం లీగ్ స్థాపన (1906)

ఆంగ్లేయులు విభజించు - పాలించు నీతిని అనుసరిస్తూ జాతీయ ఉద్యమం నుండి ముస్లింలను దూరం చేయడానికి ప్రయత్నిస్తూనే వుండేవారు. భారతి జాతీయ కాంగ్రెస్ స్థాపించిన కాలంనుండే ముస్లింలు తమ స్వహితాశక్తితో ప్రత్యేక ఉద్యమాన్ని రూపించుకొనునట్లు ఆంగ్లేయులు ప్రోత్సహించారు. 1906 లో ముస్లిం నియోగం భారతదేశ వైస్రాయ్ అయిన మింటోను ముస్లింలు కలిశారు. దీనికి ప్రేరణగా, సర్ ఆగాఖాన్ ఢాకా నవాబ్ సలీముల్లా మరికొందరు కలిసి 1906లో భారతీయ ముస్లిం లీగ్‌ను ఢాకాలో (ఇప్పటి బాంగ్లాదేశ్) స్థాపించారు.

## సూరత్‌లో భిన్నాభిప్రాయం (1907)

బెంగాల్ విభజన వివాదంతో అతివాదులు దేశమంతా స్వదేశీ మరియు బహిష్కార ఉద్యమాన్ని ప్రారంభించారు. అయితే మితవాదులు బెంగాల్‌కు మాత్రమే పరిమితం చేయడానికి ప్రయత్నించారు. అంతేకాకుండా వారు బ్రిటీష్ ప్రభుత్వంతో నేరుగా సంఘర్షణకు దిగడానికి సిద్ధంగా లేదు. అతివాదులకు, మితవాదులకు మధ్య భిన్నాభిప్రాయం ఏర్పడింది. కాంగ్రెస్‌లో రాజకీయ చీలిక ఏర్పడింది. 1907లో సూరత్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో మితవాదులు మరియు అతివాదులు రెండుగా విడిపోయారు. తరువాత జాతీయ ఉద్యమాలు అతివాదుల నేతృత్వంలోనే జరిగాయి.

కాంగ్రెస్ విడిపోయిన తరువాత ప్రభుత్వం అతివాదులను అణిచివేసే విధానాలు చేపట్టింది. వీరిలో అనేక మందిని జైలుకు పంపించారు. కొంతమందిని దేశ బహిష్కారం చేశారు. తిలక్‌కు కఠినమైన శిక్షను విధించి 'మాండెలె' (బర్మా) జైలుకు పంపించారు.

అతివాదులను రాజకీయంగా దూరంచేయడానికి మితవాదులకు మరియు ముస్లింలకు శాసనాంగంలో ఎక్కువ ప్రాముఖ్యతనిచ్చారు. ఈ విధానంలో మింటో మార్లే సుధారణలను క్రీ.శ1909లో అమల్లోకి తెచ్చారు. మింటో మార్లే చట్టంలో ముస్లింలకు ప్రత్యేక నియోజక వర్గాన్ని కల్పించారు. ఇదే సమయంలో మొదటి ప్రపంచ యుద్ధం 1914 లో హఠాత్తుగా ప్రారంభమైంది. ఇది జాతీయ ఉద్యమానికి కొత్త రూపుదాల్చింది. 1916లో లోకమాన్య తిలక్ మరియు అనిబెసెంట్ 'హోంరూల్' ఉద్యమాన్ని ప్రారంభించారు.

**హోమ్ రూల్**

ఇది ఐరిష్ హోమ్ రూల్ ఉద్యమం నుండి ప్రేరేపించబడింది. దీని ముఖ్య ఉద్దేశం భారతదేశానికి స్వయం పరిపాలన తీసుకురావడం. తిలక్ మరియు అనిబెసెంట్ 1916లో ప్రత్యేకంగా హోమ్‌రూల్ ఉద్యమాన్ని ప్రారంభించారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## రౌలత్ చట్టం (1919)

క్రీ.శ1917 డిసెంబర్‌లో న్యాయమూర్తి రౌలత్ మార్గదర్శనలో ఒక సమితి నిర్మాణమైంది. దీని ఉద్దేశం భారతదేశ విప్లవాత్మక కార్యాచరణాలను అణిచివేసే ప్రయత్నం. 1919 ఫిబ్రవరిలో రౌలత్ చట్టం అమలులోనికి వచ్చింది. ఈ చట్టం ప్రకారం అనుమానింపబడిన ఎవరినైనా కారణంలేకుండా బంధించవచ్చు. ముందుసూచన ఇవ్వకుండా ఏప్రదేశాన్నైన్నా సోదాచెయ్యవచ్చు. బంధించబడిన వ్యక్తికి లాయర్‌ను నియమించుకొను హక్కు కూడా లేదు. భారతీయులు దీనిని తీవ్రంగా విరోధించారు.

## జలియన్ వాలా బాగ్ హత్యాకాండ (1919)

రౌలత్ చట్టానికి విరుద్ధంగా గాంధీజీ చేపట్టిన సత్యాగ్రహంవలన పంజాబ్‌లోని అనేక ప్రాంతాలలో ప్రతిఘటనలు ప్రారంభమైనాయి. 1919 ఏప్రిల్ 13న అమృతసర్ స్వర్ణదేవాలయం నుండి కొంచెందూరంలోవుండే జలియన్ వాలా బాగ్ అను ఉద్యానవనంలో సభా ఏర్పాట్లు చేశారు. సభకు నాయకులైన డా.కిచ్‌లూ మరియు డా. సత్యపాల్‌ను బంధించినందుకు వ్యతిరేకిస్తూ ప్రతిఘటన కొనసాగించారు.

అమృతసర్ రక్షణాధికారి జనరల్ డయర్ ప్రతిఘటన చేస్తున్న ప్రజలకు బుద్ధి నేర్పించాలని ఉద్యానవనానికి గల ఏకైక ద్వారమును మూయించి నిరాయుధీకరులైన ప్రతిఘటనాకారులను విచక్షణా రీతిలో కాల్పులకు ఆజ్ఞాపించాడు. భయాందోళనతో అపారమైన జన తొక్కిసలాటలో ప్రభుత్వ లెక్కల ప్రకారం 379 మంది మరణించారు. కాని వాస్తవానికి దానికంటే ఎక్కువ మంది చనిపోయారు.



జలియన్ వాలా బాగ్ హత్యాకాండలోని భయంకర దృశ్యం

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## విప్లవాత్మక జాతీయవాదం


అతివాదులలో కొంతమంది సశస్త్ర విప్లవానికి ముందుకొచ్చారు. వీరిని విప్లవాత్మక జాతీయవాదులు అనిపిలిచారు. బ్రిటిష్ అధికారులు వీరిని 'ఉగ్రవాదులు' అని పిలిచారు. భారతదేశానికి సంపూర్ణమైన స్వాతంత్ర్యం పొందడమే వీరి ధ్యేయమైవుండేది. ప్రగాఢమైన దేశభక్తి మరియు త్యాగ మనోభావన విప్లవాత్మక జాతీయవాదుల మూల తత్వమైవుండేది.

రహస్య కార్యాచరణాలు రూపించిన విప్లవకారులలో వాసుదేవ బలవంత. ఫడ్కె మొదలగువారు. దామోదర్ మరియు బాలకృష్ణ అను చాపేకర్ సహోదరులు రహస్య కార్యాచరణాల జీవనాడులైవుండిరి. వీరిద్ధరిని బంధించి జైలుపాలు చరేశారు.


మన దేశంలోని ఇతర ముఖ్యమైన విప్లవకారులు అనగా వినాయక దామోదర సావర్కర్, ఖుదిరామ్ బోస్, చంద్రశేఖర్ అజాద్ మరియు భగత్‌సింగ్. ఖుదిరామ్‌ను స్వాతంత్ర్య పోరాటంలో ఉరిశిక్ష వేయబడిన మొట్టమొదటి భారతీయ అమరవీరుడు. (1908). అప్పుడు అతని వయస్సు 19 సంవత్సరాలు.



ఖుదిరామ్ బోస్



వినాయక దామోదర సావర్కర్



చంద్రశేఖర్ ఆజాద్



భగత్ సింగ్

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

వినాయక దామోదర్ సావర్కర్ మరొక విప్లవకారుడు. 1899లో వారు 'మిత్రమేళం' అను మొదటి రహస్య సంఘంను స్థాపించాడు. వారికి బ్రిటిష్ ప్రభుత్వం జీవిత ఖైదు కారాగృహ వాసాన్ని విధించి, అండమాన్ - నికోబార్ జైలుకు మార్చింది. జైలులో క్రూరమైన చిత్రహింసలు అనుభవించిన వీరికి, జైలులో భారత ప్రభుత్వం స్మారకాలను నిర్మించింది.

చంద్రశేఖర్ ఆజాద్ 'హిందుస్తాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్'లో చేరి కాకోరి, పితూరి శాసన సభలో బాంబ్ దాడి మరియు లాహోర్‌లోని బ్రిటిష్ అధికారి స్యాండిల్ పైన కాల్పులు మొదలగు ఘటనలలో పాల్గొన్నాడు.

బ్రిటిష్ సైనికులనుండి తప్పించుకోవడానికి అజాద్ ఒక చిన్న పిస్తోల్‌తో ఏకాంత పోరాటం చేసాడు. పిస్తోల్లో కేవలం ఒకే ఒక్క గుండు మిగలడంతో తన కపాలానికి గురిపెట్టి కాల్చుకొన్నాడు. నన్నెవరు బంధించలేరు అనే ప్రతిజ్ఞను నిలుపుకొన్నాడు. భగత్‌సింగ్, రాజగురు, సుఖ్‌దేవ్, భగవతీ చరణ్ మరి యు గయా ప్రసాద్ మొదలగు అనేకమంది అమరవీరులు ఆంగ్లేయుల చేతుల్లోని భారత దేశాన్ని విడిపించడానికి తమనే బలిచేసుకున్నారు.

భగత్‌సింగ్ హిందుస్థాన్ సమాజవాది రిపబ్లిక్ సంఘటనలో చేరి దాని ప్రధాన కార్యదర్శి అయ్యాడు. 1929లో భగత్‌సింగ్, రాజగురు మరియు సుఖ్‌దేవ్‌లు ఢిల్లీ కేంద్ర శాసన సభపై బాంబ్‌లు వేశారు. లాహోర్ సెంట్రల్ జైలులో వీరి ముగ్గురికి ఉరిశిక్ష వేశారు. భగత్‌సింగ్ 'ఇంక్విలాబ్ జిందాబాద్' (విప్లవం చిరకాలం సాగని) అను నినాదాన్ని మొదటిసారి పలికిన భారతీయుడు. విప్లవకారుల రాజకీయ ప్రజ్ఞను యువత ప్రేరణ పొందింది

**ముఖ్యసంవత్సరాలు (క్రీ.శ)**

| | | |
|---|---|---|
| 1885 | - | భారత జాతీయ కాంగ్రెస్ స్థాపన |
| 1885-1905 | - | మితవాదుల కాలం |
| 1905-1919 | - | అతివాదుల కాలం |
| 1905 | - | బెంగాల్ విభజన |
| 1906 | - | ముస్లిం లీగ్ స్థాపన |
| 1907 | - | సూరత్‌లో కాంగ్రెస్ చీలిక |
| 1919 | - | జలియన్ వాలాబాగ్ హత్యాకాండ |

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## I కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానాలివ్వండి.

1. జాతీయత అనగానేమి?
2. భారత జాతీయ కాంగ్రెస్‌ను ఎవరు ఎప్పుడు స్థాపించారు?
3. బెంగాల్ విభజన ఎప్పుడు జరిగింది
4. బాలా గంగాధర తిలక్ ప్రసిద్ధ ప్రతిపాదన ఏది?
5. భారతీయ ముస్లిం లీగ్ ఎప్పుడు స్థాపించబడింది?
6. 'లాల్-పాల్ మరియు బాల్' అని జనప్రియమైన జాతీయ నాయకులెవరు?
7. 'హోమ్ రూల్' ఉద్యమాన్ని ఎవరు ప్రారంభించారు ?
8. జలియన్ వాలాబాగ్ హత్యాకాండ ఎప్పుడు సంభవించింది? ఈ ఘటనకు కారకులైన బ్రిటిష్ పోలీస్ అధికారి ఎవరు?
9. ఏవైనా రెండు రహస్య విప్లవ సంఘటనల పేర్లు పేర్కొనండి.
10. 'ఇంక్విలాబ్ జిందాబాద్' ప్రతిపాదన ఎవరు ఇచ్చారు?

## II కింది ప్రశ్నలకు రెండు లేదా మూడు వాక్యాలలో సమాధానాలివ్వండి.

1. భారతీయ జాతీయోద్యమాల వికాసానికి కారణమైన అంశాలను తెల్పండి.
2. భారతీయ జాతీయ కాంగ్రెస్ ఉద్దేశ్యాలను పట్టీ చేయండి
3. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో పోరాటకారుల పాత్ర ఏమిటి?

## కార్యాచరణాలు

1. దాదాబాయ్ నౌరోజి మరియు బాలగంగాధర తిలక్‌ల జీవిత చరిత్రలు చదవండి.
2. విప్లవకారుల ఛాయా చిత్రాలను సేకరించి ఆల్బంను తయారుచేయండి.
3. క్రింద ఇవ్వబడిన విప్లవకారుల జీవిత చరిత్రను చదివి ఒక వ్యాసాన్ని రాసి పాఠశాలలో ప్రకటనా ఫలకపై ప్రకటించండి.

   వాసుదేవ బలవంత, ఫడ్కె, ఖుదిరామ్ బోస్, చంద్రశేఖర్ అజాద్, భగత్ సింగ్, మేడం కామా.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## 3.గాంధీయుగం (1919-1942)

మహాత్మాగాంధీని మనం ప్రేమతో **'బాపు'** అని పిలుస్తాం. భారత స్వాతంత్ర్య పోరాటంలో అతడు గొప్పనాయకుడైనాడు. అంతేగాక శోషణ మరియు అంటరానితనం నిర్మూలనకు, హిందూ - ముస్లిం సామరస్యానికి సంపూర్ణంగా కృషిచేశాడు. గాంధీజీ ఆర్థిక, రాజకీయ విధానం ప్రపంచమంతటా గుర్తింపుపొందినది. అతని నేతృత్వంలో రాజకీయ పోరాట కాలాన్ని 'గాంధీయుగం' (క్రీ.శ. 1919-1947) అని పిలుస్తారు.

### 1.మహాత్మాగాంధీ

అహింస మరియు సత్యాగ్రహ విధానాలు గాంధీ యొక్క పోరాట అస్త్రాలుగా వుండేవి. అతడు స్వాతంత్ర్య పోరాటానికి ప్రజా ఆందోళన స్వరూపాన్ని తెచ్చిపెట్టాడు. సరళత సజ్జన నడత మరియు సత్యం వారి విజయ సూత్రాలు.

**బాల్యజీవనం:** గాంధీజీ 1969లో అక్టోబర్2న గుజరాత్ రాష్ట్రంలోని పోరుబందర్‌లో కరంచంద్ గాంధీ మరియు పుతలీబాయిలకు జన్మించారు. అతని తండ్రి పోరుబందర్ మరియు రాజ్‌కోట సంస్థానాలలో దివాన్ (ముఖ్యమంత్రి)గా పనిచేశారు. తల్లికి అపారమైన దైవభక్తి కలిగివుండేది. గాంధీజీకి నైతిక విలువలు తల్లినుండే వచ్చాయి.

గాంధీజీ జీవనం పై ప్రభావం చూపిన కృతులు భగవద్గీత, జాన్ రస్కి యొక్క 'చివరివరకు' (Unto the Last), టాల్ స్టాయ్ 'నీ అంతరంగమే దేవుని రాజ్యం' (The Kingdom of God is Within You) మరియు సత్య హరిశ్చంద్ర నాటకం..'

### దక్షిణ ఆఫ్రికాలో గాంధీజీ

గాంధీజీ ప్రాథమిక విధ్యాభ్యాసం పోరుబందర్‌లో జరిగింది. ఉన్నత విద్యాభ్యాసం కోసం ఇంగ్లాండుకు వెళ్ళారు. ఇంగ్లాండులో ప్లీడర్ పదవీభద్రులైయ్యారు. 1881లో భారతదేశానికి వెనుతిరుగి రాజ్‌కోట్ మరియు ముంబాయిలలో లాయర్ వృత్తిని చేపట్టారు. ప్రారంభంలో లాయర్ వృత్తిలో తృప్తిచెందలేదు. కొంతకాలం తరువాత దాదా అబ్దుల్లా అను కంపెని ఆహ్వానం మేరకు చట్ట సలహాదారులుగా దక్షిణ ఆఫ్రికాకు వెళ్ళారు.

గాంధీజీ దక్షిణ ఆఫ్రికాలో వున్నప్పుడు, అక్కడి భారతీయుల బానిసత్వాన్ని చూసి సహించలేక తెల్లదొరల ప్రభుత్వ నీతిని వ్యతిరేకించాడు. అతడు సత్యాగ్రహం, అహింస వాదన మూలంగా ప్రభుత్వ అధికారులను మార్చడంలో కావలసిన విజయం సాధించాడు

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

సత్యాగ్రహ సిద్ధాంతం' సంస్కృతంలోని రెండు పదాలతో కూడినది. 'సత్యం' అంటే నిజం, 'ఆగ్రహం' అంటే ఒత్తిడి 'సత్యం కోసం గట్టిగా పోరాడు' అని అర్థం.

**కార్యాచరణం:** గాంధీజీ దక్షిణ ఆఫ్రికాలో చేసిన సత్యాగ్రహం మరియు అహింసాత్మక పోరాటాన్ని గురించి ఎక్కువ వివరాలు సేకరించండి.

## ప్రారంభిక రాజకీయ జీవనం

క్రీ.శ. 1915లో భారతదేశానికి వాపస్సు వచ్చిక మహాత్మాగాంధీ అహ్మదాబాద్ దగ్గర సబరమతి ఆశ్రమాన్ని (క్రీ.శ.1916) స్థాపించారు. తమ రాజకీయ గురువు గోపాల కృష్ణ గోఖలేగారి మార్గదర్శనం మేరకు భారత దేశమంతటా పర్యటించి ప్రజల శోచనీయ స్థితిని చూశారు. చంపారణ్ మరియు ఖేడాలలో రైతుల పరంగా పోరాటం చేశారు.

**చంపారణ్:** చంపారణ్ (బీహార్) రైతులు ప్లాంటర్లకు వ్యతిరేకంగా గల అసమాధానం మరియు ప్రతిఘటనకు సుదీర్ఘ చరిత్ర ఉంది. ప్లాంటర్‌లు బలవంతంగా నీలి పెంచునట్లు రైతులను ఒత్తిడి చేస్తుండేవారు. గాంధీజీ వారికి వ్యతిరేకంగా 1917లో చంపారణ్ సత్యాగ్రహం ప్రారంభించారు. చివరలో రైతుల సమస్య పరిష్కారమయింది. ఈ ఉద్యమం ద్వారా బాబు రాజేంద్ర ప్రసాద్ ప్రముఖ నాయకుడిగా రూపుగొన్నారు.

**ఖేడా రైతు పోరాటం:** ఖేడా గుజరాత్ రాష్ట్రంలోని ప్రముఖ జిల్లా. 1918 లో సందర్భంలో పంటలు విఫలమై రైతులు ఆర్థికంగా కష్టాలకు గురైరి. ఈ నేపథ్యంలో వారు శిస్తు కట్టడం నుండి రిబేటు ఇవ్వాలని ప్రభుత్వానికి మనవి చేశారు. ప్రభుత్వం వీరి మనవి (విజ్ఞప్తి)ని తిరస్కరించడమేగాక, శిస్తు సేకరణకు ఒత్తిడి తెచ్చింది. పరిణామంగా ఖేడాలో రైతు పోరాటం ప్రారంభమైంది. మహాత్మాగాంధీ ఈ పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఇవ్వడమేగాక, రైతులు శిస్తు కట్టకూడదని తెలిపారు. అంతిమంగా తమ నిర్ణయాన్ని మార్చుకొన్న ప్రభుత్వం, ఎవరికి సాధ్యమవుతుందో అలాంటి రైతులు శిస్తు కట్టవచ్చని తెలిపింది. దీనిని ఒప్పుకొన్న మహాత్మా గాంధీ ఉద్యమాన్ని వదిలివేయడానికి ఒప్పుకొన్నారు. ఈ పోరాటం ద్వారా రాజకీయ నాయకులుగా పెరిగిన నాయకుడే సర్దార్ వల్లభాయ్ పటేల్.

స్వాతంత్ర్య పోరాట చరిత్రతో 1919వ సంవత్సరం మరువరాని మైలురాయి. ఇది గాంధీజీ భారత దేశ రాజకీయ రంగంలోకి ప్రవేశించిన సంవత్సరం. ఆంగ్లేయులను శారీరక సామర్థ్యంతో తరమికొట్టడం అసాధ్యమని తెలుసుకొన్నాడు. ఆనాటి సన్నివేశాలు దృఢమైన నిశ్చయం 1919లో గాంధీజీ రౌలత్ చట్టం మరియు జలియన్ వాలాబాగ్ ఘోర హింసాకాండకు వ్యతిరేఖంగా ఉద్యమం చేశాడు. ఖిలాఫత్ ఉద్యమానికి న్యాయకత్వం వహించాడు, ఈవిధంగా హిందూ, ముస్లింల మధ్య సామరస్యం ఏర్పరచడం అతని ఉద్దేశంగా ఉండేది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**ఖిలాఫత్ ఉద్యమం అంటే ఏమిటి?**

టర్కీ సామ్రాజ్యం ఖలీఫ్ల చేతిలో వుండేది. ఖలీఫ్‌లు ముస్లింల మతగురువులని అనేక మంది నమ్మివుండిరి. మొదటి ప్రపంచ యుద్ధంలో టర్కీ బ్రిటన్‌కు వ్యతిరేకంగా నిలబడి టర్కీ యుద్ధంలో పరాభవం చెంది, టర్కీలో భాగమైన అరేబియా, జోర్డాన్, ఇరాక్ మొదలగునవి స్వతంత్ర దేశాలయ్యాయి. 1919లో కమాల్ పాషా అను నాయకుడు టర్కీ ఖలీఫ్ల ఆధిపత్యాన్ని ప్రక్కకునెట్టి అధికారం దక్కించుకొన్నాడు. దీనికి ప్రతిక్రియ చూపిన భారతీయ ముస్లింలు ఖలీఫ్‌ల పరంగా ఆందోళనలు చేశారు. దీనినే ఖిలాఫత్ ఉద్యమమని అంటారు. గాంధీజీ ఉద్యమానికి నాయకత్వం వహించాడు. మహమ్మద్ ఆలి మరియు శౌకత్ ఆలి (ఆలి సహోదరులు) ఉద్యమ ప్రముఖ నాయకులై వుండిరి.

## 2. సహాయ నిరాకరణోద్యమం (1920-22)

గాంధీజీ నాయకత్వంలో సహాయ నిరాకరణోద్యమం 1920లో ప్రారంభమైంది. వారు ప్రభుత్వానికి సహకారం కల్పించకుండా ప్రజలకు పిలుపునివ్వడమేకాక స్వరాజ్యంకోసం ఒత్తిడి తీసుకొనిరావాలని చెప్పారు. ఈ ఉద్యమం సందర్భంగా న్యాయాలయాలు, విద్యా సంస్థలు, శాసనాంగాన్ని, ఎన్నికలను బ్రిటిష్ వస్తువులను బహిష్కరించారు. ప్రభుత్వ కార్యక్రమాలను బహిష్కరించడమే కాకుండా ప్రభుత్వం ఇచ్చిన బిరుదులను, పథకాలను వెనక్కి ఇచ్చేశారు.

ఆ కాలంలో ప్రముఖ నాయకులైన చిత్తరంజన్ దాస్, మోతిలాల్ నెహ్రూ, వల్లబాయ్ పటేల్, సుభాస్ చంద్రబోస్ మొదలగువారు ఈ ఉద్యమంలో చేరారు. వారి అహింసాత్మక, సత్యాగ్రహంలాంటి విధానాలతో సమాజంలోని అన్ని వర్గాలవారు ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ ఉద్యమంలో రైతులు, మహిళలు, విద్యార్థులు పాల్గోన్నారు. భారతీయులకు ఇది కొత్త విధానమనిపించింది. రవీంద్రనాథ్ ఠాగూర్ తన 'నైట్‌హుడ్' గాంధీ 'కైసర్-ఐ-హింద్' బిరుదులను బ్రిటీష్ ప్రభుత్వానికి వాపసు చేశారు. ఇదే సమయంలో ప్రభుత్వం ఉద్యమాన్ని అణిచివేయడానికి కఠినమైన చర్యలు తీసుకొంది. ఉత్తరప్రదేశ్‌లోని చౌరి చౌరాలో ఉద్రిక్తమైన హింసాకృత్యాలలో పోలీస్ స్టేషన్‌లోని 22 మంది పోలీస్‌లను సజీవంగా కాల్చివేశారు. (1922) గాంధీజీ ఈ సంఘటనను గంభీరంగా పరిగణించారు.

గాంధీజీ 1924 నుండి 1929 వరకు రచనాత్మక కార్యక్రమాలైన ఖాదీని జనప్రియం చేయడం మరియు హరిజన ఉద్ధార కార్యక్రమాలలో పాల్గొన్నారు. స్వరాజ్యవాదులైన సి.ఆర్. దాస్ మరియు మోతిలాల్ నెహ్రూ నేతృత్వంలో జాతీయ పోరాట కార్యక్రమాలు కొనసాగాయి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**మహాత్మా గాంధీ ప్రముఖ గ్రంథాలు మరియు పత్రికలు**

'సత్యంతో నాప్రయోగాలు' 'హింద్ స్వరాజ్యం', 'దక్షిణ ఆఫ్రికాలో సత్యాగ్రహం' ఇవి గాంధీగారి గ్రంథాలు 'హరిజన' మరియు 'యంగ్ ఇండియా' ఇవి వారు సంపాదకులైన 'వార్తా పత్రికలు'

## నెహ్రూ నివేదిక (క్రీ.శ1927)

ఆంగ్లేయులు భారతీయ రాజకీయ నాయకులకు, అని సముదాయవర్గాలకు అనుకూలంగా రాజ్యాంగాన్ని రాసుకోమని సవాలు విసిరారు. భారతీయ సర్వపక్షాల సమ్మేళనంలో మోతిలాల్ నెహ్రూ అధ్యక్షతలో ఒక సమితిని ఏర్పాటుచేశారు. ఈ సమితి ఆంగ్లేయులకు ఆశ్చర్యం కలుగునట్లుగా రాజ్యాంగాన్ని రచించింది. అది బ్రిటీష్ ప్రభుత్వం స్వయం పరిపాలన హోదాను ఒప్పడమే కాకుండా అంతిమంగా స్వాతంత్ర్యం పొందు లక్ష్యాన్ని కూడా వ్యక్త పరిచింది.

## సైమన్ కమిషన్ (క్రీ.శ 1928)

బ్రిటిష్ ప్రభుత్వం 1919లో సంస్కరణలు ఏవిధంగా కార్యరూపం దాల్చాయో అధ్యయనం చేయడానికి సైమన్ కమిషన్‌ను భారతదేశానికి పంపించింది (1928). కమిషన్‌లో బ్రిటిష్ సభ్యులు మాత్రమే వుండేవారు. అందులో భారతీయులకు ప్రాతినిధ్యం కల్పించలేదు..



సైమన్ కమిషన్ బహిష్కార దృశ్యం

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

అందువలన భారతీయులు సైమన్‌లూ 'వెనక్కి తిరగండి'. అను నినాధాన్ని ప్రకటించడంతోపాటు కమిషన్‌ను బహిష్కరించారు. లాహోర్‌లో జరిగిన బహిరంగ సమావేశంలో ప్రతిఘటన తీవ్ర స్వరూపం దాల్చింది. ఈ సందర్భంలో జరిగిన లాటి చార్జ్‌లో లాలా లజపతి రాయ్ దీనినుండి తప్పించుకోలేక మరణించారు. (1928) వారి బలిదానంతో ప్రజల సహనం కట్టలు తెంచుకుంది.

## సంపూర్ణ స్వరాజ్యం (క్రీ.శ 1929)

భారతీయ జాతీయ కాంగ్రెస్‌లో వున్న యువ ప్రతినిధులు జవహర్‌లాల్ నెహ్రూ మరియు సుభాష్ చంద్ర బోస్‌లు నెహ్రూ నివేదికలో ప్రస్థావించిన బ్రిటీష్ చక్రాధిపత్య నివేదికలోని స్వయం పరిపాలనా అధికారాన్ని ఒప్పుకొనలేదు. దీనిపరిణామంగా 1929 లో లాహోర్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో సంపూర్ణ స్వాతంత్ర్య నిర్ణయాన్ని నివేదించారు. 1930 వ జనవరి 26న "సంపూర్ణ స్వరాజ్య దినోత్సవం"గా ఆచరించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ చారిత్రక వేడుక ఆచరణ దినోత్సవాన్ని చిరకాలం గుర్తించుకోవడానికి, స్వాతంత్ర్య భారత రాజ్యాంగాన్ని జనవరి 26, 1950లో అంగీకరించబడింది. అప్పటినుండి ప్రతి సంవత్సరం ఆ రోజును గణతంత్ర దినోత్సవంగా ఆచరించబడుతోంది.

## దండి యాత్ర (పౌరచట్ట భంగ ఉద్యమం)



దండియాత్ర దృశ్యం

పౌరచట్ట భంగ వ్యతిరేక ఉద్యమాన్ని 1930 మార్చి 12న గాంధీజీ ప్రసిద్ధ దండియాత్రలో ప్రారంభించారు. ఎంచుకొన్న 78 మంది అనుచరులతో గాంధీజీ సబర్మతి ఆశ్రయం నుండి గుజరాత్‌లోని సముద్రానికి సమీపంలో గల దండివరకు సుమారు 375 కి.మీ. దూరం ప్రయాణించారు. ప్రజలనుండి ఉప్పును ఉత్పాదించడం ద్వారా ఉప్పు చట్టాన్ని తొలగించడం ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

చట్ట భంగ ఉద్యమం చాలాత్వరగా దేశమంతటా వ్యాపించింది. అన్నిచోట్లా ప్రజలు సమ్మెలు, విదేశీ వస్తువుల బహిష్కారం, ఖాది ప్రచారం, మద్యపాన అంగళ్ళ ముందు ప్రతిఘటనలు, అరణ్య సత్యాగ్రహం, సహాయ నిరాకరణం మొదలగు వాటిలో పాల్గొన్నారు. అంకోలాయొక్క ఉప్పు సత్యాగ్రహం తరికార్డు (దాఖలా) సృష్టించి భారతదేశమంతటా ప్రసిద్ధి పొందింది.

అదే సమయంలో వాయువ్య భారత దేశంలో 'సరిహద్దు ప్రాంత గాంధి' ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ 'ఖుదాయి ఖిద్మత్ గారుడు' (దేవుని సేవకుడు) అను సంఘం స్థాపించారు. నాగా ల్యాండ్‌లో 13 సంవత్సరాల బాలరాణి 'గాయ్డిల్యూ' ఆంగ్లేయులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసింది. దీనివలన వారు భారతీయులకు కొన్ని రాజకీయ రిబేటులు ఇవ్వడానికి ముందుకొచ్చారు.

### గుండ్రటి బల్ల సమ్మేళనాలు (క్రీ.శ 1930-32)

దండియాత్ర తరువాత బ్రిటిష్ ప్రభుత్వం మూడు గుండ్రటి బల్ల (రౌండ్ టేబుల్) సమ్మేళనాలను లండన్‌లో ఏర్పాటు చేసింది. గాంధీజీ రెండవ గుండ్రటి బల్ల సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సమ్మేళనాలు భారతీయ రాజకీయ సమస్యలకు పరిష్కారం కనుగొనడంలో విఫలమయ్యాయి.

అయితే బ్రిటిష్ ప్రధాని రామ్సె మ్యాక్ డొనాల్డ్ గుండ్రటిబల్ల సమ్మేళనం తరువాత 'మత తీర్పు' (కమ్యూనల్ ఎవార్డ్) (1932) ప్రకటించారు. అందులో దలిత వర్గానికి ప్రత్యేక ఎన్నికల నియోజన్ వర్గల కల్పించింది. ఈ తీర్పు భారతీయుల ఐక్యతను కొల్లగొట్టు తంత్రమని మహాత్మాగాంధి వ్యతిరేకించి పూనాకు హీని యరవాడ జైలులో ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు. అంతిమంగా మహాత్మాగాంధి మరియు అంబేడ్కర్ మధ్య పూనా ఒప్పందం (1932) ఏర్పడింది. ఆ విధంగా సమస్య అంతమైంది.

బ్రిటిష్ ప్రభుత్వం 1935లో భారతీయులకు ప్రభుత్వంలో భాగస్వామ్యాన్ని అధిక ప్రమాణంలో కల్పించు దృష్టితో "భారత ప్రభుత్వ చట్టం" అమల్లోకి తెచ్చింది..

### భారత దేశం వదలి వెళ్ళండి ఉద్యమం (క్రీ.శ 1942)


క్రిప్స్ కమిషన్ వైఫల్యం భారతీయులకు కోపం తెప్పించింది. గాంధీజీ 1942 ఆగష్టు 8న ముంబైలో కాంగ్రెస్ సభకు పిలుపునిచ్చారు. అక్కడ ప్రసిద్ధ భారత దేశం వదలి వెళ్ళండి అను నిర్ణయాన్ని అంగీకరించారు. భారతీయులను 'చేయండి లేదా చావండి' అని ప్రకటించారు. ప్రభుత్వం మరుసటి రోజే గాంధీజీ మరియు ఇతర నాయకులను బంధించింది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



భారతదేశం వదలి వెళ్ళండి ఉద్యమంలో పాల్గొన్న జనసాగరం

బంధించిన వార్త వ్యాపించగానే దేశమంతటా నిరసనలు, పాఠశాలలు, కళాశాలలు మరియు కర్మాగారాలలో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమ్మెలు, ప్రతిఘటనలు జరిగాయి. పోలీస్ స్టేషన్లు, తపాలా కార్యాలయాలు, రైలు నిలయాలపైన వివిధచోట్ల ఆక్రమణలు జరిగాయి. విద్యార్థులు, కార్మికులు, రైతులు తిరుగుబాటుకు మద్దతు తెలిపారు.

"భారత దేశం వదలి వెళ్ళండి" ఉద్యమం కూడా తక్షణ రాజకీయ ఉద్దేశ్యాన్ని సాధించడంలో విఫలమైంది. అయితే, భారతదేశ ప్రజలు స్వతంత్రులు కావడానికి గట్టి నిర్ణయం తీసుకున్నారనే సందేశం స్పష్టంగా ఉండేది. ఇది గాంధీయుగపు చాలా పెద్ద ప్రజా ఆందోళన.

## సుభాష్ చంద్ర బోస్-భారతీయ జాతీయ సైన్యం (ఐ.ఎన్.ఎ)

స్వాతంత్ర్య పోరాటంలో సుభాష్ చంద్ర బోస్ పాత్ర అనన్యమైంది. వారు కల్కత్తా విశ్వవిద్యాలయంలో ప్రతిభావంత విద్యార్థి. లండన్‌లో ఐ.సి.ఎస్ పరీక్షలో నాల్గవ ర్యాంకు పొందారు. వారు 'దేశబంధు' చిత్త రంజన్ దాస్ ప్రభావంతో ఉద్యమానికి ఆకర్షితుడై రాజకీయంలో దుమికారు. విశేషంగా స్వామి వివేకానందుడి జీవనం మరియు రాతల (రచనలు) నుండి స్ఫూర్తి పొందారు.



సుభాష్ చంద్ర బోస్

సుభాష్ చంద్ర బోస్ గాంధీజీ గురించి అపారమైన గౌరవం కల్గియుండేవారు. అయితే వారి రాజనీతిని వ్యతిరేకించారు. చివరకు మహాత్మాగాంధీతో తీవ్ర భిన్నాభిప్రాయం ఏర్పడి, 1939లో కాంగ్రెస్ అధ్యక్షస్థానానికి రాజీనామా చేసి పక్షం నుండి బయటికొచ్చారు. తరువాత 'ఫార్వర్డ్ బ్లాక్' అను క్రొత్త పక్షాన్ని స్థాపించారు.

అదేసమయంలోరెండవప్రపంచ యుద్ధం వేగంగానడుస్తుండేది (1939-1945). ఆంగ్లేయులు బోస్ విప్లవ స్థానాన్ని గమనించి, వారు అపాయకారిగా పరిగణించి, గృహనిర్భంధంలో ఉంచారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

అయితే, బోస్ నిర్బంధంనుండి రహస్యంగా తప్పించుకొని పేషావర్ మరియు కాబూల్ (ఆఫ్ఘనిస్తాన్) ద్వారా మాస్కోకు వెళ్ళు అపాయకర ప్రయాణం చేపట్టారు. అక్కడి నుండి విమానం ద్వారా జర్మనీలోని బెర్లిన్ నగరానికి వెళ్ళాడు. జర్మనీయొక్క సర్వాధికారి హిట్లర్‌తో ఒప్పందం చేసుకున్నారు. ఆ విధాంగ ఆంగ్లేయులకు భారతదేశం నుండి బయటకు పంపడానికి సహాయం పొందడంలో సఫలుడైనారు.

ఆ మధ్యలో జపాన్ ఆంగ్లేయులకు వ్యతిరేకంగా రెండవ ప్రపంచ యుద్ధంలోనికి ప్రవేశించి యుద్ధంలో బ్రిటన్ సైన్యంలో ఉన్న సుమారు 40,000 భారతీయ సైనికులు జపాన్ యుద్ధ ఖైదీలయ్యారు. వారు మోహన్ సింగ్ నేతృత్వంలో భారతీయ జాతీయసేన (ఇండియన్ నేషనల్ ఆర్మి- ఐ.ఎన్.ఎ) లేదా ఆజాద్ హింద్ ఫౌజ్ అను పేరుతో సంఘటితులైరి. 1943లో సుభాష్ చంద్రబోస్ సింగపూర్‌కు వచ్చి ఐ.ఎన్.ఎ. కి నాయకత్వం వహించారు. సుభాష్‌ను 'నేతాజి' అని పిలిచారు. నేతాజి త్వరగా సింగపూర్‌లో స్వతంత్ర భారతదేశ అపద్ధర్మ ప్రభుత్వాన్ని స్థాపించారు. జర్మని, ఇటలి మరియు జపాన్ దేశాలు దానికి అనుమతినిచ్చాయి. 'చలో ఢిల్లీ' అను నినాదం (ఘోషణ)తో నేతాజి నాయకత్వంలో ఐఎన్ఎ బర్మావైపు నుండి భారతీయ ప్రదేశంలో (ఇప్పటి మణిపూర్) సుమారు 150 మైళ్ళు ముందుకొచ్చింది. అక్కడ భారతదేశ త్రివర్ణ పతాకాన్ని భారతీయ నేలమీద ఎగురవేసింది. అయితే, స్వల్పకాలంలోనే బ్రిటిష్‌సైన్యం బర్మా రాజధాని రంగూన్‌ను వశపరచుకోవడం వలన ఐఎన్ఎకు వెనుకంజ ఏర్పడింది. ఐఎన్ఎ సైనికులను నిశ్శస్త్రంచేసి ఖైదీలుగా చేయబడింది. శత్రుదళానికి జపాన్ శరణు అయ్యాక (1945 ఆగస్టు 18న) నేతాజి టోక్యోకు బయలుదేరినప్పుడు అక్కడ జరిగిన విమాన ప్రమాదంలో వారు మృతిచెందినట్లు చెప్పబడుతోంది. అయితే విమాన ప్రమాదం కథనం ఇప్పుడు బలంగా సంశయించబడుతున్నది.

ఐఎన్ఎ తన తక్షణ లక్ష్యం సాధించడంలో విఫలమయిందనేది నిజం. అయితే స్వాతంత్ర్య పోరాటంలో దానికొక మహత్తర స్థానం ఉంది. "మీరు రక్తాన్నిస్తే, నేను మీకు స్వాతంత్ర్యానిస్తాను" అని వారు దిట్టతన పిలుపునిచ్చారు. నేతాజి అప్రతిమ సామర్థ్యాలకు ఐఎన్ఎ సాక్షిగా నిలిచింది. కల్కత్తానుండి మాస్కో మరియు జర్మనినుండి జపాన్‌కు ఆ కష్టరోజులలో వారుచేసిన ప్రయాణాలు భారతదేశ చరిత్రలో గతంలో ఎప్పుడు చూడని సాహస క్షణాలు. బ్రిటన్ శత్రువుల సహాయంతో భారతదేశాన్ని స్వతంత్రం చేయడం సుభాష్ చంద్రబోస్ ఏకైక గురి. వారు భారతదేశ ప్రజలకు ధైర్యల, సాహసం మరియు ఉదారమైన దేశ ప్రేమగల ఉజ్వల పరంపరను వదిలి వెళ్ళిపోయారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అంబేద్కర్ - వారి సంస్కరణలు



డా. బి. ఆర్. అంబేద్కర్

భారతదేశం ఆంగ్లేయుల నుండి రాజకీయ స్వాతంత్ర్యం కొరకు పోరాడుతున్న సందర్భంలోనే సామాజిక స్వాతంత్ర్య ప్రశ్నను ముందుకు తెచ్చినవారు. 'రాజ్యాంగ శిల్పి' డా.బి.ఆర్. అంబేద్కర్ బాల్యంలోనే అస్పృశ్యతా చేదు అనుభవాలను చూసిన అంబేద్కర్ అస్పృశ్యత నిర్మూలనకొరకు పోరాటం చేపట్టారు.

అంబేద్కర్ మధ్యప్రదేశ్‌లోని 'మోహ్' అను గ్రామంలో 14-04-1891న జన్మించారు. తండ్రి రామ్‌జి సక్పల్, తల్లి భీమాబాయి. అంబేద్కర్ బాల్యంలోని పేరు భీమరావ్. బాల్య విద్యను స్థానికంగా పూర్తిచేశారు. తరువాత బాంబెలోని ఎల్ఫిన్‌స్టన్ ఉన్నత పాఠశాలలో చదివారు. ఉన్నత విద్యను ప్రతిష్ఠాత్మతమైన లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, కొలంబియా విశ్వవిద్యాలయం నుండి (అమెరికా) పి.హెచ్.డి. ఎల్.ఎల్.డి. బార్ ఎట్ లా డిగ్రీలు పొందాడు. అధ్యయనం ద్వారా స్వయం వ్యక్తిత్వాన్ని రూపించుకున్నారు.

సామాజిక అసమానతలను తొలగించడానికి రాజ్యాంగ పరమైన మార్గమొక్కటే సాధనమని నమ్మినారు. అంతేకాకుండా, దళితులు మరియు శోషితులు నమ్మినారు. అంతేకాకుండా, దళితులు మరియు శోషితులు రాజకీయ ప్రాతినిధ్యం పొందినప్పుడు మాత్రమే, వారి విమోచనం సాధ్యమని వారి సంకల్పంగా ఉండేది.

దానికొరకు అస్పృశ్యతకు వ్యతిరేకంగా చాలా పోరాటాలు రూపించారు. వాటిలో మహద్ సత్యాగ్రహం, నాసిక్‌లోని కలారామ దేవాలయ ప్రవేశంలాంటి విజయవంత పోరాటాలు చేపట్టినాడు. ఈ విధంగా దళితులలో చైతన్యం మరియు ఆత్మాభిమానాన్ని కల్గించారు. "మూకనాయకుడు" మరియు ' బహిష్కృత భారతదేశం' అను పత్రికల సంపాదకులై దళిత, శోషిత మరియు అస్పృశ్యుల ధ్వని అయ్యారు. బహిష్కృత హితకారిణి సభ అను సంస్థను స్థాపించారు.

డా.అంబేద్కర్ దళిత వర్గాల ప్రతినిధిగా లండన్‌లో జరిగిన మూడు గుండ్రటి బల్ల (రౌండ్ టేబల్) సమ్మేళనాలలో పాల్గొన్నారు. ఆంగ్లేయులనుండి ప్రతిపాదించిన 'మతతీర్పు' (కమ్యూనల్ అవార్డ్) (1932) దళిత వర్గానికి ప్రత్యేక ఎన్నికల క్షేత్రాన్ని కల్పించింది. ఈ తీర్పును ఒప్పుకోని గాంధీజీ యరవాడ కారాగృహంలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. అంతిమంగా గాంధీజీ మరియు అంబేద్కర్ మధ్య పూనా ఒప్పందం (1932) ద్వారా సమస్య అంతమైంది.

తరువాత స్వతంత్ర భారతదేశ రాజ్యాంగ ముసాయిదా సమితి అధ్యక్షులై రాజ్యాంగాన్ని నిర్మించు బాధ్యతను నిర్వహించారు. అందువలన "రాజ్యాంగ శిల్పిగా" ప్రసిద్ధికెక్కారు. స్వతంత్ర భారతదేశ మొదటి న్యాయశాఖ మంత్రి అయ్యారు. 1956 డిశంబర్ 6న మరణించారు. దీనికి కొన్ని నెలలకు ముందు బౌద్ధమతంలోనికి మతాంతరం చెందారు. 1990లో వారికి మరణోత్తరం భారతరత్న ప్రశస్తిని ప్రకటించబడింది విద్య, సంస్థ మరియు పోరాటం ఇది అంబేద్కర్ గారి ప్రసిద్ధనివాద వాక్యం.


©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com


## సమాజవాదులు



జవహర్ లాల్ నెహ్రూ



జయప్రకాశ్ నారాయణ్



ఆచార్య నరేంద్ర దేవ్

క్రీ.శ.1930వ దశాబ్దంలో కాంగ్రెస్‌లోపలబయట సమాజవాది ఆలోచనలు ప్రచారమయ్యాయి. 1934 లో కాంగ్రెస్ సభలో సమాజవాది గుంపు ఒకటి కాంగ్రెస్‌లో స్పష్టంగా కనబడింది. సమాజవాదంలో చాలామంది యువకులు చేరారు. వారు స్వల్ప కాలంలోనే 'కాంగ్రెస్ సోషలిస్ట్ పక్షా'న్ని స్థాపించారు. దాని ప్రధాన కార్యదర్శి జయప్రకాష్ నారాయణ్. ఆచార్య నరేంద్ర దేవ్ పక్షానికి మరొక ప్రముఖ నాయకుడు. కాంగ్రెస్‌లోని సమాజవాదులలో జవహర్‌లాల్ నెహ్రూ మరియు సుభాష్ చంద్రబోస్ ముఖ్య నాయకులు. నెహ్రూ తానొక 'సమాజవాది'గా గుర్తించుకొన్నప్పటికీ తాత్వికంగా గాంధీజీ జతలో ఉండేవారు.

సమాజవాదులు చాలామంది రైతులు, కార్మిక సంస్థలను నిర్మించడం ద్వారా భారతీయ సమాజ దుర్బల వర్గపు శ్రేయోభివృద్ధికి శ్రమించారు. జయప్రకాష్ నారాయణ్, రామ్ మనోహర్ లోహియా, అరుణా ఆసఫ్ ఆలి మొదలగు సోషలిస్ట్ నాయకులు క్విట్ ఇండియా ఉద్యమంలో మహత్తర పాత్ర వహించి, జనప్రియ నాయకులైనారు.

### జయప్రకాష్ నారాయణ్ (జె.పి)

జయప్రకాష్ నారాయణ్ 1902లో బీహార్‌లో జన్మించారు. వీరు ఉన్నత విద్యాభ్యాసాన్ని ఏడు సంవత్సరాలు కాలం అమెరికాలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో చదివారు. అక్కడ అధ్యయనం చేయు సందర్భంలో వారికి సమాజవాద పరిచయం అయింది. భారతదేశానికి వాపసు వచ్చాక జవహర్ లాల్ నెహ్రూ మార్గదర్శనంలో కాంగ్రెస్ పక్షంలో చేరారు. 1934లో కాంగ్రెస్ సమాజవాది పక్షాన్ని స్థాపించారు. 1941లో బంధనానికి లోనైన జయప్రకాష్ నారాయణ్ మరుసటి ఏడాది హజారిభాగ్ జైలునుండి తప్పించుకొని భూగతమయ్యారు. అజ్ఞాత స్థళంనుండి భారత దేశం వదలి వెళ్ళండి. ఉద్యమానికి మద్దతు నిచ్చారు. తరువాత మారువేషంలో భారత దేశమంతటా సంచరించారు. వారిని 1944లో మళ్ళీ బంధించిన ప్రభుత్వం లాహోర్ కోటలో ఉంచింది. తరువాత అక్కడనుండి విడుదల అయ్యాడు.

స్వాతంత్ర్యానంతరం వినోబాభావె భూదాన ఉద్యమంలో గుర్తించుకొన్నారు. 1970వ దశాబ్దంలో భారతదేశం రాజకీయ, ఆర్థిక మరియు సామాజికంగా చాలాపెద్దసంక్రమణానికి లోనైంది. 1975లో జారీయైన

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

అత్యవసర పరిస్థితి భారతదేశ రాజకీయ భూపటాన్ని మార్చేసింది. అవినీతిని ఆ కాలపు చాలా పెద్ద విషయంగా చర్చించడమైంది. 1974లో క్రియాశీల రాజకీయాలలోనికి ప్రవేశించిన జయప్రకాష్ నారాయణ్ 'సంపూర్ణ విప్లవం' అను ఆందోళనను పుట్టించారు. వీరి ఉద్యమం పరిణామంగా 1977లో జనతా పక్షం అధికారానికి వచ్చింది. ఆంతరిక కొట్లాటలవలన జనతా పక్షం అస్థిరమైనప్పుడు క్రుంగిపోయారు. చివరగా 1979లో మరణించారు. ప్రజలు వారిని ప్రేమతో 'లోకనాయకుడు' అని పిలిచారు.


## స్వాతంత్ర్యంవైపు

ప్రజా ఆందోళనలు సృష్టించిన ఒత్తిడి మరియు రెండవ ప్రపంచయుద్ధంతో ఏర్పడిన సన్నివేశం వలన ఆంగ్లేయులు భారతీయ సమస్యలకు అయినంత త్వరగా పరిష్కారం కనుగొనడానికి అనువైనారు. అదే సమయంలో ప్రపంచ యుద్ధ పరిణామంగా ఆంగ్లేయుల ఆర్థిక మరియు సైనిక శక్తి క్రుంగిపోయింది.

రెండవ ప్రపంచ యుద్ధం చివరిలో (1945) అధికారానికి వచ్చిన లేబర్‌పక్షం భారతదేశంతో రాజకీయ ఒప్పందాన్ని చేసుకోవడానికి ముందుకొచ్చింది. ఈ అంతిమ దశలో భారతదేశ భవిష్యత్‌కు సంబంధించిన నిర్ణయాత్మక నిర్ణయాలను మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్, జవహర్‌లాల్ నెహ్రూ మరియు వల్లభాయ్ పటేల్ తీసుకున్నారు.

భారతదేశానికి అధికారాన్ని హస్తాంతరం చేయడానికి అనుసరించాల్సిన మార్గాలను కనుగొనడానికి బ్రిటిష్ ప్రభుత్వం 1946లో క్యాబినెట్ కమిషన్‌ను భారతదేశానికి పంపింది. అయితే, జిన్నా నేతృత్వంలోని ముస్లింలీగ్ పాకిస్తాన్‌గా పిలువబడు ప్రత్యేక ముస్లిం దేశంకొరకు పట్టుపట్టింది. దీనివలన భారతదేశాన్ని విభజించడం అనివార్యమయింది. 03-06-1947న భారతదేశ 34వ మరియు చివరి గవర్నర్ జనరల్ అలాగే వైస్‌రాయ్ అయిన లార్డ్ మౌంట్ బ్యాటన్ భారతదేశాన్ని విభజించి, అధికారాన్ని భారతదేశానికి హస్తాంతరం చేయబడుతుందనే చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రకటించాడు.


మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్


వల్లభాయ్ పటేల్

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

క్రీ.శ. ఆగస్ట్ 14న1947న పాకిస్తాన్ భారతదేశం నుండి ప్రత్యేకించబడింది. భారతదేశం 15-08-1947న స్వాతంత్ర్యం పొందింది. జవహర్‌లాల్ నెహ్రూ స్వతంత్ర భారతదేశ మొదటి ప్రధానమంత్రి అయ్యారు. ప్రారంభంలో వ్యాపార ఉద్దేశం పెట్టుకొని వచ్చిన ఆంగ్లేయులు సుమారు రెండు శతాబ్దాలు భారతదేశాన్ని ఆర్థికంగా రాజకీయంగా బలహీన పరచారు. భారతీయులు జరిపిన పోరాటాలవలన చివరకు సామ్రాజ్యవాదులు ఇక్కడినుండి నిర్గమించాల్సి వచ్చింది. ధీర్ఘకాలం సాగిన జాతీయపోరాటం అంతం చెందిన రోజైన 15-08-1947 భారతదేశ చరిత్రలో ఒక మరచిపోలేనిరోజు భారతదేశ కోట్లాదిమంది ప్రజల హృదయాలలో ఆరోజు తుడిచిపోకుండా శాశ్వతంగా నిలిచిపోయింది.



లార్డ్ మౌంట్ బ్యాటన్

**ముఖ్య సంవత్సరాలు**

| | | |
|---|---|---|
| 1869 అక్టోబర్ 2 | - | గాంధీజీ జననం |
| 1920-1922 | - | సహాయ నిరాకరణోద్యమం |
| 1922 | - | చౌరి చౌరా సంఘటన |
| 1929 | - | సంపూర్ణ స్వరాజ్య ప్రతిపాదన |
| 1930 జనవరి 26 | - | సంపూర్ణ స్వరాజ్య దినోత్సవం |
| 1930 ఏప్రిల్ | - | ఉప్పు సత్యాగ్రహం |
| 1939-1945 | - | రెండవ ప్రపంచ యుద్ధం |
| 1942 | - | 'భారతదేశం వదిలి వెళ్ళండి' ఉద్యమం |
| 1947 ఆగస్ట్ 15 | - | భారత దేశానికి స్వాతంత్ర్యం. |

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అభ్యాసాలు

**I కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. గాంధీగారి రాజకీయ గురువు ______________ .
2. గాంధీగారు అహ్మదాబాద్ సమీపంలో స్థాపించిన ఆశ్రమం ______________
3. చౌరి చౌరా ఘటన ______________ లో జరిగింది.
4. "సంపూర్ణ స్వరాజ్య" నిర్ణయం ______________ లో అంగీకరించబడింది.
5. కాంగ్రెస్ సోషలిస్ట్ పక్షం ప్రధాన కార్యదర్శి ______________ .
6. సంపూర్ణ విప్లవం ఉద్యమాన్ని ______________ పుట్టించారు.
7. స్వతంత్ర భారత దేశ మొదటి ప్రధానమంత్రి ______________ .

**II కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానాలివ్వండి.**

1. గాంధీజీ ఎక్కడ, ఎప్పుడు జన్మించారు?
2. గాంధీజీగారి రాజకీయ గురువు ఎవరు?
3. పూనా ఒప్పందం ఎవరి మధ్య జరిగింది.
4. 'ఫార్వర్డ్ బ్లాక్' ను ఎవరు ప్రారంభించారు?
5. ఐ.ఎన్.ఎ. ను విస్తరించి రాయండి
6. 'భారత దేశంవదలి వెళ్ళండి' ఉద్యమంలో గాంధీజీ ఇచ్చిన నినాదమేది?
7. 'నాకు రక్తమివ్వండి మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అను ఎవరు ప్రతిపాదించారు?
8. అంబేడ్కర్ ఎప్పుడు జన్మించారు.
9. భారతదేశ రాజ్యాంగ శిల్పి అని ఎవరిని పిలుస్తారు?
10. 'లోక నాయకుడు' అని ఎవరిని పిలుస్తారు?

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**III కింది ప్రశ్నలకు గుంపులో చర్చించి సమాధానలివ్వండి.**

1. గాంధీజీ గారి చట్టభంగ ఉద్యమం (దండియాత్ర) గురించి రాయండి.
2. భారత దేశం వదిలి వెళ్ళండి ఉద్యమం గురించి రాయండి.
3. సుభాష్ చంద్ర బోస్ గారి స్వాతంత్ర్య పోరాటాన్ని సంక్షిప్తంగా వివరించడి.
4. సామాజిక స్వాతంత్ర్యం కొరకు అంబేడ్కర్ జరిపిన పోరాట విధానాలు తెల్పండి.

©KTBS Not to be republished

**కార్యాచరణం :**

"దండియాత్ర" మరియు "భారతదేశం వదలి వెళ్ళండి". ఉద్యమాల గురించి ఎక్కువ వివరాలు సేకరించండి.

☆ ☆ ☆



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# పాఠం 6 — కర్నాటక – సాంఘిక ఉద్యమాలు

**పాఠం పరిచయం :**

*అధికారంలోగలవారు ప్రజావ్యతిరేక నిర్ణయాలు, కార్యక్రమాలు, ప్రణాళికలు కార్యరూపం చేయడానికి ముందుకొచ్చినప్పుడు, వాటిని వ్యతిరేకించు హక్కు ప్రజల చేతిలో ఉంది. కర్నాటకలో ఇలాంటి ప్రసంగాలు కనబడినప్పుడు ప్రజ్ఞావంత పౌరులు ఆందోళనలు చేశారు. అదే సమయంలో దుర్బల, శోషిత మరియు వెనుకబడిన వర్గాలు తమ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక శ్రేయోభివృద్ధి కొరకు పోరాటాలు చేశారు. ఈ పాఠంలో కర్నాటక పరిసరవాదులు, మహిళలు, రైతులు, దళితులు మరియు కన్నడపర సంస్థలు చేసిక ఉద్యమాలను నిరూపించడంతోపాటు అధికార వికేంద్రీకరణ దిశలో అమల్లోకి వచ్చిన మహత్తర పంచాయతి రాజ్ వ్యవస్థను కూడా పరిచయం చేయడమైంది.*

**సామర్థ్యాలు :**

1 పరిసర ఉద్యమాలను కొన్ని నిర్దేశనాలతో తెలుసుకోగలరు.

2 మహిళల సబలీకరణం కొరకు ప్రభుత్వం చేపట్టిన విధానాలను మెచ్చుకోగలరు.

3 రైతులు తమ హితరక్షణ కొరకు జరిపిన పోరాటాలను అర్థం చేసుకోగలరు.

4 దళితుల పోరాటాలను తెలుసుకోగలరు.

5 కన్నడ రక్షణ ఉద్యమాల నేపథ్యం తెలుసుకొని, వాటి గురించి ఆసక్తి వహించగలరు.

6 పంచాయతి రాజ్ వ్యవస్థ అవసరాలను మెచ్చుకోగలరు.

## 1 పర్యావరణ ఉద్యమం

మన భూమిలో భాగమైన మట్టి, రాళ్ళు, నీరు, గాలి, కాంతులను ఆధారపడి పశు - పక్షాదులు, మొక్కలు వృక్షాలు మరియు మానవులతో కలిపి మిగిలిన అన్ని జీవులు జీవించాల్సి ఉంది. ప్రకృతిలో సహజ సమాతూలనం ఉంది. మానవుడు పౌరుడై పెరిగే కొద్దీ పరిసరాలను తన అంతులేని ఆశలకు బలిచేస్తున్నాడు. ప్రకృతిని సృష్టియొక్క రహస్యంగా తెలుసుకోకుండా, కేవలం తన ఉపయోగంకొరకు ముడి పదార్థంగా పరిగణించాడు. ఇంటింటిలో కనబడుతున్న పిచ్చుకలు చూడటానికి ఊరి వెలుపలికి వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది.

*భూమిలోగల జైవిక మరియు అజైవిక అంశాలే పర్యావరణం.*

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

పారిశ్రామిక విప్లవం, వాణిజ్య - వ్యాపార విప్లవాలేర్పడి పర్యావరణ. తీవ్రంగా నాశనమయింది. పెద్ద - పెద్ద పారిశ్రామిక వేత్తలు పరిసర సంపదపైన తమ పట్టును సాధించడానికి నిరంతరం ప్రయత్నిస్తున్నారు. దీనివలన అనేక క్రొత్త సమస్యలు సృష్టించబడ్డాయి. సముదాయాలు తీవ్ర ఆరోగ్య సమస్యలకు లోనవుతున్నాయి. మొత్తానికి సహజ సంపద నాశనంతో బహుసంఖ్యా పౌరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 20వ శతాబ్ధం ఉత్తరార్ధంలో ప్రజలలో కొత్త హెచ్చరికలు కల్గించడానికి పర్యావరణ జాగృతి ఉద్యమాలు ప్రారంభమయ్యాయి. 1970వ దశాబ్దంలో పర్యావరణ ఉద్యమం ప్రపంచ స్థాయిలో ప్రారంభమై కర్నాటకకు చేరింది.

*గాంధీజీగారు చెప్పినట్లుగా " భూమి అందరి అవసరాలు తీర్చుతుంది. అయితే దాని దురాశ కాదు".*

పశ్చిమ కనుమల ప్రదేశాలలో గనుల పరిశ్రమ ప్రారంభమయినందున పర్యావరణ సంరక్షణోద్యమం అనివార్యమయింది. 'సహ్యాద్రి గని వ్యతిరేక వేదిక ప్రారంభమై, కుదురేముఖ మరియు ఇతర ప్రదేశాల గనులపరిశ్రమలను వ్యతిరేకించింది. కేంద్ర ప్రభుత్వమే ఇనుము గనుల పరిశ్రమల కంపెని ప్రారంభించింది. ఈ గనుల పరిశ్రమనుండి. భద్రానది మూలమే కలుషితమైంది. ఈ పోరాటంతో ప్రభుత్వం పైన తీవ్ర ఒత్తిడి ఏర్పడి క్రమేణ ప్రభుత్వం పర్యావరణ సంరక్షణా విధానాలను చేపట్టింది.

***సాలు మర తిమ్మక్క:*** *నేటికీ పోరాటం జరుపుతున్న 85 ఏళ్ళ 'సాలుమరద తిమ్మక్క' 284 వృక్షాలకు తల్లి. నిరక్షరాలు అయినప్పటికీ పర్యావరణ సంరక్షణ పాఠం చెప్పించిన నిస్వార్థ బ్రతుకు ఈమెది.*



సహ్యాద్రి శ్రేణుల ప్రముఖనదియైన తుంగ కలుషితం కావడం గమనించి 'తుంగ మూలాన్ని రక్షించండి' ఆందోళనను ప్రారంభించారు. సహ్యాద్రి పర్వత శ్రేణుల అరణ్య ప్రదేశాలు క్రమేణ నాశనం కావడం ఆరంభమయ్యాయి. మొక్కలు వృక్షాలు సంరక్షించి పెంచు ఉద్దేశంతో, దాని నాశనాన్ని అరికట్టడానికి భారతదేశ వివిధ ప్రదేశాలలో 'చిప్కో' లేదా 'అప్పికో' ఉద్యమాలు ప్రారంభమయ్యాయి. చిప్కో ఉద్యమంలో తమ జీవనాన్నే ముడుపుగా పెట్టిన సుందర లాల్ బహుగుణ పాత్రను మనం మరవరాదు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**కార్యాచరణం : అప్పికో ఉద్యమ ధ్యేయోద్దేశాలను పట్టీ చేయండి.**

అటవీ శాఖ నీలగిరి, అకేశియాలాంటి దిగుమతి సస్యాలను నాటడం ప్రారంభించింది. ఈ ప్రణాళికను 'సామాజిక అరణ్యం' అంటారు. నీలగిరి భూగర్భజల స్థాయిని తగ్గిస్తుందని వీటిని నాటడాన్ని పర్యావరణ ప్రేమికులు వ్యతిరేకించారు.

దావణగెరె జిల్లాలోని హరిహర పాలిఫైబర్ పరిశ్రమ వ్యర్థపదార్థాలను తుంగభద్రా నదిలోనికి వదిలి, నది నీటిని నాశనం చేయడానికి వ్యతిరేకంగా పోరాటం జరిగింది. ఇతర ఉద్యమాలనగా కారవారలోని సీబర్డ్ నౌకా కేంద్రానికి వ్యతిరేక పోరాటం, తీర ప్రాంత్రాలలో కోజెంట్రిక్స్ నాగార్జున విద్యుత్ ప్రణాళిక వ్యతిరేక పోరాటం, చెరువులను రక్షించండి పోరాటం, భద్రా మేల్దర్జి వ్యతిరేక పోరాటం, కబ్బన్ పార్కును రక్షించండి, కార్గిల్ సీడ్స్ సంస్థకు వ్యతిరేక పోరాటం, పారిశ్రామిక నగరాల వ్యతిరేక పోరాటం మొదలగునవి.

ఇటీవల పూర్తిగా జాతీయ, అంతర్జాతీయస్థాయిలోని నివేదిక చేసినవి ఏమనగా కర్నాటకలో జరిగిన గనులపరిశ్రమలకు వ్యతిరేకఉద్యమాలు, బళ్ళారి, తుమకూరు, చిత్రదుర్గం, చిక్కమగళూరు, ఉత్తర కన్నడ, దావణగెరె, రామనగర మొదలగు జిల్లాలలో గనుల సంపదను లూటీ చేయు శక్తులకు వ్యతిరేకంగా ఈ ఉద్యమాలు ప్రారంభమయ్యాయి.

కర్నాటక లోకాయుక్త సంస్థ సార్వజనిక హితాసక్తి దావాలను (వ్యాజ్యాలు) పరిగణించి, అక్రమ గనుల పరిశ్రమల గురించి జరిపిన కూలంకుష తనిఖీలు, సుదీర్ఘ నివేదికలు ఉల్లేఖార్హమైనవి. వీటిన్నింటి పరిణామంగా ప్రకృతి శోషణ తక్కువ అవుతున్నది. ఇప్పుడు కూడా అనేక పోరాటాలు కొనసాగుతున్నాయి. కృత్రిమ రసాయనాలవలన భూమిని నాశనం చేయు పద్ధతులకు వ్యతిరేకంగా నైసర్గిక సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించునట్లు ఒత్తిడి చేయు పోరాటం ఒక విప్లవ రూపాన్ని చేరింది. ఇది సమాధానకర పరిస్థితి అయింది. కర్నాటకలో "సేంద్రీయ వ్యవసాయ మిషన్" స్థాపించబడి సేంద్రీయ వ్యవసాయానికి ప్రోత్సాహం లభిస్తున్నది. వందలాది మంది రైతులు సేంద్రీయ వ్యవసాయ లాభాలు పొందుతున్నారు. ఈ దిశలో కర్నాటక రాష్ట్రం భారతదేశంలోనే ముందువరుసలో ఉంది. అయిననూ సాగవలసిన దారి చాలా ఉంది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## 2. మహిళా ఉద్యమం

మహిళా ఉద్యమం ప్రారంభంలో ముఖ్యంగా స్త్రీవిద్యకు ప్రాధాన్యతనిచ్చింది. కర్నాటకలో శ్రీరంగమ్మ మరియు రుక్మిణమ్మ అనువారు బి. ఎ. ఆనర్స్ పదవి పొందిన మొదటి మహిళలు. ఇందిరమ్మ బెంగుళూరుకు మొదటి మహిళా మేయర్. ఇంత అయిననూ మహిళల సబలీకరణ అనునది దూరంగానే ఉండేది. మహిళలకు ఆస్తిలో భాగం లభించేదికాదు. వివిధ మతాల మహిళలు వేర్వేరు రకాల శోషణకు గురయ్యారు.

**కార్యాచరణం :** *వివిధ క్షేత్రాలలో సాధనలు చేసిన మహిళలను పట్టీ చేయండి.*

అనేక మంది మహిళలు కుటుంబ చౌకట్టునుండి బయటికొచ్చి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని, దేశసేవకు ముందుకొచ్చారు. కమలాదేవి చటోపాధ్యాయ, సరోజినీ నాయుడు, అరుణ అసఫ్ అలి, డా. ముత్తులక్ష్మి రెడ్డి మొదలగువారిని మనమిక్కడ స్మరించుకోవచ్చు.


అరుణా అసఫ్ అలి

1975 లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రారంభమైంది. కర్నాటక ప్రభుత్వం మహిళాభివృద్ధి చేపట్టింది. క్రమేణ మహిళా సంఘాలు క్రియాశీలకమయ్యాయి. ఎడ పంథీయ సంఘాలు కార్మిక మహిళలను కలిపే ప్రయత్నం చేశాయి. మహిళా సంఘాలు వరకట్నం, అత్యాచారం, కుటుంబ హింసను వ్యతిరేకించాయి. అదేవిధంగా మహిళల హక్కుల ప్రతిపాదనకు చట్టమార్గాలను బలపరచడానికి ఒత్తిడి చేశాయి. ఎన్నికలలో మహిళలకు 33 శాతం స్థానాలను కేటాయించడం ద్వారా శాసన సభలలో వారి నిర్ణయాత్మక పాత్ర ఉండాలని ఈ సంఘాలు పోరాడుతున్నాయి.

ఈ పోరాటాలన్నింటి ఫలితంగా ప్రభుత్వం అనేక సంస్కరణా విధానాలను అమలు చేసింది. స్థానిక సంస్థలలో 50 శాతం స్థానాలను మహిళలకు కేటాయించిన ఆదేశం వెలువరించిన మొదటి రాష్ట్రం కర్నాటక. ప్రభుత్వ నియామకాలలో కూడా మహిళలకు 33 శాతం కేటాయించడం ద్వారా కొద్దిమేరకు మహిళలకు న్యాయం సమకూర్చింది. ఆడపిల్లలు మరియు మహిళలు హితరక్షణకొరకు ప్రభుత్వం మహిళా కమిషన్‌ను స్థాపించింది. ఇది స్త్రీలశోషణకు వ్యతిరేక ధ్వని ఎత్తడం ద్వారా వారికి న్యాయం లభింపజేయడానికి ప్రయత్నిస్తున్నది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## 3 రైతు ఉద్యమం

రైతులను మన దేశ వెన్నెముక అని మొదటి నుండి కూడా పిలువబడ్డారు. అయితే ఆ వెన్నెముక గట్టిగానుండటానికి కావలసిన అవసరాలు సమకూర్చలేదు. నేడు కూడా మన రైతులు ప్రభుత్వ సహాయం లేక, జీవించలేని స్థితిలో ఉన్నారు. పారిశ్రామిక వేత్తలు తాము ఉత్పత్తి చేసిన వస్తువు వెలను తామే నిర్ణయిస్తారు. అయితే రైతులు నేటికీ తమ ఉత్పత్తుల వెల నిర్ణయించు దశకు పెరగలేదు. వారు వరుణుని కృప లేదా అవకృపకు సదా లోనయ్యారు. తమ్మను రక్షించాల్సిన ప్రభుత్వాలు తమ కష్ట రోజులలో సహాయానికి రానప్పుడు రైతుల పోరాటాలలో ప్రాణాలు అర్పించారు. శతాబ్ధాలనుండి కూడా రైతులు పోరాటాలు చేసుకుంటా వచ్చినా కూడా వారి దుర్భర జీవన కల ఇంకా దూరంగానే ఉంది.

రైతు పోరాటాలు ముఖ్యంగా భూయజమానులకు వ్యతిరేకంగా జరిగాయి. స్వాతంత్ర్యోత్తర కర్నాటకలో మనం చూసిన మొదటి రైతు పోరాటం 1951లో శివమొగ్గ జిల్లాలోని కాగోడిలో జరిగింది. రైతులు (కౌలు) కొలుచు 'కొళగ' (పెద్ధలోహపు పాత్ర)కు వ్యతిరేక పోరాటం ప్రారంభించారు. క్రమేణ రైతుల శోషణ విషయాలైన అప్పుల వసూలు, గుత్తదారులకు ఇస్తున్న వేధింపులు మొదలగు ప్రముఖ సమస్యలకు వ్యతిరేకంగా రైతులు పోరాటం చేశారు. సమాజవాది పక్షం యొక్క శాంతవేరి గోపాల గౌడ ఈ పోరాటంలో ముందువరుసలో ఉన్నారు. డా. రామమనోహర లోహియా సందర్శించి ఈ పోరాటానికి క్రొత్తశక్తి తెచ్చిపెట్టారు.

*కార్యాచరణం: నా. డి సోజ గారి 'కొళగ' కాదంబరి (నవల)ని చదివి రైతుల స్థితిగతుల గురించి వ్యాసం రాయండి.*

1950వ దశాబ్దంలో ఉత్తర కన్నడ జిల్లాలో సమాజవాదులు రైతు పోరాటం చేశారు. 1972లో కోలార్‌లో భూ ఆక్రమణ ఉద్యమం జరిగింది. 1980లో మలప్రభా నదీ భాగంలో రైతులు ప్రత్తి పంట నేల మట్టమయినప్పుడు. ప్రతిఘటించారు. కొంతమంది పోలీసుల గుండేటుకు బలయ్యారు. రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా సహాయ నిరాకరణోద్యమం కొనసాగించారు. ఈ సందర్భంలో ఇరవై కంటే ఎక్కువ మంది రైతులు నవల గుంద, నరగుంద మరియు సవదత్తిలలో ప్రాణాలు పోగొట్టుకున్నారు.


ఈ నేపథ్యంలో రైతులు తమదే అయిన సంఘాలు స్థాపించుకొన్నారు. కర్నాటక రాష్ట్ర రైతు సంఘం శివమొగ్గ జిల్లాలో ప్రారంభమై, స్థానిక సమస్యలను చేతిలోనికి తీసుకొంది. ముందు చూపునేతాత్మక పరిణామాలను సృష్టించి వెళ్ళిన విదేశీ కంపెనీల ఆగమనాన్ని వ్యతిరేకించాయి. కర్నాటక ప్రాంత రైతు సంఘం, కిసాన్‌సభా, దళిత సంఘర్ష సమితి, రైతు కూలి కార్మికుల సంఘం మొదలగు సంఘాలు రైతు సమస్యలకు ధ్వనులయ్యాయి.

*కార్యాచరణం : బాగూరు నెమలి ఉద్యమం గురించి ఎక్కువ వివరాలు సేకరించండి.*



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



యం.డి. నంజుడ స్వామి

యం.డి. నంజుండ స్వామి సుందరేష్ పుట్టణయ్య, కడిదాళు శామణ్ణ మొదలైనవారు రైతు పోరాట ప్రముఖులు.

## 4. దళిత ఉద్యమం

ప్రసిద్ధ మన శాస్త్రజ్ఞుడు ఆర్. డి. లియాంగ్ ఒక అద్భుతమైన మాట నమోదుచేశారు. "ఇతరుల అనుభవాలను మీరు అర్థం చేసుకోవడానికి అవకాశం ఉంది. అయితే, ఆ అనుభవాలను మీరు అనుభవించడానికి అవకాశమే లేదు". దళిత మరియు మహిళా ఆశ్రయస్తులకు ఇది అక్షరాలా (అక్షరశః) అన్వయించబడుతుంది. దళితులకు వర్ణవ్యవస్థలోనూ స్థానం లేదు. వారు శూద్రాతి శూద్రులయ్యారు. సాంఘికంగా ఎటువంటి స్థానాన్ని కల్గియుండని అంటరాని జాతిలో పుట్టిన ఒకే కారణం చేత ఈ సముదాయం సమాజ ముఖ్య వాహినినుండి బయటే మిగిలిపోయింది. దీనికి వ్యతిరేకంగా జరిగిన అనేక పోరాటాలను చరిత్ర పొడవునా మనం చూస్తున్నాం. అయితే వర్తక స్థావరాల పాలన కాలఘట్టంలో దళితులకు సంబంధించిన విషయాలు జాతీయ స్థాయిలో చర్చ, సంవాదాలకు లోనైనాయి. గాంధీజీ అంబేద్కర్ మధ్య 1930వ దశాబ్ద చర్చలే దీనికి ముఖ్య సాక్షి. ఇద్దరి గురి ఒకటే అయిననూ సాగిన మార్గాలు వేరే అయ్యాయి.

స్వామి వివేకానందుడు మైసూరు సందర్శన తరువాత దళిత వర్గం యొక్క ప్రముఖ ప్రశ్నలను అప్పటి మైసూరు మహారాజుగారైన పదవ చామరాజ ఒడెయార్ తీవ్రంగా పరిగణించి, దళితులకు ప్రత్యేక పాఠశాలలు ప్రారంభించారు.

*1936లో దక్షిణ భారతదేశ దళిత నాయకులలో ముఖ్యులైన యం.సి.రాజా సమక్షంలో మైసూరు అంత:పురానికి దళితుల ప్రవేశం జరిగింది.*

గతంలో దళితుల పరంగా చాలామంది దళితేతరులు పోరాటం చేశారు. ప్రస్తుతం దళితులే తమ సమస్యలను తామే ప్రతినిధించడం ప్రారంభించారు. వీరికి మూల స్ఫూర్తి అంబేద్కర్ సిద్ధాంతపరమైన అభిప్రాయాలు, విద్య, సంఘటనలు మరియు పోరాటాలు దళిత ఉద్యమాలు బీజమంత్రాలయ్యాయి. దళితుల సమస్యల పరిష్కారానికి రాజకీయ సాధనలను తమ్మ ధ్యేయంగా పెట్టుకొని సంఘటనాత్మకంగా జాగృతులు కావడం మొదలుపెట్టారు.

దళిత వర్గాలలో అంబేద్కర్ స్వాభిమాన సంకేతం కావడమేగాక "దళిత సూర్యుడు" అను కీర్తికి పాత్రులయ్యారు. ఈ అభివృద్ధిలన్నింటి ప్రతిధ్వనులు కర్నాటకలో అంకురార్పణ జరిగింది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

20వ శతాబ్దంలో పుట్టి పెరిగిన బ్రాహ్మణేతర ఉద్యమాలు, దళితులను లోపలికి చేర్చలేదు. దీనిని ప్రశ్నిస్తూ 1970వ దశాబ్దంలో 'దళిత ఉద్యమం' రూపుగొని ఒక నిర్ణయాత్మక శక్తిగా పెరిగింది. హైదరాబాద్ - కర్నాటక ప్రదేశంలో బి. శామసుందర్ 1970లో భీమసేనా సంఘటనను స్థాపించారు. దళిత ఉద్యమానికి ఒక క్రొత్త మలుపు నిచ్చింది' బసవ లింగప్ప బూసా ప్రకరణ (1973).

> *మంత్రియైన బసవలింగప్ప మైసూరులో ఒక కార్యక్రమంలో కన్నడ సాహిత్య భూసా (నిష్ప్రయోజనం) సాహిత్యమైనదని అభిప్రాయపడ్డారు. దీనికి వ్యతిరేకంగా కర్నాటక అంతటా పోరాటాలు జరిగాయి. చివరకు బసవలింగప్ప మంత్రి పదవికి రాజీనామా చేశారు ఈ ప్రకరణ దళిత ప్రజ్ఞను తీవ్రంగా పెంచడానికి కారణమైంది.*

అనంతరం 1976లో భద్రావతిలో దళిత రచయితలు కళాకారుల కూటమి స్థాపించబడింది. కర్నాటకలోని దళిత ఉద్యమం గట్టిఅడుగులు ఈ కూటమి ప్రారంభంలో చూడవచ్చు. తరువాత దీని ఆశ్రయంలో కర్నాటక దళిత సంఘర్ష సమితి స్థాపించబడింది. ప్రొ.బి. కృష్ణప్ప దాని రాష్ట్ర పర్యవేక్షకులయ్యారు. ఈ విధంగా డి. ఎస్. ఎస్. ఒక సాంస్థిక రూపం పొందింది.

క్రమేణ దళిత సంఘర్ష సమితి తన వ్యాప్తిని విస్తరించుకొనింది. ఉద్యోగులు, మహిళలు, పౌరకార్మికులు, విద్యార్థులు మరియు రచయితలు అలాగే కళాకారుల కూటములు అనుదాని శాఖలు ప్రారంభమయ్యాయి. వంశ పారంపర్యంగా భూమి లేని దళితులు భూమిని పొందు పోరాటాలు ప్రారంభించారు. విద్యా ప్రగతిని సాధించడం ద్వారా అధికార కేంద్రాలకు ప్రవేశం పొందడం దళిత ఉద్యమ మరొక కార్యసూచిక అయింది. కాలక్రమేణ దళిత సంఘర్ష ఉద్యమంలో మనస్తాపాలు కనబడటం ప్రారంభమయింది. వేర్వేరు పేర్లతో కొత్త వ్యవస్థలు పుట్టుకొచ్చాయి.

> ***కార్యాచరణం:*** *దేవనూరు మహాదేవ మరియు సిద్ధలింగయ్య కృతుల గురించి ఎక్కువ వివరాలు సేకరించండి.*

సాహిత్యపరులైన దేవనూరు మహాదేవ మరియు సిద్ధలింగయ్య సాహిత్యం ద్వారా దళితుల లోపలి ప్రపంచాన్ని దళితులకు తెరచిపెట్టారు. ఇతర దళిత రచయితలు ప్రస్తుతం దళితులు సమాజంలోని అన్ని ఆటుపోట్లలో నిర్ణయాత్మక పాత్ర వహించు సామర్థ్యం చూపించారు. అయితే సాగవలసిన దారి చాలా ఉంది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## 5. కన్నడ రక్షించండి ఉద్యమం లేదా కన్నడ కాపలా ఉద్యమం

ఏకీకరణోద్యమం కన్నడిగులలో ఆత్మవిశ్వాసం, అన్యోన్యతను తెచ్చింది. సాహిత్య సృష్టి ద్వారా రచయితలు ప్రజల కన్నడత్వాన్ని సజీవంగా ఉంచారు. ఈ దిశలో సాంస్కృతిక మరియు కన్నడపర వ్యవస్థ పాత్ర పెద్దదయింది. 1960వ దశాబ్దం తరువాత బెంగుళూరులో అన్యభాషలు మాట్లాడేవారి ఆర్భాటం ఎక్కువైనప్పుడు అ. న. కృ. చిదానందమూర్తి, మ. న. రామమూర్తి, వాటాళ్ నాగరాజ్ మరియు ఇంకా చాలామంది మరియు కర్నాటక యువజన సభ, కన్నడ జాగృత పరిషత్, కన్నడ శక్తి కేంద్రం మొదలైన వ్యవస్థలు కన్నడ, కన్నడిగ మరియు కర్నాటక పైచేతిని కన్నడపరం (వ్యవస్థలు) ప్రస్తుతం నేల, జలం మరియు భాష సంరక్షణా విషయంలో ఎక్కువ క్రియాశీలకంగా ఉన్నాయి.

## 6. గోకాక్ ఉద్యమం


ఒక అర్థంలో 1980వ దశాబ్దం కన్నడ భాష రక్షణకొరకు జరిగిన పోరాటాల కాలం. 1982లో గోకాక్ నివేదిక అమలు కొరకు ఒక నిర్ణయాత్మక, చారిత్రక పోరాటం ప్రారంభమైంది. మొత్తం కన్నడ సముదాయం అభూత పూర్వరీతిలో ఈ పోరాటాలు జరిపాయి. కర్నాటకలోగల భాషా అల్ప సంఖ్యాకులు కన్నడంను ఖచ్చితంగా నేర్చుకోకుండానే వారి మాతృభాషలోనే విద్య పొందుతామనే మొండితనంలో పడ్డారు. అప్పటి ముఖ్యమంత్రి ఆర్. గుండూరావ్ ఉడుపికి వెళ్ళిన సమయంలో అక్కడి మఠాధిపతులు సంస్కృతానికి ప్రాశస్త్యం ఇవ్వాలని ఒత్తిడి తెచ్చారు. దీని పరిణామంగా విద్య ఏ మాధ్యమంలో ఉండాలనే ప్రశ్న వదిలి విద్యలో భాషల స్థానాలు ఎలా ఉండాలో నిర్ణయించడానికి ఒక సమితి నిర్మాణమైంది. డా. వినాయక కృష్ణ గోకాక్ అధ్యక్షతన భాషా సమితి నిర్మాణమైంది. ఈ సమితి కన్నడ భాషకు మొదటి ప్రాధ్యాన్యత మరియు నిర్బంధం చేయాలని శిఫారసు చేసింది. ఈ సమితి త్రిభాషా సూత్రానికి 350 అంకములు నిర్దిష్టపరించింది. త్రిభాషా పరీక్షలో కన్నడ 150 అంకముల ప్రథమ భాషగా నివేదికలో శిఫారస్సు చేసింది. గోకాక్ నివేదికను అప్పటి ప్రభుత్వం ఒప్పుకోలేదు. డా. రాజ్‌కుమార్ గారి నేతృత్వంలో కర్నాటక అంతటా బృహత్ ఆందోళన జరిగింది. కువెంపు, పాటీల పుట్టప్ప మొదలగు సీనియర్ సాహితీకరులు (కవులు) ఈ పోరాటానికి మద్దతునిచ్చారు.

©KTBS
Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



వినాయక కృష్ణ గోకాక్



డా. రాజ్‌కుమార్

*గోకాక్ ఉద్యమ ప్రముఖ ప్రతిపాదనలు - హెసరాయితు కర్నాటక' (కర్నాటక పేరు వచ్చింది) ఉసిరాగలి కన్నడ (కన్నడశ్వాసకాని) "ఏనే బరలి కన్నడ ఇరలి" (ఏమైనా రానీ కన్నడ ఉండనీ) "గోకాక్ వరది జారిగె బరలి" (గోకాక్ నివేదిక అమలుకు రానీ) "కర్నాటకదల్లి కన్నడద ఉసిరు తుంబలి" (కర్నాటకలో కన్నడ శ్వాస నింపనీ) మొదలగునవి.*

***కార్యాచరణం :*** *గోకాక్ నివేదిక శిఫారసుల గురించి ఎక్కువ వివరాలు సేకరించండి.*

## 7. పంచాయతి రాజ్ వ్యవస్థ

పంచాయతి రాజ్ వ్యవస్థ ఏమిటనేది సరళ భాషలో చెప్పాలంటే దీనిని పరిపాలనా వికేంద్రీకరణ వ్యవస్థ అని పిలువవచ్చు. స్థానికులకు పరిపాలనలో పాల్గొను మరియు నిర్ణయాలను తీసుకొను అధికారాలివ్వడమే ఈ వ్యవస్థయొక్క ప్రధాన ఆశయం. భారతదేశానికి స్థానిక స్వయం పరిపాలన వ్యవస్థయొక్క పరిచయం ఉన్ననూ స్వాతంత్ర్యానంతరం దానికి రాజ్యాంగపరమైన రూపం ఇచ్చు కార్యం అమల్లోకివచ్చింది కేంద్ర ప్రభుత్వం 1955లో బలవంతరామ్ మెహతా అధ్యక్షతన ఒక సమితిని నిర్మించింది. ఈ సమితి మూడు దశల స్థానిక పరిపాలనా వ్యవస్థను శిఫారసు చేసింది.

ఈ అభివృద్ధి నేపథ్యంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసత్తాత్మక వికేంద్రీకరణ ఆశయానికనుగుణంగా 1959 లో మైసూరు గ్రామ పంచాయతీల నియమాలను అమలు

©KTBS Not to be republished




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

చేసింది. తద్వారా కర్నాటకలో ప్రజాసత్తాత్మక సంస్థలకు శాశ్వత ఆశ్రయం కల్పించింది. కొత్త చట్టం ప్రకారం పరిపాలనా వ్యవస్థయొక్క మూడు దశలు కింది విధంగా ఉంటాయి

- గ్రామ పంచాయతి,
- తాలూకా పంచాయతి
- జిల్లా పంచాయతి

కర్నాటకలో 1983లో పరిపాలనకు వచ్చిన జనతా ప్రభుత్వం పంచాయతిరాజ్ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. దీని బాధ్యత అప్పటి పంచాయతిరాజ్ శాఖామంత్రి శ్రీ నజీర్‌సాబ్. దళిత, వెనుకబడిన మరియు మహిళా వర్గాలకు స్వయం పరిపాలనలో పాల్గొను ఎక్కువ అవకాశాలు పంచాయతి రాజ్ వ్యవస్థ సమకూర్చింది. ఈ క్రొత్త వ్యవస్థను క్రమేణ కర్నాటకలోని సామాజిక మరియు రాజకీయ భూపటాన్నే మార్చేసింది.



శ్రీ నజీర్‌సాబ్

©KTBS Not to be republished

***కార్యాచరణం :*** *మీ ఊరి గ్రామ పంచాయతి నిర్మాణం, కార్య వ్యాప్తి గురించి ఎక్కువ వివరాలు సేకరించండి.*

**అభ్యాసాలు**

**I కింది ప్రశ్నలకు ఒక పదం లేదా వాక్యంలో సమాధానాలివ్వండి.**

1 'తుంగ మూలాన్ని రక్షించండి' ఆందోళన ఎందుకు ప్రారంభమైంది?

2 'అప్పికో' ఉద్యమం అనగానేమి?

3 'సామాజిక అరణ్యం' అనగానేమి?

4 కర్నాటకు చెందిన మొదటి బి. ఎ. ఆనర్స్ పదవీ ధరులు (డిగ్రీ పొందినవారు) ఎవరు?



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**II కింది ప్రశ్నలకు రెండు లేదా మూడు వాక్యాలలో సమాధానాలివ్వండి.**

1 ప్రాచీన చెరువులను మనమెందుకు సంరక్షించాలి?

2 ప్రముఖ పర్యావరణ ఉద్యమాలను పేర్కొనండి?

3 దళిత ఉద్యమం ఎందుకు ప్రారంభమైంది?

4 దళిత ఉద్యమ బీజ మంత్రాలు ఏవి?

5 పంచాయతి రాజ్ వ్యవస్థ ఎందుకు మహత్తర మైంది?

**III చర్చించండి.**

1 మీ ప్రదేశంలో పంచాయతి రాజ్ వ్యవస్థనుండి అయిన సామాజిక, ఆర్థిక మార్పులు.

2 దళిత ఉద్యమాల సాధనలు.

*కార్యాచరణం :*

*పాఠశాలలో గ్రామ పంచాయతి మాదరి సభను ఏర్పరచండి (ఉపాధ్యాయుల సహాయం పొందండి.*

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 7 | కర్నాటక - ఆర్థిక మరియు సామాజిక పరివర్తన |
|---|---|

**పాఠం పరిచయం :**

*ఈ పాఠంలో కర్నాటకలో స్వాతంత్ర్యానంతరపు కాలఘట్టంలో జరిగిన సామాజిక మరియు ఆర్థికాభివృద్ధి యొక్క మూల అంశాలను తెలుసుకునే ప్రయత్నం చేయబడింది.*

*కొన్ని వర్గాలు అభివృద్ధి యొక్క సింహభాగం పొందితే మిగిలినవి వివిధ కారణాల వలన అభివృద్ధికి దూరంగా మిగిలాయి దీని పరిణామమే సామాజిక అసమతూలనం. దీనిని నిర్మూలించడానికి రాజ్యాంగ ఆశయాల చౌకట్టులో ప్రభుత్వం భూసంస్కరణలు, వెనుకబడిన వర్గాల కమిషన్‌ల నియామకాలు మొదలగు కార్యక్రమాలు చేపట్టింది.*

**సామర్థ్యాలు :**

1 *స్వాతంత్ర్యానంతరం కర్నాటకలో జరిగిన సామాజిక మరియు ఆర్థిక క్షేత్రాల సాధనలు తెలుసుకోగలరు.*

2 *భూసంస్కరణ చట్టం యొక్క ఉద్దేశం, పరిణామాలను అర్థం చేసుకోగలరు.*

3 *వెనుకబడిన కమిషన్‌లు చేసిన సేవలను మెచ్చుకోగలరు.*

©KTBS Not to be republished

## 1 భూసంస్కరణలు

భూసాగులోగల సమస్యలను నిర్మూలించడానికి జారీచేసిన విధానాలను భూసంస్కరణలు అంటారు. భూమి మానవుని జీవిత అవిభాజ్య అంగం. అతడు తన బ్రతుకును రూపించుకోవడానికి భూమిని ఆధారపడ్డాడు. అయితే భూమి సముదాయలన్నింటికి (అన్నివర్గాలకు) సమానంగా పంపకం జరుగలేదు. ఈ భూసాగులోగల అసమానతలను నిర్మూలించు దృష్టితో భూసంస్కరణలు చేపట్టడమైంది.

గతంలో భూ యజమానుల పరమైన హక్కులు ఉన్నాయే మినహా కౌలుదారుల పరమైన హక్కులు లేవు. దీనివలన సంపదల క్రోఢీకరణ మరియు పంపకాలలో గణనీయమైన అసమతూలనం ఏర్పడింది. భూ సంస్కరణల ద్వారా సమసమాజాన్ని రూపించు ప్రయత్నాన్ని 1970వ దశాబ్దంలో చూడవచ్చు. రైతులు, దళితుల ఉద్యమాల పరిణామంగా భూపంపకాల ప్రశ్నలు ఉద్భవించాయి. భూహీన కింది వర్గాలకు భూమిని ఇవ్వాలని అనేక పోరాటాలు జరిగాయి. దీని పరిణామంగా భూ సంస్కరణలు ప్రముఖ అంశాలయ్యాయి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**1 జమీన్దారి పద్ధతి నిర్మూలనం :**

భూమిపైన భూ యజమానవర్గ పట్టును పరిమితం చేయడం ఈ విధానం ఉద్దేశం. భూ సంస్కరణలలో ఇది ముఖ్యమైనది. 1955లో భారతదేశ మాజి ఉపరాష్ట్రపతి బి.డి. జత్తిగారి నేతృత్వంలో ఒక సమితి నిర్మించడమైంది. ఈ సమితి భూసంస్కరణలు చేపట్టు నేపథ్యంలో కొన్ని శిఫారసులు చేసింది. ఈ సమితి ప్రతి కుటుంబానికి గరిష్ట ప్రమాణంలలో, అనగా 116 ఎకరాలు మెట్టభూమి, 27 ఎకరాలు మాగాణి భూమి ఉండవచ్చని శిఫారసు చేసింది. ఈ శిఫారసులు ఉన్నత వర్గాల పరంగా ఉండేవి. 1957లో అమల్లోకివచ్చిన ఈ శిఫారసులు గల వ్యవస్థను నిర్ణయాత్మకంగా మార్చడానికి సాధ్యంకాలేదు. 1974 లో భూసంస్కరణల చట్టాలు ఈ పద్ధతిని నిర్మూలించడంలో నిర్ణయాత్మకమయ్యాయి.

*ఒక ఎకరాకు 100 సెంట్లు లేదా 40 గుంటలు*

**2 గుత్తి (కౌలు) పద్ధతిలో సంస్కరణలు :**

భారతదేశ కౌలుదారులు అనేక సమస్యలు ఎదుర్కొనేవారు. అవి - ఎక్కువ ప్రమాణంలో కౌలు, భూసాగులో అభద్రత మరియు సాగుబడిలేని భూహీన కార్మికులు. ఈ సమస్యను నిర్మూలించడానికి 1974 లో ముఖ్యమంత్రి డి. దేవరాజ అరస్ దున్నేవాడికే భూసాగు అను విప్లవాత్మక చట్టాన్ని కర్నాటకలో అమలు చేశారు. భూస్వాములనుండి కౌలుకు చేస్తున్న అనేకమంది భూహీనులు భూయజమానులయ్యారు.

1974నాటి భూ సంస్కరణా (తిద్దుపడి) చట్టంలోని ప్రముఖ అంశాలు

1 అది అన్ని రకాల కౌలును రద్దు చేసింది.

2 తాను దున్నుతున్న భూమిపైన తన హక్కును స్థాపించడానికి అవకాశం కల్పించడమైంది.

3 కౌలులోని భూమి అంతా ప్రభుత్వ స్వాధీనంలో కలిసింది భూమిపైన హక్కును పొందాలని కోరుకునేవారు మరియు పరిహారం పొందవలసినవారు ట్రిబ్యునల్స్ (న్యాయమండళి) ద్వారా అర్జీ వేసుకోవాల్సి వచ్చింది.

4 ట్రిబ్యునల్స్ నిర్ణయం అంతిమం. దాని నిర్ణయాన్ని ఉన్నత న్యాయాలయంలో మాత్రమే ప్రశ్నించవలసి ఉండేది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**3 గరిష్ట సాగుబడి పరిమితి :**

1957 తరువాత జరిగిన ప్రముఖ ప్రయత్నాలు 1970వ దశాబ్దంలో జరిగాయి. ఒక కుటుంబం పొందిఉండగల భూమి గరిష్ట పరిమితిని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్టపరిచింది.

1974లో భూగరిష్ట పరిమితిని కిందివిధంగా నిర్దిష్ట పరచబడింది. నీటి సౌకర్యం లేని శుష్క (మెట్ట) భూమి అయితే దాని పరిమితి ఒక కుటుంబానికి 54 ఎకరాలుండాలి. నీటి సౌకర్యం ఉండి, రెండు లేదా అంతకంటే ఎక్కువ పంటలు పండిస్తున్నచో ప్రతి కుటుంబానికి 10 నుండి 18 ఎకరాలు ఉండవచ్చు. ఒకే పంటగల నీటి పారుదల భూమి అయితే ఒక కుటుంబానికి గరిష్టంగా 27 ఎకరాలు నిర్దిష్ట పరచడమైంది. 1977లో ఇనాం పద్ధతి చట్టం అమల్లోకి వచ్చింది.

ఇనాం పద్ధతి చట్టం గురించి ఎక్కువ వివరాలు సేకరించండి

**4 ఆర్థిక సాగుబడుల నిర్మాణం :**

ఏ దిగుబడితో వ్యవసాయదారులు వ్యవసాయ ఖర్చులు తీసివేసి తనకు, తన కుటుంబం ప్రశాంతంగా ఉండటానికి కావలసిన ఆదాయం పొందగలరో అలాంటి జీవనాధార సాగుబడిని ' ఆర్థిక సాగుబడి' అంటారు. సాగుబడుల క్రోఢీకరణం మరియు గరిష్ట ప్రమాణ పరిమితివలన చాలామంది రైతుల జీవన స్థాయి సంస్కరించబడింది.

**5 సహకార వ్యవసాయాభివృద్ధి :**

రైతులు స్వయం ప్రేరణతో సహకార సంఘాలను స్థాపించుకొని తమ సాగుబడులన్నింటిని సహవాస పర్యవేక్షణకు ఒప్పించి ఒకటిగా కలిసి సాగుబడి చేస్తారు. ఉత్పాదనలు చేతికొచ్చాక భూమిని శాశ్వత అభివృద్ధికి అవసరమైనపెట్టుబడిని తీసిఉంచి, మిగిలిన భాగాన్ని పంచుకొంటారు. దీనిని 'సహకార వ్యవసాయ పద్ధతి' అంటారు.

భూసంస్కరణల వలన భూహీనులకు భూసాగు హక్కు చిన్న ప్రమాణంలో లభించింది. సాగుబడిదారుల హక్కులను కాపాడటమైంది. సహకార వ్యవసాయ పద్ధతి వలన రైతులు కొంతవరకు లాభాలు పొందడానికి సాధ్యమైంది. అయితే సహకార వ్యవసాయ పద్ధతి కూడా నిరీక్షించిన ప్రమాణంలో ప్రజలకు ఒప్పుకోదగిన వ్యవసాయ పద్ధతి కాలేకపోయింది.



Downloaded from https:// www.studiestoday.com


Downloaded from https:// www.studiestoday.com

## 2 వెనుక బడిన వర్గాల కమిషన్‌లు

భారతీయ సామాజిక వ్యవస్థ అసమానతలతో కూడియుంది. శ్రేణీకృత కులవ్యవస్థ వలన అనేక కులాలు వెనుకబడే ఉన్నాయి. ఆంగ్లేయులు భారతదేశానికి వచ్చిన తరువాత క్రొత్త సామాజిక చలనశీలత ప్రారంభమైంది.

ఆంగ్లేయుల పరిపాలనాలో ఎటువంటి కులవర్గాల తారతమ్యంలేకుండా అందరూ ఆంగ్ల భాషను నేర్చుకోవడానికి అర్హులైరి. ఆంగ్ల భాష నేర్చుకున్నవారికి బ్రిటిష్ ప్రభుత్వంలో క్రొత్త అవకాశాలు లభించాయి. బ్రాహ్మణేతరులు విద్యాభ్యాస క్షేత్రానికి వచ్చిన తరువాత వారిలో క్రొత్త హెచ్చరిక ప్రారంభమైంది బహు సంఖ్యాకులైనప్పటికీ తమ వర్గాలకు ప్రభుత్వ ఉద్యోగాలలో సరైన ప్రాతినిధ్యం ఉండేది కాదు. దీని పరిణామంగా మైసూరు సంస్థానంలో బ్రాహ్మణేతరులు సావుకారు చెన్నయ్య, యం. బసవయ్య మొదలగువారి నేతృత్వంలో బ్రాహ్మణేతర ఉద్యమాన్ని పుట్టించారు.

*నాల్వడి కృష్ణరాజ ఒడెయార్ కాలంలో భారతదేశంలోనే మొట్టమొదటిగా వెనుకబడిన వర్గాల కమిషన్‌ను న్యాయమూర్తి లెస్లి. సి. మిల్లర్ అధ్యక్షతన 1918లో నియమించబడింది. ఒక కులంలో ఐదుశాతం లేదా అంతకంటే ఎక్కువ మంది ఇంగ్లీష్‌వారున్నచో అలాంటి వారిని కొనసాగినవారుగా ఈ సమితి అభిప్రాయపడింది. 1921 లో మైసూరు రాష్ట్రంలో ప్రథమ రిజర్వేషన్ (కేటాయింపు) ఆజ్ఞ అమల్లోకి వచ్చింది.*


ఎల్. జి. హావనూరు

1975 లో ముఖ్యమంత్రి డి. దేవరాజ్ అరస్, ఎల్. జి. హావనూరు నేతృత్వంలో మొదటి వెనుకబడిన వర్గాల కమిషన్‌ను నియమించారు. 1975 వ సంవత్సర ఎస్. ఎస్. ఎల్. సి పరీక్షలో ఉత్తీర్ణులైన వివిధ కులాల విద్యార్థుల శాతాన్ని కులాల వెనుకబాటుతనాన్ని గుర్తించడానికి కొలమానంగా తీసుకోబడింది. హావనూరు నివేదిక ఆధారంగా 1977లో ప్రభుత్వ ఆజ్ఞను అమల్లోకి తేవడమైంది. ఇది ఒక విప్లవాత్మక ఆజ్ఞ అయింది. వెనుకబడిన వర్గాలు ఆర్థికంగా, రాజకీయంగా సబలులు కావడానికి ఈ ఆజ్ఞ చాలావరకు కారణమైంది. దీనిని సర్వోన్నత న్యాయాలయంలో ప్రశ్నించడమైంది. ఈ నివేదికలోగల లోపాలను సరిచేయవచ్చు అను నమ్మకాన్ని కర్నాటక ప్రభుత్వం న్యాయాలయానికి ఇచ్చింది. దీని పరిణామంగా 1983లో టి. వెంకట స్వామి కమిషన్ నియమించబడింది. రాజకీయ ఒత్తిడి కారణాల వలన



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

వెంకట స్వామి నివేదికను ప్రభుత్వం ఒప్పుకోలేదు. ముఖ్యమంత్రి రామకృష్ణ హెగ్డే పరిపాలనా అవధిలో న్యాయమూర్తి ఓ.చిన్నప్ప రెడ్డి నేతృత్వంలో ఒక సమితి నిర్మాణమయింది. ఈ నివేదిక శిఫారసులు కూడా రాజకీయ ఒత్తిళ్ళవలన అమల్లోకి రాలేదు.

ఇప్పటి వరకు అమలైన వెనుకబడిన వర్గాలన్నింటికి సంబంధించిన రిజర్వేషన్ ఆజ్ఞలు రాజీసూత్రం ఆజ్ఞాలయ్యాయే తప్ప ఏది కూడా వైజ్ఞానిక నివేదికల శిఫారసులపైన తయారుచేసిన ఆజ్ఞలు కాలేదు.

## అభ్యాసాలు

**I ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. బి.డి.జత్తిగారు భారతదేశ ______________ అయ్యారు.
2. 1974లో కర్నాటక రాష్ట్ర ముఖ్యమంత్రి ______________ .
3. 1975లో నియమించబడిన మొదటి వెనుకబడిన వర్గాల కమిషన్ అధ్యక్షులు ______________ .

**II కింది ప్రశ్నలకు రెండు లేదా మూడు వాక్యాలలో సమాధానాలివ్వండి.**

1 భూ సంస్కరణలు అనగానేమి?

2 ముఖ్యమైన భూసంస్కరణలు ఏవి?

3 ఆర్థిక సాగుబడి అనగానేమి?

4 ఒక కుటుంబం పొంది ఉండగల భూమి గరిష్ట పరిమితిని కర్నాటక ప్రభుత్వం ఎందుకు నిర్దిష్ట పరిచింది?

5 సహకార వ్యవసాయ పద్ధతి అనగానేమి?

6 ఎల్. జి. హావనూరు కమిషన్ వెనుకబాటు తనాన్ని ఎలా గుర్తించింది?

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 8 | మహిళా స్వాతంత్ర్య సమరయోధులు |
| --- | --- |

**పాఠం పరిచయం :**

చరిత్రపరంగా పురుష ప్రధాన సమాజం మహిళాలను కుటుంబ చదరంలో పరిమితం చేసింది అప్పుడప్పుడు సార్వజనిక క్షేత్రంలో ప్రవేశించి, నిర్ణాయక పాత్ర వహించిన మహిళలు తక్కువగా కనబడుతారు. ఉదాహరణకు రాణి అబ్బక్కదేవి ఒక నిదర్శనం ఆధునిక కాలాంతరంలో పశ్చిమ దేశాల నుండి వచ్చిన పరికల్పనలైన సమాజత్వం, స్వాతంత్ర్యం మరియు విశ్వభ్రాతృత్వాలు భారతీయ సమాజానిక భారతీయ ఇంగ్లీష్ విద్యావంత వర్గం ద్వారా ప్రవేశం పొందడమేగాక నూతన సామాజిక స్థాన భ్రంశాలకు కూడా కారణమయ్యాయి స్వాతంత్ర్య పోరాట సందర్భంలో గాంధీజీ నేతృత్వంలో ఇప్పటి వరకు నేపథ్యంలోనున్న అనేక సామాజిక వర్గాలు స్వాతంత్ర్య పోరాటానికి విశేషశక్తిని నింపాయి రైతులు, కార్మికులు, విద్యార్థులు మరియు మహిళలు అత్యంత క్రియాశీలులై స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనడమేగాక, స్వాతంత్ర్యంలో తమకు కూడా భాగం ఉందని చూపించారు. ఈ నేపథ్యంలో కర్నాటక మహిళల పాత్ర అనంతమైనది. తమ మొత్తం జీవితాన్నే దేశ స్వాతంత్ర్యం మరియు ఉన్నతికి అర్పించారు. ఇందులో కొంతమందిని ప్రాతినిధికంగా అభ్యసించడం ద్వారా మహిళలు స్వాతంత్ర్య పోరాట చారిత్రిక కాలాంతరంలో నిర్వహించిన పాత్రను తెలుసుకోవడం మన కర్తవ్యం. వారిలో మంగళూరు సమీపంలోని ఉళ్ళాల రాణి అబ్బక్క దేవి, కమలాదేవి చటోపాధ్యాయ, బళ్ళారి సిద్ధమ్మ, ఉమాబాయి కుందాపుర, కృష్ణబాయి పణబేకర్, జి.ఆర్. భాగీరథమ్మ, సిద్ధమ్మ జోయిస్ మరియు యశోధరమ్మ దాసప్ప మొదలగువారు ముఖ్యులు వారేకాకుండా ఇంకా చాలామంది మహిళలు పాల్గొని అనామకులుగా మిగిలిపోయారు.

**సామర్థ్యాలు :**

1] స్వాతంత్ర్య పోరాటంలో మహిళలు నిర్వహించిన పాత్రలను అవగాహన చేసుకోవడం

2] మహాత్మాగాంధీకి పూర్వం స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న మహిళల గురించి తెలుసుకోవడం.

3] స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర వహించిన మహిళలను స్మరించుకోవడం.

4] స్వాతంత్ర్యానంతరం కర్నాటక అభివృద్ధిలో మహిళల పాత్రను అవగాహన చేసుకోవడం.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు :**

- రాణి అబ్బక్క దేవి
- బళ్ళారి సిద్ధమ్మ
- కమలాదేవి చటోపాధ్యాయ
- యశోధరమ్మ దాసప్ప
- ఉమాబాయి కుందాపుర

## రాణి అబ్బక్క దేవి



రాణి అబ్బక్క దేవి

మహాత్మా గాంధీకి పూర్వం స్వాతంత్ర్య పోరాటంలో కిత్తూరు రాణి చెన్నమ్మ, కెళది చెన్నమ్మ లవరుసలో నిలబడు మరొక మహిళ రాణి అబ్బక్క దేవి వారు చౌట వంశానికి చెందినవారు. వారి పినతండ్రి గారైన తిరుమల రాయలు అబ్బక్కదేవికి యుద్ధ తంత్రకళలలో శిక్షణనిచ్చిన తరువాత ఉళ్ళాల రాణిగా అధికారంలోనికి తెచ్చారు. అబ్బక్క మంగళూరుకు చెందిన 'భంగ' ప్రాంతపు లక్ష్మప్ప అరసు (రాజు)ను వివాహమాడింది. అయితే, వారి వైవాహిక జీవితం చాలాకాలం సాగలేదు అందువలన అబ్బక్క ఉళ్ళాలకు వెనుతిరిగారు పోర్చుగీసువారు అబ్బక్కను కప్పం ఇవ్వమని ఒత్తిడి చేసినప్పుడు ఆమె తిరస్కరించింది దాని పరిణామంగా 1555లో పోర్చుగీసువారు రాణి మీద యుద్ధం ప్రకటించారు. ఆ యుద్ధంలో అబ్బక్క విజయం సాధించింది. తరువాత 1568లో పోర్చుగీసువారి వైస్రాయ్ అయిన "ఆంటోనియో మోరహ్" నేతృత్వంలో ఉళ్ళాలలోనికి ప్రవేశించారు. రాణి అక్కడ నుండి తప్పించుకొని, 200 మంది సైనికులతో పోర్చుగీసు సైన్యం మీద తిరగబడింది జనరల్ "పెక్సెటో" ఆ యుద్ధంలో మరణించాడు. పోర్చుగీసువారి సైనికులు చెరసాలలో బంధించబడ్డారు. కొనసాగిన మరొక యుద్ధంలో పోర్చు గీసువారి అడ్మిరల్ "మాస్కారెన్స్" ఉళ్ళాల సైనికుల చేతిలో హతుడయ్యాడు. రాణి అబ్బక్క పోర్చుగీసువారికి మంగళూరు కోటను వదిలి వెళ్ళిపోవాలని ఒత్తిడిచేసింది. అయితే యుద్ధం ప్రకటిస్తూనే ఉండేవారు. 1570లో బీజాపూర్ సుల్తాన్ మరియు కల్లికోట జామోరిన్‌తో మైత్రి ఒప్పందం చేసుకొంది. జామోరిన్ దొరసేనానాయకుడైన "కుల్పి పూకర్ మార్కకర్" అబ్బక్కదేవి పరంగా యుద్ధ చేసి, మంగళూరు కోటను వశపరచుకుని వావస్సు వచ్చేటప్పుడు పోర్చుగీసువారి చేతిలో హతమార్చబడ్డాడు. అబ్బక్క దేవి భర్తయైన లక్షప్ప రాజు ప్రభుత్వం నుండి పోర్చుగీసువారు అబ్బక్కదేవిని యుద్ధంలో ఓడించి, కారాగారంలో పెట్టారు. ఆమె కారాగారంలోనే మరణించింది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

రాణి అబ్బక్క జ్ఞాపకార్థంగా మంగళూరు సమీపంలోని ఉళ్ళాలలో వీరరాణి అబ్బక్క ఉత్సవం ఆచరిస్తారు. ధైర్యవంతులై సాధన చేసిన మహిళలకు వీరరాణి అబ్బక్క ప్రశస్తి ఇస్తారు అదేవిధంగా 15-1-2003లో రాణి అబ్బక్కగారి ఛాయాచిత్రంగల తపాలా కవర్‌ను భారతీయ తపాలా శాఖ విడుదల చేసింది.

**బళ్ళారి సిద్ధమ్మ (1903- 1981)**

ఈమె ఇప్పటి హావేరి జిల్లాలోని దుండసి గ్రామ సంప్రదాయ కుటుంబంలో 1903లో జన్మించింది. తండ్రి, 'కొట్టిగే బసటప్ప' వృత్తిపరంగా వ్యాపారస్థుడైనప్పటికీ స్వాతంత్ర్యోద్యమం గురించి ఉత్సాహం పొందియుండిరి. తండ్రి సిద్ధమ్మకు అప్పటి దినపత్రికలు మరియు మేగజైన్లు తెప్పించి ఇవ్వడం వలన జాతీయవాద విచారధారలను చదివి తెలుసుకునేవారు. స్వాతంత్ర్య పోరాటగారులైన బళ్ళారి మురుగప్పను వివాహమాడినప్పటికీ, ఆమె స్వాతంత్ర్య పోరాటంలో పూర్తి ప్రమాణంలో పాల్గొనడానికి కారణమయింది. 1930 దశాబ్దంలో పాత మైసూరు సంస్థానంలో స్వాతంత్ర్య పోరాటం తీవ్రగతిలో జరుగుతుండేది. అప్పుడు ఎస్. నిజలింగప్ప, టి. సిద్ధలింగయ్య, సర్దార్ వీరణ్ణ గౌడ మొదలగు స్వాతంత్ర్య పోరాటగారులు అగ్రస్థానంలో ఉండిరి. బళ్ళారి సిద్ధమ్మ 1938లో జరిగిన శివపురం కాంగ్రెస్ సమావేశంలో దస్తగిరి అయింది ఒక నెల కాలం కారాగృహ శిక్ష అనుభవించింది. సంస్థానంలో 13-04-1938న పతాకావిష్కరణ కార్యక్రమం నెరవేర్చిన మొదటి మహిళగా కీర్తికెక్కారు. సంస్థానంలోని పత్రికలు సిద్ధమ్మగారి స్వాతంత్ర్య పోరాటం గురించిన బద్ధతను మెచ్చుకొని, ప్రశంసించాయి. కారాగృహం నుండి విడుదల అయిన తరువాత సిద్ధమ్మ పూర్తి ప్రమాణంలో పాల్గొనింది దావణగెరె తాలూకాలోని అనగోడు మరియు మాయకొండ అటవీ ప్రదేశాలలో ఈతచెట్లు నరుకు ఉద్యమంలో పాల్గొని, 29-9-1939 నుండి 08-09-1940 వరకు జైలు శిక్ష అనుభవించింది తరువాత 1942 నాటి క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనింది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ మైసూరు సంస్థానం భారత దేశ కూటమిలో చేరకుండా నిర్ణయం ప్రకటించినందున 1947లో అరమనె (రాజభవనం) సత్యాగ్రహం లేదా మైసూరు చలో సత్యాగ్రహం ప్రారంభమయింది ఈ ఉద్యమంలో బళ్ళారి సిద్ధమ్మ పాల్గొనింది. ఈ పోరాటం తరువాత మైసూరు రాజ్యం భారతదేశ కూటమిలో కలపబడింది. దీనితోపాటు 1947 అక్టోబర్‌లో నూతన ప్రభుత్వం కె.సి.రెడ్డిగారి నేతృత్వంలో ఉనికిలోనికి వచ్చింది. స్వాతంత్ర్యానంతరం దావణగెరె తాలూకా శాసనసభ్యురాలిగా సేవచేసింది. గ్రామీణ పేద మహిళల ఆరోగ్యం కాపాడటానికి మాతృ మందిరాన్ని స్థాపించివారికి క్రొత్త వెలుగు అయ్యారు. ఆమె సేవా కార్యానికి రాష్ట్ర ప్రభుత్వం తామ్రపత్రం ఇచ్చి గౌరవించింది. ఈవిధంగా బళ్ళారి సిద్ధమ్మ మైసూరు స్వాతంత్ర్య పోరాటంలో క్రియాశీలకంగా పాల్గొని, మహిళల గౌరవాన్ని పెంచింది.

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## కమలాదేవి చటోపాధ్యాయ (1903- 1983)


కమలాదేవి చటోపాధ్యాయ

కమలాదేవి చటోపాధ్యాయగారు 03-04-1903న మంగళూరులోని సంపన్న కుటుంబంలో జన్మించింది తండ్రి ధారేశ్వర అనంతరాయలు, తల్లి గిరిజాబాయి బ్రిటిష్ వలస పాలిత వ్యవస్థలో ఉన్నత అధికారి. కమలాదేవి క్యాథోలిక్ కాన్వెంట్ మరియు సెయింట్ మేరీస్ పాఠశాలలో విద్య అభ్యసించారు. ఆమెకు 14 వ ఏట వివాహమయింది కొద్దికాలంలోనే వితంతువు అయింది ఉద్యోగంలోనున్న తండ్రికి మద్రాసుకు బదిలీ అయినప్పుడు మద్రాసులో విద్య కొనసాగించారు తరువాత ఆంగ్లేయులు ప్రసిద్ధ లండన్ స్కూల్ అఫ్ ఎకనామిక్స్‌లో డిగ్రీపొంది, భారతదేశానికి వాపస్సువచ్చి సమాజసంస్కరణలో పనిచేసింది. ఆ సందర్భంలో కవి, సాహితి. రంగకళాకారుడైన హరీంద్రనాథ్ చటోపాధ్యాయగారితో పరిచయం ఏర్పడింది తరువాత వారితో పునర్వివాహమై కమలాదేవి చటోపాధ్యాయగా అయ్యారు.

కమలాదేవి దేశ రాజకీయంలో గుర్తింపు పొందిన కర్నాటకకు చెందిన బహుముఖ ప్రతిభగల. మహిళ. ఆమె మహాత్మా గాంధీ మరియు సరోజినీ నాయుడు గార్లకు ప్రభావితురాలై సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొనింది. కర్నాటక అంతటా ప్రయాణించి యువతను స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనునట్లు ప్రేరేపించింది. 1929లో అలహాబాద్ నగరంలో జాతీయ జెండా పట్టుకొని ఘోషణలను కూస్తూ ఊరేగింపుకు బయలు దేరి ఆంగ్లేయుల దౌర్జన్యాలను ఖండించింది. లాహోర్ కాంగ్రెస్ సమావేశం నిర్ణయించినట్లుగా మహాత్మాగాంధి 12-03-1930న తన 78 మంది అనుచరులతో సబరమతి ఆశ్రమం నుండి ఉప్పు సత్యాగ్రహం ప్రారంభించారు. మే 5న దండికి చేరి మే 6న ఉప్పు తయారు చేయడం ద్వారా ఆంగ్లేయులు ఉప్పు చట్టాలను వ్యతిరేకించారు. ఆసమయంలో దేశ ప్రజలు ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొనడానికి పిలుపునిచ్చారు. కమలాదేవి మహాత్మాగాంధీని కలిసి మహిళలు ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొనడానికి అనుమతి పొందింది. కమలాదేవి మరియు అవంతిబాయి గోఖలేగారు మొదటి గుంపు మహిళలై ఉప్పు చట్ట వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్నారు.

"మహాత్మాగాంధి ఉప్పును కొనండి దాని వెల ఆరు నెలల శిక్ష" అని చెప్తూ ఉప్పును అమ్మి దస్తగిరియై యరవాడ జైలులో శిక్ష అనుభవించారు శిక్ష అనుభవించి జైలునుండి విడుదలైన తరువాత కూడా బాంబెలోని గబాకాపురంలో స్వదేశి వస్తువులను అమ్మినారు. దేశ స్థాయిలో కాంగ్రెస్ సేవాదళంలోని మహిళల జట్టుకు బాధ్యత వహించుకొని దేశమంతటా ప్రయాణించి మహిళా స్వయం సేవకులను

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఐక్యపరచారు. బాంబె మరియు బోరివిలలో మహిళా స్వయం సేవక శిక్షణా శిబిరాలు తెరువబడ్డాయి సేవాదళంలోని ఈ సంఘటిత కార్యాచరణాల వలన బ్రిటిష్ ప్రభుత్వం సేవాదళాన్ని రద్దు చేసి, కమలాదేవిని దస్తగిరిచేసి ఆర్థర్ రోడ్డు జైలులో పెట్టింది అక్కడ మీరా బెహన్‌తో పరిచయం ఏర్పడింది తరువాత వేలూరు జైలుకు మార్చబడింది.

కాంగ్రెస్ పక్షంలో చాలా అంతర్గత వర్గాలుండేవి సిద్ధాంత పరంగా సమాజ వాదంలో ప్రభావితుడైన నెహ్రూ రామ మనోహర్ లోహియా, ఆచార్య నరేంద్ర దేవ్ మొదలగువారు కాంగ్రెస్ పక్షంలోనే కాంగ్రెస్ సోషియలిస్ట్ పక్షం అను అంతర్గతవర్గాన్ని స్థాపించారు కమలాదేవి చటోపాధ్యాయ 1934లో ఈ పక్షం సభ్యత్వం పొందింది. సమాజవాద తత్వాల ప్రచారంకొరకు కర్నాటకలో అనేక సమస్యలకులోనైంది. కమలాదేవి స్వాతంత్ర్య పోరాటగార్తె మాత్రమేగాక సంఘ సంస్కర్త, స్త్రీవాద చింతనాకార్తె, సాహితి మరియు చలనచిత్ర నటి కూడా అయ్యారు ఆమె వివిధ రంగాలలో చేసిన సేవకొరకు 1955లో పద్మభూషణ 1062లో వత్‌ముల్ ఫౌండేషన్ ప్రశస్తి, 1966లో రామన్ మెగసే అంతర్జాతీయ ప్రశస్తి, శాంతి భారత దెసిటి కోత్తం ప్రశస్తి, కేంద్ర అకాడమి ప్రశస్తి మరియు 1987లో పద్మ విభూషణ ప్రశస్తినిచ్చి గౌరవించడమైంది ఇలాంటి బహుముఖ ప్రతిభాశాలిమైన కమలాదేవి చటోపాధ్యాయ కర్నాటక గర్వించ దగ్గ మహిళ. ఆమె 1988లో మరణించింది.

### యశోధరమ్మ దాసప్ప (1905 - 1980)

యశోధరమ్మ 28-05-1905న బెంగళూరులో జన్మించింది. తండ్రి రామయ్య, తల్లి రేవమ్మ సంస్కరణా మనోభావ వ్యక్తిత్వం కలిగియుండిరి. బెంగళూరులో ప్రారంభ విద్య ముగించి, తరువాత మద్రాస్‌లోని క్వీన్ మేరి కళాశాలలో ప్రవేశం పొంది. ఇంటర్ మీడియట్ విద్య ముగించారు బెంగళూరుకు వాపస్సు వచ్చాక రావ్ సాహెబ్ చెన్నయ్యగారి తృతీయ పుత్రుడు దాసప్పతో 1926లో వివాహమై వైవాహిక జీవనంలో కాలు మోపారు, దాసప్ప మరియు యశోధరమ్మ దాసప్ప సమాజ సేవకులు మహాత్మాగాంధి ప్రభావాలకులోనై, జాతీయ కాంగ్రెస్‌లో క్రియాశీలక కార్యకర్తలైనారు వార్ధ సేవాగ్రామంలో కొంతకాలం సేవచేసి, దంపతులిద్దరు వాపస్సు వచ్చారు. మైసూరు సంస్థాన స్వాతంత్ర్య పోరాటంటో నిరంతరం పాల్గొని స్వాతంత్ర్యానంతరం మైసూరు భారతదేశ కూటమిలో చేరడానికి సాక్షులయ్యారు.

మైసూరు న్యాయవిధేయక సభకు జరిగిన ఎన్నికలలో ఆమె భర్త హెచ్.సి.దాసప్ప ప్రజాసంయుక్త పక్షం అభ్యర్థి అయినప్పటికీ యశోధరమ్మ కాంగ్రెస్ సభ్యురాలిగానే ఉండిపోయింది. సమాజ సేవకియై పనిచేస్తున్న యశోధరమ్మ స్వాతంత్ర్య పోరాటంలో భాగమైన 1938 నాటి శివపురం పతాక సత్యాగ్రహంలో



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

పాల్గొనింది. 1942నాటి క్విట్ ఇండియా ఉద్యమంలో యశోధరమ్మ దాసప్ప గారి ఇల్లు స్వాతంత్ర్య పోరాటానికి పూరకమైన భూగత కార్యాచరణాల కేంద్రంగా ఉండేది ఉద్యమం గురించిన లేఖనలను గోప్యంగా ముద్రించి 'జ్వాలె' పత్రికలో ప్రకటించింది.

మైసూరు సంస్థానంలో ప్రజా ప్రభుత్వ స్థాపనకొరకు 1947లో జరిగిన మైసూరు చలో ఉద్యమంలో యశోధరమ్మ దాసప్ప ప్రజలను కలపడంలో సహాయ పడింది మైసూరు అరమనె (రాజభవనం) ముందు ఆందోళనలు, సమ్మెలు జరిగాయి ఆ ఉద్యమ తీవ్రతను అర్థం చేసుకున్న మహారాజు అధికారాన్ని ప్రజలకు హస్తాంతరం చేశారు స్వాతంత్ర్య సంస్థానంలో శాసన సభ్యురాలిగా లోకసభ సభ్యురాలిగా ఎస్. నిజలింగప్ప మంత్రి మండళిలో కుటుంబ సంక్షేమ మంత్రిగా అపారమైన సేవ చేసిన, ఈ బహుముఖ వ్యక్తిత్వంగల యశోధరమ్మ దాసప్ప క్యాన్సర్ వ్యాధివలన 1980లో మరణించింది.

**ఉమాబాయి కుందాపుర (1892 - 1992)**


ఉమాబాయి కుందాపుర

ఉమాబాయి కుందాపుర కర్నాటకలోని దక్షిణ కన్నడ జిల్లాలోగల కుందాపురలో 1892లో జన్మించారు. తండ్రి గూలికెరె కృష్ణరాయలు, తల్లి తుంగాబాయి. తమ్మ 13వ ఏట స్వాతంత్ర్య పోరాటంలో గుర్తింపుపొందిన సంజీవ్ రావ్‌ను వివాహమాడారు . భర్త ప్రోత్సాహంతో 1921 తరువాతి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనింది. ఖాది మార్గాలుగా కాంగ్రెస్ కార్యాచరణాల బాధ్యతా కార్యాన్ని చేపట్టారు. దురదృష్టవశాత్తు 1923లో భర్తను పోగొట్టుకున్న తరువాత హుబ్బళ్ళిలో స్థిరపడ్డారు.

ఆమె తిలక్, మహాత్మాగాంధి మరియు హర్డేకర్ గార్ల జాతీయతా ఆలోచనలవలన ప్రభావితురాలై మరాఠి భాషలో స్వదేశి వ్రతం అను నాటకం రాసి, స్వదేశి తత్వ మహత్వాన్ని చాటి చెప్పారు. ముంబైలో సారస్వత సాహిత్య సమాజం మరియు భగినీ మండళి అలాగే తిలక్ పాఠశాల బాధ్యతను వహించుకున్నారు. అని స్త్రీలలో స్వదేశి, ఖాది ప్రచారం, జాతీయ విద్య గురించి చైతన్యం కల్గించాయి. తిలక్ కాలంలో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. మహాత్మాగాంధి నేతృత్వంలోని పోరాటంలో కూడా పాల్గొన్నారు 1923లో ఎన్.ఎస్.హర్డేకర్ స్థాపించిన సేవాదళ మహిళా జట్టుకు నాయకత్వం వహించి, 1924 నాటి బెళగావి కాంగ్రెస్ సమావేశంలో ప్రముఖ పాత్ర వహించారు ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారు దానివలన నాలుగు నెలలవాటు హిండలగ మరియు యరవాడ జైళ్ళలో బంధించబడ్డారు. జైలునుండి విడుదల పొందిన తరువాత అంకోల, శిరసి, సిద్ధాపుర

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

మొదలగు చోట్ల సత్యాగ్రహాలలో పాల్గొని శిక్ష అనుభవించారు. ఉమాబాయి కుందాపుర చాలామంది నిరాశ్రిత మహిళలకు ఆశ్రయదాతలయ్యారు. అనారోగ్య కారణం వలన 1942 నాటి క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనకపోయినప్పటికే ఆ ఉద్యమంలో పాల్గొన్న భూగత కార్యకర్తలకు ఆశ్రయం ఇవ్వడం ద్వారా ఉద్యమానికి మద్ధతునిచ్చారు మహాత్మాగాంధీ సలహా ప్రకారం కస్తూర్బా నిధి బాధ్యతను వహించుకొని సమాజ సంస్కరణ కార్యాన్ని కొనసాగించారు. ఇలాంటి నిస్వార్థ వ్యక్తిత్వంగల భారత దేశ స్వాతంత్ర్య పోరాటానికి తమ్మను సమగ్రంగా సమర్పించుకున్న ఉమాబాయి కుందాపురగారు 1992లో మరణించారు.

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలనం సరైన పదాలతో పూరించండి.**

1. రాణి అబ్బక్క దేవి జ్ఞాపకార్థం ఉళ్ళాలలో ____________ ఆచరిస్తున్నారు.
2. బళ్ళారి సిద్ధమ్మ ____________ లో జన్మించింది.
3. 1938లో యశోధరమ్మ ____________ లో పాల్గొనింది.
4. యశోధరమ్మ ____________ మంత్రి అయ్యారు.
5. స్వదేశి వ్రత నాటకాన్ని రాసిన వారు ____________.

**II. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, సమాధానాలివ్వండి.**

1. ఉళ్ళాల రక్షణలో పోర్చుగీసువారికి వ్యతిరేకంగా రాణి అబ్బక్క దేవి గారి పోరాటాన్ని వివరించండి.
2. "బహుముఖ ప్రతిభాశాలి అయిన కమలాదేవి చటోపాధ్యాయగారు కర్నాటకకు గర్వ కారణం" సమర్థించండి.
3. స్వాతంత్ర్య పోరాటంలో ఉమాదేవి కుందాపుర చేసిన సేవలను పట్టీ చేయండి.

**III. కార్యాచరణాలు**

1. స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర వహించిన మహిళల జీవన చరిత్రలను చదవండి.
2. స్వాతంత్ర్యానంతరం కర్నాటక అభివృద్ధిలో మహిళల పాత్ర గురించి చర్చాపోటి ఏర్పరచండి.

☆ ☆ ☆

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 9 | కర్నాటక ఏకీకరణం - సరిహద్దు వివాదాలు |
|---|---|

## పాఠం పరిచయం

*కన్నడనాడుకు సుమారు రెండు వేలసంవత్సరాల కంటే ఎక్కువ చరిత్ర ఉంది. కన్నడిగులు చరిత్రపరంగా వేర్వేరు రాజకీయ వ్యవస్థలలో జీవించినవారు. విజయనగర సామ్రాజ్య పతనానంతరం కన్నడ భాషకుల ప్రదేశాలు మరాఠి పేష్వాలు, పాలేగార్లు, ఆంగ్లేయులు, సుల్తానులు, నవాబులు మొదలైన వారి పరిపాలనలో సుమారు 20 కంటే ఎక్కువ పరిపాలనలలో పంచుకోబడ్డాయి. దీనివలన కన్నడిగులు కన్నడ నేలలోనే పరుల మనోభావనలను అనుభవిస్తుండేవారు. ఆంగ్లేయులు శిస్తు వసూలు అనూకూలానికి మాత్రమే ప్రదేశాలను విభజించారే తప్ప, బాష, సంస్కృతులను పరిగణించలేదు. ఈ పాఠంలో కర్నాటక ఏకీకరణ ఉద్యమ దశలను పరిచయం చేయడమైంది. ఏకీకరణం సృష్టించిన సరిహద్దు వివాదాలను నిరూపించడమైంది.*

### సామర్థ్యాలు

1 *కర్నాటక ఏకీకరణ నేపథ్యం, ఉద్యమం యొక్క ప్రముఖ దశలను తెలుసుకోగలరు.*

2 *ఏకీకరణ ఉద్యమాన్ని రూపించిన మహనీయుల గురించి తెలుసుకొంటారు.*

3 *1956 తరువాత పుట్టుకొచ్చిన సరిహద్దు వివాదాలను అర్థం చేసుకొని, పరిష్కారాలు సూచించగలరు.*

## 1 ఏకీకరణానికి చారిత్రక నేపథ్యం

'కవిరాజ మార్గం' కృతిలో కన్నడనాడు కావేరి నుండి గోదావరివరకు ఉండేదని వర్ణించబడింది. అనేక కన్నడ రాజవంశాలు ఈ భాగాలను పాలించాయి. అయితే, విజయనగర సామ్రాజ్య పతనానంతరం కన్నడ ప్రదేశాలు రాజకీయ స్థిత్యంతరాలకు లోనైనాయి. రాజకీయంగా పైచేయి సాధించిన శక్తులు కన్నడ మరియు కన్నడిగులకు ఆక్షేపణంగా ఉండేవి. టిప్పు సుల్తాన్ మరణానంతరం ఆంగ్లేయులు కన్నడ భాషమాట్లాడు ప్రదేశాలను వేర్వేరు భాషలు మాట్లాడు నేపథ్యంలో రాజకీయ శక్తుల ఆధీనానికి మార్చారు. కన్నడిగులు మరాఠ నిజామ్ మొదలగువారి ఆధీనంలో పరులమనే భావనతో జీవించు అనివార్యత ఎదుర్కొన్నారు. ఇలాంటి ప్రతికూల సన్నివేశాలనుండి బయటికొచ్చి కన్నడిగులు ఒక రాజ్య (రాష్ట్రం) కట్టుకొని ఒక పాలనలో ఉండటానికి పోరాటాలు చేశారు. దీనినే '**ఏకీకరణోద్యమం**' అని పిలువబడింది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఏకీకరణ ప్రారంభ అడుగు పెట్టిన వారు ముంబై కర్నాటక ప్రదేశంలోని ప్రజలు. రా.హ. దేశపాండె అధ్యక్షతన 1890లో ప్రారంభమైన 'కర్నాటక విద్యావర్ధక సంఘం' ఏకీకరణ కల్పనకు సాంస్థిక రూపాన్నిచ్చింది. వెంకటరంగో కట్టి లాంటి మహనీయులు ఏకీకరణ ప్రారంభ దశలో తమ సేవ చేశారు.

| |
|---|
| ***కార్యాచరణం:*** *ముంబై కర్నాటక ప్రదేశంలో కన్నడ పాఠశాలలు ప్రారంభించడానికి శ్రమించిన డిప్యూటీ చెన్న బసప్పగారి గురించి వివరాలు సేకరించండి.* |

కన్నడ సాహిత్య పరిషత్తు బెంగళూరులో 1915లో స్థాపించబడింది. అది కన్నడ భాష మరియు సాహిత్యపు సర్వతోముఖాభివృద్ధికి మరియు కర్నాటక ఏకీకరణానికి ప్రోత్సాహం మొదలగు లక్షణాలు కలిగియుండేది. కర్నాటక ఏకీకరణ సభను ధారవాడలో 1916లో ప్రారంభించబడింది. ఈ సంస్థలు కర్నాటక ఏకీకరణ ఉద్యమాలను కొనసాగించాయి.

1924లో జరిగిన బెల్గాం కాంగ్రెస్ సమావేశంలో హుయిలగోళ నారాయణరావ్‌గారు 'ఉద్భవించనీ మన అందమైన కన్నడనాడు' అను స్వాగత గీతాన్ని పాడటం ద్వారా ఏకీకరణ ఉద్యమానికి విద్యుత్ సంచలనాన్ని తెచ్చి పెట్టారు. కాంగ్రెస్ సమ్మేళనానికి అధ్యక్షులైన గాంధీజీ ఏకీకరణానికి తమ మద్దతు నిచ్చారు. ఏకీకరణ ఉద్యమం స్వాతంత్ర్య ఉద్యమానికి పూరకంగా వృద్ధిచెందింది.

| |
|---|
| ***కార్యాచరణం:*** *ఏకీకరణానికి శ్రమించిన సాహితీపరుల (కవులు)పేర్ల పట్టీ చేయండి. బి.యం. శ్రీ గారి గురించి ఎక్కువ వివరాలు సేకరించండి.* |

## 2 ఏకీకరణోద్యమంలో పత్రికోద్యమం మరియు సాహిత్య పాత్ర

విశ్వకర్నాటక, నవకర్నాటక, వాగ్భూషణ, జయ కర్నాటక, సంయుక్త కర్నాటక మొదలగు దినపత్రికలు, వారపత్రికలు, ఏకీకరణ ఉద్యమానికి ప్రేరణనిచ్చాయి. ఈ పత్రికలు వివిధ భాగాలనుండి ప్రకటించబడేవి. వాటితోపాటు సాహిత్య గ్రంథాలు ఏకీకరణకు స్ఫూర్తినింపాయి.


©KTBS Not to be republished




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

కర్ణాటకకు చెందిన నాడు నుడి సంస్కృతుల సంవర్ధన కొరకు శ్రమించినపెద్దలు - ఆలూరు వెంకటరాయలు, కర్ణాటకలోని అప్పటి దుస్థితిని చూసి వారు ఈవిధంగా వ్యాఖ్యానించారు. "ఛీ కర్ణాటక ఎక్కడుంది?............నాల్గు వైపుల సాగి పంచబడిన కర్ణాటకను పోల్చి అఖండంగా చేసేదెవరు? అంత అభిమానం ఉందా అని?"


ఆలూరు వెంకట రాయలు


హుయిల గోళ నారాయణ రావ్


కువెంపు

©KTBS Not to be republished

కన్నడనాడు నుడుల వైభవాన్ని కన్నడికులకు తెల్పడమే వెంకటరాయల ఉద్దేశం. దానికొరకు 'కర్ణాటక గత వైభవం' అను పుస్తకం రాసి తమ ఖర్చుతో ప్రకటించారు. ఇది అత్యంత స్ఫూర్తిదాయక పుస్తకమై ఉండేది. హైదరాబాద్‌లోని కన్నడిగులు వారికి సన్మానం చేసి (1941) 'కర్ణాటక కుల పురోహితుడు' బిరుదును అర్పించారు. ముంబై-కర్ణాటకలో కన్నడిగులలో జాగృతి కల్గడానికి శాంత కవుల పాత్ర పెద్దది. సాహిత్య సమ్మేళనం ఖర్చు కొరకు, "బేడలు కన్నడ దాసయ్య బందిహ, నీడిరమ్మా తడమాడదలే" అను దాసయ్యగా పాడి డబ్బు సేకరించారు. కువెంపు 'జయహే కర్ణాటక మాతె' "మెట్టువ నెల అదే కర్ణాటక" మొదలగునవి లక్షలాది కన్నడిగుల హృదయం తట్టింది. హుయిలగోళ నారాయణ రావ్ గారి 'ఉద్భవించనీ మన అందమైన కన్నడ నాడు' (ఉదయవాగలి నమ్మ చెలువ కన్నడ నాడు) అను నాడగీతం అత్యంత జనప్రియమైంది. కన్నడ మొదటి 'జాతీయ కవి' మంజేశ్వర గోవింద పై కర్ణాటకలో కాసరగోడు విలీనంకావాలని చివరివరకు పోరాడినారు. ఇంకా చాలామంది కవులు, ప్రకాషకులు కన్నడిగులలో తీవ్ర అభిమానం కల్గించారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## 3 స్వాతంత్ర్యోత్తర ఏకీకరణోద్యమం

అర్ధ శతాబ్ధం కంటే ఎక్కువ కాలావధి యొక్క ఏకీకరణ దేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత మూడు దశలలో కల సాకారమైంది.

### 1 మొదటి దశ (1947-48)

1947కు ముందు మనదేశంలో రెండు రకాల రాజ్యాలుండేవి. బ్రిటిష్ భారతీయ ప్రాంతాలు మరియు రాజరిక (సంస్థానిక) 562 రాజ్యాలు. రాజ్యాంగ సభ భారతదేశాన్ని భాషలవారిగా, ప్రాంతాలవారిగా రూపించింది. భారతదేశాన్ని నాలుగు రకాల పరిపాలనా కేంద్రాలుగా విభజించింది. అవి ఎ బి సి మరియు డి కేంద్రాలు. వాటి ప్రకారం కర్నాటక ఇరవై పరిపాలనా కేంద్రాలను ఐదు కేంద్రాలుగా పునర్విభజన జరిగింది. ఈ ఐదు కేంద్రాలు - ముంబై, మద్రాసు, మైసూరు, హైదరాబాద్ మరియు కొడగు ఈ ఐదు కర్నాటక ఏకీకరణ దృష్టిలో మొదటి దశ అయింది.

### 2 రెండవ దశ (1953)

1951-52లో లోకసభకు ప్రథమ సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఎన్నికల తరువాత భయంకరమైన ఉద్యమ మనోభావపు 'అఖండ కర్నాటక రాజ్య నిర్మాణ పరిషత్' అను పక్షం ఉదయించింది (1952). ఈ పక్షం ఏకీకరణంకొరకు సత్యాగ్రహం జరిపి సుమారు 5000 మంది బంధించబడి జైలుపాలయ్యారు. అప్పటి ముఖ్యమంత్రి కెంగల్ హనుమంతయ్య ఏకీకరణానికి మద్ధతునిచ్చారు.

*1952లో పొట్టి శ్రీరాములు అను ఆంధ్రప్రదేశ్ ప్రముఖులు ఆంధ్ర ప్రాంతాన్ని నిర్మించడానికి ఒత్తిడి చేసి ఉపవాసం చేపట్టి 58 రోజుల తరువాత మరణించారు. ఆంధ్రాలో తీవ్రమైన గలాటాలు జరిగాయి. శ్రీరాములు మరణించాక ప్రధానమంత్రి నెహ్రూ ఆంధ్ర రాష్ట్రాన్ని నిర్మించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ప్రకటించాడు. దాని ప్రకారం ఆంధ్రప్రదేశ్ నిర్మాణమైంది. (1953)*

ఆంధ్రప్రదేశ్ నిర్మాణమయ్యాక బళ్ళారి జిల్లాలోని ఏడు తాలూకాలను మైసూరు ప్రాంతంలో చేర్చడమైంది. ఇది ఏకీకరణం యొక్క రెండవ దశ.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

### 3 చివరి దశ (1956)

ఆంధ్రప్రదేశ్ నిర్మాణమయిన తరువాత భాషా ప్రాతిపదికన భారతదేశ పునర్విభజన అవసరం తీవ్రం చెందింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల పునర్విభజన గురించి నివేదిక ఇవ్వడానికి రాష్ట్ర పునర్విభజన కమిషన్‌ను (ఎస్ ఆర్ సి) నియమించింది. ఎస్ ఫజల్ ఆలి దానికి అధ్యక్షులయ్యారు. (అందువలన దానిని ఫజల్ ఆలి కమిషన్ అంటారు) కమిషన్ 1955లో నివేదిక సమర్పించింది. దాని ప్రకారం భారతీయ రాష్ట్రాల పునర్విభజన భాష మరియు పరిపాలనా అనుకూల దృష్టితో జరిగింది. అప్పటి పక్షాలన్నీ కమిషన్ నివేదికను అనుమతించాయి. కాసరగోడును కేరళ రాష్ట్రంలో కలపడం, బళ్ళారి జిల్లా గురించి చేసిన సలహాలను కన్నడిగులు ఏకకంఠంతో ప్రతిఘటించారు. మైసూరు విధాన సభ బళ్ళారిని మైసూరు నుండి ప్రత్యేకించకూడదని, నూతన రాష్ట్రానికి మైసూరు రాష్ట్రం అని పేరు పెట్టాలని తీర్మానానికొచ్చింది. (ఫజల్ ఆలి కమిషన్ బళ్ళారి జిల్లాలోని చాలా భాగాలను ఆంధ్ర ప్రదేశ్‌లో కలపడానికి శిఫారసు చేసింది).

కేంద్ర ప్రభుత్వం బళ్ళారిని గురించి మైసూరు విధాన సభ తీర్మానించిన అభిప్రాయాలను అంగీకరించింది. ఏకీకరణం చెందిన కర్నాటక 01.11.1956న 'విశాల మైసూరు రాష్ట్రం' అను పేరుతో నామకరణం చెందింది.ఏకీకరణ చెందిన మైసూరు రాష్ట్రంలో ఈ క్రింది జిల్లాలతో కూడియుండేది.

| | |
|---|---|
| 1 పాత మైసూరు ప్రాంతంలోని తొమ్మిది జిల్లాలు : | మైసూరు, మండ్య, బెంగళూరు, కోలార్, హాసన, తుమకూరు, చిక్కమగళూరు, శివమొగ్గ మరియు చిత్రదుర్గం. |
| 2 బొంబాయి ప్రాంతం నుండి : | బెళగావి, ధారవాడ, విజయపురం (బీజాపూర్) మరియు ఉత్తర కన్నడ. |
| 3 హైదరాబాద్ ప్రాంతం నుండి : | గుల్బర్గా (కలబురగి), రాయచూరు మరియు బీదర్ |
| 4 మద్రాస్ ప్రాంతం నుండి : | దక్షిణ కన్నడ జిల్లా, కొళ్ళేగాల (తాలూకా), బళ్ళారి (బళ్ళారి 1953లో ఆంధ్రప్రదేశ్ అవతరించినప్పుడు కలుపబడింది.) |
| 5 రాష్ట్రం : | కొడగు |


**(1956లో 19 జిల్లాలుండేవి. నేడు మొత్తం 30 జిల్లాలున్నాయి)**

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




©KTBS Not to be republished

భూపటం 5.1 కర్ణాటక ఏకీకరణం

తరువాత 1956లో అవతరించిన మైసూరు రాష్ట్రానికి ఎస్. నిజలింగప్ప ప్రథమ ముఖ్యమంత్రి అయ్యారు. 1973 నవంబర్ 1 న అప్పటి ముఖ్యమంత్రి డి.దేవరాజ అరస్ విశాలమైసూరు రాష్ట్రానికి 'కర్నాటక' అని నామకరణం చేశారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



కెంగల్ హనుమంతయ్య
ముఖ్యమంత్రి



ఎస్. నిజలింగప్ప
మైసూరు రాష్ట్ర ప్రథమ
ముఖ్యమంత్రి



దేవరాజ అరస్
ముఖ్యమంత్రి

©KTBS Not to be republished

## 4 సరిహద్దు వివాదాలు

జాతీయ దృష్టికోనంలో భాషా ప్రాతిపదికన ప్రాంతాల నిర్మాణాన్ని పరిగణించినందున సరిహద్దు భాగంలోని కొన్ని ప్రదేశాల కన్నడిగులు అన్యాయానికి లోనైనారు. భాషాపరంగా చేర్చడం వలన అక్కడి పరిస్థితిలో వారు అల్ప సంఖ్యాకులైనారు. దీనివలన నేటికీ కర్నాటక ప్రభుత్వం మరియు కన్నడ పోరాటగారులు ఈ ప్రదేశాలను కర్నాటకలో మళ్ళీ పొందు (చేర్చు) ఆశాభావంతో పోరాటాలు చేస్తున్నారు. ముఖ్యంగా మహారాష్ట్ర, కేరళ, ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడు జతలో నిరంతరం సంఘర్షణలు జరుగుతున్నాయి. అయితే ఈ విషయాలను పరిష్కరించు అధికారం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంది.

| |
|---|
| ***కార్యాచరణం :*** *కన్నడాభిమానాన్ని కల్గించు పద్యాలు సేకరించండి.* |

### 1 కర్నాటక, మహారాష్ట్ర, కేరళల మధ్య సరిహద్దు వివాదం

కర్నాటక, మహారాష్ట్ర మరియు కేరళల సరిహద్దు సమస్యను పరిష్కరించడానికి 1965లో సరిహద్దు కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు నివృత్త న్యాయమూర్తి అయిన మహాజన్‌గారి ఏక సభ్య కమిషన్ నిర్మాణం చేసింది. ఈ కమిషన్ వివాదాలకులోనైన మూడు రాష్ట్రాలలో విస్తారమైన సమీక్ష జరిపి మహారాష్ట్రలోని అక్కలకోట, జత్త, కేరళలోని కాసరగోడులను మైసూరు రాష్ట్రంలో నిప్పాణి, ఖానాపూర్, హల్యాళలను మహారాష్ట్రలో కలపాలని కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

అదిక ప్రదేశం నిరీక్షిస్తున్న మహారాష్ట్ర తక్కువ ప్రదేశం పొందవలసివచ్చినందున ఈ నివేదిక గురించి. అసమాధానం వెలిబుచ్చుతూ వచ్చింది. ఈ సరిహద్దు సమస్య పరిష్కారం కాకుండానే కేంద్ర ప్రభుత్వం ముందు అలాగే ఉండి పోయింది.

## అభ్యాసాలు

**I కింది ప్రశ్నలకు ఒక పదం లేదా వాక్యంలో సమాధానమివ్వండి.**

1 కర్నాటక విద్యావర్ధక సంఘం మొదటి అధ్యక్షుడు ఎవరు?
2 'కర్నాటక కుల పురోహితుడు' అని ఎవరిని అంటారు?
3 కర్నాటక ఏకీకరణానికి సేవ చేసిన రెండు సంస్థలను పేర్కొనండి.
4 అవతరించనీ మన అందమైన కన్నడ నాడు, (ఉదయవాగలి నమ్మ చెలువ కన్నడ నాడు) అను గీతాన్ని ఎవరు రాశారు?
5 విశాల మైసూరు రాష్ట్రం ఎప్పుడు ఉనికిలోనికి వచ్చింది?
6 కర్నాటక అని ఎవరు? ఎప్పుడు నామకరణం చేశారు?

**II కింది ప్రశ్నలను గుంపులో చర్చించి, సమాధానాలివ్వండి.**

1 కర్నాటక ఏకీకరణకు ప్రేరణనిచ్చిన కవులు ఎవరు? మరియు వారి కవితలు ఏవి.
2 రాష్ట్ర పునర్విభజన కమిషన్ అధ్యక్షుడు మరియు సభ్యులు ఎవరు ?

***కార్యాచరణాలు :***

1 అందమైన కర్నాటక భూపటం గీచి, జిల్లా కేంద్రాలను గుర్తించండి.
2 *ఏకీకృత కర్నాటక (1956) సరిహద్దులను భారతదేశ భూపటంలోగుర్తించండి.*
3 *'ఉదయవాగలి నమ్మ చెలువ కన్నడ నాడు' (అవతరించనీ మన అందమైన కన్నడనాడు) మరియు గోవింద పైగారి 'కన్నడిగరతాయి' (కన్నడిగుల తల్లి) పాటలు గుంపుగా పాడండి.*

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



| పాఠం 10 | మన రక్షణా దళాలు |
|---|---|

**పాఠం పరిచయం**

ఈ పాఠంలో మన రక్షణాదళాల కార్యాలు, విభాగాలు, తర్ఫీదు కేంద్రాలు, అత్యాధునిక శస్త్రాస్త్రాలు, కేంద్ర కార్యాలయాలు మొదలగునవి తెలియజేయబడినవి. వాటితోపాటు అదనపు రక్షణా దళాలు, సహాయ సైన్యదళాలు, పౌర రక్షణా దళాలను గూర్చి వివరించడమైనది. ఈ పాఠంలో వివరించడమైంది.

**సామర్థ్యాలు**

1] మన రక్షణా దళాలను గురించి తెలుసుకోవడం.

2] భూ సైన్యం, నౌకాదళం, వాయు సైన్యం గురించి తెలుసుకోవడం.

3] రక్షణా దళాల సామర్థ్యాలు తెలుసుకోవడం.

4] అదనపు రక్షణా దళాల సేవలను గురించి గర్వపడడం.

5] సహాయ సేవాదళాల స్వయం సేవలను అభినందించడం.

©KTBS Not to be republished

**రక్షణా దళాలు**

దేశాన్ని విదేశీయుల ఆక్రమణ నుండి రక్షించడం రాష్ట్రపు మొదటి కర్తవ్యం. ఈ కార్యాన్ని రక్షణా దళాలకు వహించడమైనది. అందువలన రక్షణా దళాల పాత్ర చాలా మహత్తరమైనది. భారతదేశం క్రమశిక్షణ, సామర్థ్యం కల్గిన మరియు బలిష్టమైన రక్షణా దళాలను పొందివున్నది. స్వాతంత్ర్యం తరువాత దేశ సమగ్రత సవాళ్ళను సమర్థవంతంగా ఎదుర్కొన్నాం. (ఉదా చైనా మరియు పాకిస్తాన్ దాడులు) మనసైనిక దళాలు మాతృభూమి కోసం అన్ని త్యాగాలకు సిద్ధం అని కార్గిల్ యుద్ధంలో ప్రదర్శించాం

- భారత దేశం 15,200 కి.మీ. భూసరిహద్దు ప్రదేశం కలిగివుంది. 7516.5 కి.మీ. తీర ప్రాంతం కలిగివుంది.
- దేశ రక్షణా వ్యవస్థకు 40 శాతం ఆర్థిక సంపదను మీసలు చేయుచున్నారు.

**రక్షణా దళాల బాధ్యతలు**

- దేశ సరిహద్దు ప్రాంతాల రక్షణ



Downloaded from https:// www.studiestoday.com


Downloaded from https:// www.studiestoday.com

- దేశ సమగ్రతను కాపాడుట.
- నల్ల బజారు వ్యాపారం మరియు చట్ట వ్యతిరేక కార్య కలాపాలను నిషేధించడం.

భారతదేశ రాష్ట్రపతికి మన రక్షణా దళాల సర్వోన్నత అధికారం ఇవ్వడమైనది. రక్షణా వ్యవస్థలో మూడు విభాగాలు కలవు, భూసేన, నౌకాదళం మరియు వాయుదళం. రక్షణాదళాలు స్వాతంత్ర్యోత్సవం మరియు గణతంత్ర్యోత్సవ పెరేడ్‌లలో పాల్గొని, తమ సైన్య సామర్థ్యాలను ప్రదర్శిస్తాయి.

| |
|---|
| రక్షణా దళాలలో తమ సామర్థ్యాలను ప్రదర్శించడానికి తర్ఫీదు కేంద్రాలున్నాయి. వాటిలో ముఖ్యమైనవి జాతీయ రక్షణా కాలేజ్, న్యూఢిల్లీ, రక్షణా సేనా సిబ్బంది తర్ఫీదు కేంద్రం, ఉదకమండలం; భారతీయ మిలటరీ అకాడమి, డెహరాడూన్ మరియు జాతీయ రక్షణా అకాడమి, - ఖడక్‌వాస్లా; పూనా. |

## భారతీయ భూసైన్యం



భూసైన్యం చిహ్నం

భారతదేశ భూసైన్యం ప్రపంచంలో రెండవ అతి పెద్దది. భూసైన్యం. సైనికదళం, అశ్వదళం, పిరంగిదళం, ఒంటెదళం మరియు యుద్ధ ట్యాంకర్లను కల్గివుంది.

| |
|---|
| భూసైన్యంలో మొత్తం 11,00,000 మంది సైనికులున్నారు. మరియు 9,60,000 మంది అదనపు బలగం కలిగివుంది. |

భూసైన్యదళం ముఖ్య అధికారిని **'జనరల్'** అని పిలుస్తారు. వీరు సైన్య నియంత్రణ, తర్ఫీదు కార్యాచరణం మరియు పరిపాలనా వ్యవస్థను న్యూఢిల్లీలోగల భూసైన్య ప్రధాన కార్యాలయం నుండి నిర్వహిస్తారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

దేశ సరిహద్దు ప్రాంతాల రక్షణే కాకుండా ప్రకృతి విపత్తులైన భూకంపాలు, వరదలు, కరువు పీడిత ప్రదేశాలలో, భూకుసిత ప్రదేశాలలో మరియు సుడిగాలుల సందర్భాలలో మానవీయ సహాయ కార్యాలను నిర్వహిస్తాయి. భూసైన్యం సాంకేతికంగా అభివృద్ధి చెందడమే కాకుండా ఇంటిలిజెన్స్ వ్యవస్థకూడా పొందినది.

## భారతీయ నౌకాదళం



నౌకాదళం చిహ్నం

తీర ప్రాంతాలను మరియు ద్వీపాలను రక్షించుటకు నౌకాదళం అవసరం ఉంది భారతదేశ నౌకాదళం ప్రపంచలోని అరవ అతిపెద్ద నౌకాదళం. దీని ముఖ్యాధికారిని **అడ్మిరల్** అని పిలుస్తారు. నౌకాదళ ముఖ్య కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది.

నౌకాదళం ఆధునిక మాదరి క్షిపణి నౌకలు, జలాంతర్గాలు కల్గిఉంది. వాటిలో **ఐ.ఎన్.ఎస్ విభూతి** మరియు **ఐ.ఎన్.ఎస్ గోదావరి** ముఖ్యమైనది. **ఐ.ఎన్.ఎస్ విరాట్** మరియు **ఐ.ఎన్.ఎస్ విక్రమాదిత్యలాంటి** విమాన వాహకాలను కలిగిన నౌకలు సుస్థిరంగావున్నాయి. కర్నాటకలోని కార్వార్‌లో 'సీబర్డ్' ఓడరేవు స్థాపించబడినది.

## భారతీయ వాయుసేన



వాయుసేన చిహ్నం


యుద్ధ విమానం



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

భారతీయ వాయుదళం ప్రపంచంలో ఐదవ పెద్దది. దీని ముఖ్యాధికారి **ఏర్‌చీఫ్ మార్షల్**, దీని కేంద్ర కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది. సుపరిపాలన కోసం వాయుదళాన్ని ఐదు కమాండోలుగా విభజించారు.

బెంగళూరు, హైదరాబాద్ మరియు దిండగల్ (తమిళనాడు) వాయుదళాలకు శిక్షణ ఇచ్చే ముఖ్య కేంద్రాలు. వాయుదళం నూతన సాంకేతిక జ్ఞానంతో కూడి, అనేక కొత్త యుద్ధ విమానాలు శస్త్రసన్నద్ధ మై వున్నాయి.

*మన వాయుదళం జాగ్వార్ లాంటి ఆధునిక యుద్ధ విమానాలు కలిగిఉంది. మొత్తం 1,00,000 మంది సైనికులు 1330 యుద్ధ విమానాలు కలిగిఉంది. బలిష్ఠమైన వాయుదళం వుండటం మనకు సంతోషకరమైనగర్వించదగ్గ విషయం.*

**అదనపు రక్షణా దళాలు**

రక్షణ దళాలే కాకుండా అత్యవసర పరిస్థితులలో సహాయపడు అదనపు భద్రతా దళాలు విధులను నిర్వహిస్తున్నాయి.

- **సరిహద్దు భద్రతాదళం (Border Security Force):** భారతదేశ సరిహద్దు ప్రాంతాలను రక్షించడం సరిహద్దు భద్రతాదళం యొక్క ముఖ్య కార్యం. కార్గిల్ యుద్ధంలో భద్రతాదళం ఎత్తైన పర్వతాలలో సైన్యంతో జతకూడి పోరాడింది. "ప్రాణం పోయే వరకు పోరాటం" (Duty Until Death) అనేది వీరి ధ్యేయ వాక్యం.



**సరిహద్దు భద్రతాదళం**



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

- **సరిహద్దు మార్గాల నిర్వాహక దళం (Border Roads Organisation):** సరిహద్దు ప్రాంతాలలో మూతపడిన మార్గాలను తెరిచి, సైనిక కార్యాచరణాలకు వెంటనే సహాయాన్ని అందిస్తాయి. రహదారుల నిర్మాణం, వంతెన నిర్మాణం మరియు అంతరకాలువ నిర్మాణాలను ఈ నిర్వాహక దళం నిర్వహిస్తుంది.
- **తీర ప్రాంత పహరా దళం (Coast Guards):** ఇదొక అదనపు మిలిటరి దళం దీని ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది. తీర ప్రాంతాలను రక్షించడం దీని బాధ్యత, సుడిగాలి, తుఫాన్, సునామి మొదలగు ప్రకృతి విపత్తుల సందర్భాలలో రక్షణా విధులను చేపడుతుంది. నల్ల బజార్ వ్యాపారం దొంగ రవాణా మొదలగు అక్రమ చొరబాట్లను అరికట్టడం దీని ముఖ్య కార్యం.



**తీర ప్రాంత పహరా దళం**

*తీరప్రాంత ప్రహరా దళం 84 అత్యాధునిక పడవలు 45 విమానాలు మరియు హెలిక్యాప్టర్లు కల్గి ఉంది. 5440 సైనికులు తీర ప్రాంతాలలో ప్రహరాలో వున్నారు.*

- **కేంద్ర పారిశ్రామిక భద్రతాదళం:** మనది ప్రపంచంలో అతి పెద్ద పారిశ్రామిక భద్రతాదళం 1,28,000సైనికులు ఇందులో ఉన్నారు. మన దేశంలో వుండు సుమారు 300 కంటే ఎక్కువ ప్రభుత్వ, ప్రైవేటు పారిశ్రామిక సంస్థలకు మరియు ప్రయోగాలయాలకు, విమాన నిలయాలు, ఓడరేవులు, రైల్వే నిలయాలు, చారిత్రక సంరక్షిత స్మారక భవనాలకు, అణుకేంద్రాలు మొదలగు వాటికి రక్షణ కల్పిస్తాయి.



©KTBS Not to be republished

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

### సహాయ సైనిక దళం

దేశమంతటా యువకులలో దేశ ప్రేమ, దేశ సేవ పెంచడానికి పాఠశాలలలో, కళాశాలలలో అనేక కార్యాలను చేపడుతారు. ఇందులో ఎన్. సి. సి. (N.C.C) ప్రముఖదళం.

- **ఎన్. సి. సి. నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (National Cadet Corps)**: సామూహిక జీవన ప్రాధాన్యత, నాయకత్వం మొదలగు గుణాలను పెంచుతుంది. ఎన్.సి.సి. తర్ఫీదు పొందినవారికిసైన్యంలో చేరడానికి విశేష ప్రాధాన్యత నిస్తారు. ఉన్నత విద్యాభ్యాసానికి దీనినుండి రిజర్వేషన్ ఉంటుంది. పాఠశాలలు, కళాశాలలలో యువతీ యువకులు ఎన్. సి. సి. లో చేరవచ్చున. దేశ రక్షణ బాధ్యత దీని ముఖ్య లక్ష్యం. క్రమశిక్షణ, ఐక్యమత్యం పెంపొందించడమే ఎన్.సి.సి. ధ్యేయం వాక్యం.




**ఎన్.సి.సి. కేడెట్‌లు**

*2012లో భారత దేశం 610 జిల్లాలలోగల 8770 పాఠశాలలలో, 5521 కళాశాలలలో ఎన్. సి. సి. స్థావరాలు గలవు. మొత్తం 13,00,000 ఎన్.సి.సి. కేడెట్‌లు ఉన్నారు.*

- **గృహ రక్షణాదళం (Home Guards)** : గృహ రక్షణా దళం పోలీస్ దళానికి సహాయ దళంగా పనిచేస్తుంది. గృహ రక్షణా దళం కార్యాలు దేశ ఆంతరిక భద్రత కల్పించుటకు సహాయపడును. అత్యవసరపరిస్థితి, ప్రకృతి విపత్తుల సందర్భాలలో సహాయ పడుతుంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

- **సివిల్ పోలీస్ దళాలు** : పోలీస్ దళాలు రాష్ట్ర మరియు కేంద్ర స్థాయిలలోవున్నాయి. రాష్ట్ర పోలీస్ దళాలు రాష్ట్రస్థాయిలోను, కేంద్ర పోలీస్ దళాలు కేంద్రస్థాయిలోను పనిచేస్తాయి. కేంద్ర ప్రభుత్వం తనదైన పోలీస్ దళాలను స్థాపించుకొంది.

***జాతీయ రక్షణాదళం:*** *భారతీయ రక్షణాదళం ముఖ్య(గణ్య) వ్యక్తులకు రక్షణ కల్పిస్తుంది. దేశ ఆంతరిక భద్రతకు, భయోత్పాదన నిర్మూలానికి పనిచేస్తుంది. దీనికి బాంబ్ నిష్క్రియ దళం సహాయ దళమైనది.*

- **భారతీయ రెడ్‌క్రాస్ సంస్థ (Indian Red CrossSociety)**: రెడ్ క్రాస్ సంస్థ భారత దేశంలో 700 జిల్లాలలో తన శాఖలను కలిగి, కార్యాలను నిర్వర్తిస్తున్నది. భారతదేశ రాష్ట్రపతి దీని అధ్యక్షులు. రెడ్‌క్రాన్ సంస్థ ధ్యేయం మానవీయత మరియు స్వయంసేవ.




**రెడ్‌క్రాస్ చిహ్నం**

**గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి**

1 రక్షణా దళాల సర్వోన్నత అధికారం ఎవరికిచ్చారు?

2 రక్షణా దళాల విభాగాలేవి?

3 భూసైనిక దళం ముఖ్య అధికారిని ఏమని పిలుస్తారు?

4 భూసైనిక దళ ముఖ్య కార్యాలయం ఎక్కడున్నది?

5 నౌకాదళ ముఖ్య అధికారిని ఏమని పిలుస్తారు?

6 ఎన్. సి. సి. ధ్యేయ వాక్యం ఏది

7 భూసైనిక దళం ముఖ్య కార్యాలేవి?

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

8 సరిహద్దు రహదారుల సంఘటనా కార్యాలేవి?

9 రెడ్‌క్రాస్ సంస్థయొక్క ధ్యేయం ఏది?

10 రక్షణా దళాలలో సేవ చేయడానికి మీరు ఇష్టపడతారా? కారణం ఇవ్వండి.

**చర్చించండి**

మనం ఎందుకు రక్షణా దళంలో సేవ చేయాలి?

**కార్యాచరణాలు**

1 మీ ప్రాంతంలోని సైనికులను కలిసి, మీ పాఠశాలకు ఆహ్వానించండి.

2 రక్షణా దళాల వివిధ చిహ్నాలను సేకరించండి.

3 మీ దగ్గరలో గల పాఠశాల, కళాశాలలలోని ఎన్.సి.సి. సంస్థలను సందర్శించండి.

**మీకు తెలిసుండనీ :**

*__భూసైన్య ఉన్నతాధికారులు__ : జనరల్, లెఫ్టినెంట్ జనరల్, మేజర్ జనరల్, బ్రిగేడియర్, కర్నల్, లెఫ్టినెంట్ కర్నల్, మేజర్, క్యాప్టన్ మరియు లెఫ్టినెంట్, నౌకాదళం మరియు వాయుసేన దళంలో కూడా ఉన్నత సైన్యాధికారుల ర్యాంకులున్నాయి.*

☆ ☆ ☆

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 11 | రాజ్యాంగం సవరణ |
| --- | --- |

**పాఠం పరిచయం**

భారతదేశ రాజ్యాంగాన్ని తిద్దుపడి చేయు విధానాల గురించి వివరణ ఇవ్వబడింది

**సామర్థ్యాలు**

1] భారతదేశ రాజ్యాంగ స్వరూపాన్ని తెలుసుకోవడం

2] భారతదేశ రాజ్యాంగ తిద్దుపడి చేయు విధానాలను తెలుసుకోవడం

3] సరళమెజారిటి ద్వారా తిద్దుపడి (సవరణ) చేయు విధ్యాన్ని అర్థం చేసుకివదం

4] విశేష మెజారిటి తిద్దుపడి (సవరణ) చేయు విధానాన్ని అర్థం చేసుకోవడం

5] విశేష మెజారిటి ద్వారా అర్థం రాష్ట్రాలు ఒప్పందంలో (సవరణ) చేయు విధానం గురించి తెలుసుకోవడం.

©KTBS Not to be republished

రాజ్యాంగం వ్యాయాంగ స్థిరత ఒక అవశ్యక లక్షణమైననూ నిరంతరంగా జరుగు సామాజిక మాప్పు మరియు పరిస్థితికి పొందుకొనుటకు రాజ్యాంగానికి తిద్దుపడి (సవరణ) అవశ్యకత వుంది.

**రాజ్యాంగ స్వరూపం**

(తిద్దుపడుల) సవరణ ఆధారంపై రాజ్యాంగాల స్వరూపాన్ని నిర్ధారించవచ్చును (తిద్దుపడి) సవరణ విధానం సులభంగా వుంటే అలాంటి రాజ్యాంగాన్ని సరళ రాజ్యాంగమని సవరణ విధానం క్లిష్టంగావుంటే అలాంటి రాజ్యాంగానికి కఠిణ రాజ్యాంగం అని విభజించవచ్చు భారతదేశ రాజ్యాంగం సరళ మరియు కఠిణంరెండు అంశాలను కల్గియున్నది.

**రాజ్యాంగం సరవణ విధానాలు**

మన రాజ్యాంగాన్ని మూడు విధానాల ద్వారా సవరణ చేయువచ్చును అవి ఏవనగా

1. సరళ మెజారిటి సవరణ విధానం


2. విశేష మెజారిటి సవరణ విధానం

3. విశేష మెజారిటి తో కనీసం అర్థమంత రాష్ట్రాలు ఒప్పందం పొంది సవరణ చేయు విధానంపై తెలిపిన సవరణ విధానాలు వివరణ కిందిలావుంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




రాజ్యాంగం సవరణ

©KTBS Not to be republished

## సరళ మెజారిటి సవరణ విధానం

రాజ్యాంగం యొక్క కొన్ని భాగాలను సంసత్‌లోని లోకసభ మరియు రాజ్యసభ రెండు సభలు సాధారణ శాసనాంగ ప్రక్రియ యొక్క సరళ మెజారిటి (పార్లమెంటు సభ్యులలో అర్థానికంటే ఎక్కువ సభ్యుల ఒప్పకోవడం) ద్వారా సవరణ చేయవచ్చు ఉదా భారతీయ పౌరసత్వ అర్హతలు.

## విశేం మెజారిటి సవరణ విధానం

రాజ్యాంగపు కొన్ని భాగాలను పార్లమెంట్ విశేష మెజారిటి ద్వారా సవరణ చేయవచ్చును విశేష మెజారిటి అనగా సంసత్ సభ్యులలో మూడులో రెండు భాగాలంత సభ్యులు ఒప్పును సూచించి రాజ్యాంగానికి సవరణ చేయవచ్చును ఉదా ;- ప్రాథమిక హక్కులు రాష్ట్ర నిర్దేశక సూత్రాలు మరియు ఇతర అంశాలు

## విశేష మెజారిటితో కనిష్ఠ అర్థంఅంత రాష్ట్రాలు ఒప్పును పొంది సవరణ చేయు విధానం

సంసత్ విశేష భాగాలను సవరణ చేయవచ్చును ఇది పై చెప్పిన రెండు విధానాల కంటే కఠిణమైన విధానం. ఈ విధానం ద్వారా రాష్ట్రకుల ఎన్నికలు కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారం వంచడం మరియు ఇతర అంశాలను సవరణ చేయవచ్చును.

ఇలా మూడు సవరణల విధానాల ద్వారా భారతదేశపు రాజ్యాంగానికి అవసర మార్పులను చేయవచ్చును మార్పుచెందిన సమాజం మరియు సన్ని వేశానికి తగినట్లు సరైన మార్పులను తేవడానికి రాజ్యాంగం అవకాశాన్ని కల్పించడమైంది



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

సెప్టెంబర్ 2016 వరకు మన రాజ్యాంగాన్ని 101 సార్లు సవరణ చెయబడింది.

**గుంపులలో చర్చించండి.**

1. రాజ్యాంగ సవరణ అనగా నేమి?
2. భారతదేశ రాజ్యాంగ సవరణ విధానాలు ఏమి?
3. సరళ మెజారిటి సవరణ విధానం అనగా నేమి?
4. విశేష మెజారిటి సవరణ విధానాన్ని తెలపండి.
5. భారతదేశ రాజ్యాంగాన్ని సవరణ చేయు మూడవ విధానాన్ని వివరించండి.

**చర్చించండి**

1. రాజ్యాంగానికి సవరణ ఎందుకు అవసరం అను విషయం గురించి చర్చించండి.

☆ ☆ ☆

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



| పాఠం 12 | ఆస్ట్రేలియా-అత్యంత సమతలమైన భూఖండం |
|---|---|

**పాఠం పరిచయం:**

*ఈ పాఠంలో ఆస్ట్రేలియా ఖండం యొక్క ఉనికి, సన్నివేశాలు, నైసర్గిక విభాగాలు నదులవ్యవస్థ, శీతోష్ణస్థితి, సహజ వృక్షజాలం వ్యవసాయం, పశుపోషణ, ఖనిజాలు, పరిశ్రమలు, జనాభాపెరుగుదల, పంపకం మరియు జనసాంద్రత గురించి పరిచయం చేయడమైంది.*

**సామర్థ్యాలు:**

1 *ప్రపంచంలో ఆస్ట్రేలియా ఖండం ఉనికి మరియు సన్నివేశాలను గురించి తెలుసుకోగలరు.*

2 *ఆస్ట్రేలియాలోని భౌగోళిక లక్షణాలు, నదులవ్యవస్థ, శీతోష్ణస్థితి మరియు వృక్షజాలం గురించి తెలుసుకోగలరు.*

3 *ఈ ఖండంలోని వ్యవసాయం మరియు పశుపోషణ గురించి తెలుసుకోగలరు.*

4 *వివిధ ఖనిజాలు మరియు పరిశ్రమల గురించి పరిచయం చేసుకోగలరు.*

5 *జనాభా పెరుగుదల పరిమాణం, పంపకం, సాంద్రత గురించి తెలుసుకోగలరు.*

©KTBS Not to be republished

## 1 ఉనికి, వైశాల్యం మరియు భౌగోళిక లక్షణాలు


**ఉనికి:** ఆస్ట్రేలియా ఖండం సంపూర్ణంగా దక్షిణ మరియు తూర్పుగోళార్ధంలో వుంది. ఇది $10^0 45^1$ దక్షిణం నుండి $43^0 39^1$ దక్షిణ అక్షాంశం వరకు మరియు $113^0$ 9 తూర్పు రేఖాంశాల మధ్య విస్తరించింది. మకర రేఖ సుమారు ఈ ఖండం మధ్య భాగం సాగిపోయింది.

**వైశాల్యం** : వైశాల్యం మరియు జనాభా రెండింటిలోను ఆస్ట్రేలియా ప్రపంచంలోనే చాలా చిన్న ఖండం. టాస్మేనియా ద్వీపంతో కలిపి ఇతర మొత్తం వైశాల్యం 76.82 లక్షల చ.కి.మీ అమెరికా సంయుక్త రాష్ట్రాలకంటే చిన్నది మరియు భారతదేశం కంటే రెండింతల పెద్దది. ప్రపంచంలో ఏడవ ఖండమైన ఇది దక్షిణాన 3.940 కి.మీ పొడవు మరియు తూర్పు పశ్చిమంగానుండి 4.350 కి.మీ. వెడల్పు ఉంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




ఆస్ట్రేలియా (రాజకీయం)

©KTBS Not to be republished

*ఆస్ట్రేలియా అనుపదం దక్షణం అను అర్థానిచ్చు 'ఆస్ట్రల్' (ల్యాటిన్) అనుదానినుండి వినియోగంలోనికి వచ్చింది.*

*మధ్య మరియు దక్షిణ పసిఫిక్ మహా సముద్రంలో గల సుమారు 10,000 ద్వీప సమూహాలను 'ఓసీనియా' అంటారు. ఇందులో ఆస్ట్రేలియా ఖండం ముఖ్యమైనది.*

**భౌగోళిక లక్షణాలు:** అస్ట్రేలియా హిందూ మహాసముద్రం మరియు పసిఫిక్ మహా సముద్రం మధ్యగల ద్వీపఖండం. ఈ ఖండం వాయువ్యంలో తైమర్, ఆరాఫుర సముద్రాలు, ఈశాన్యంలో టొరెస్ జలసంధి మరియు అగ్నేయంలో తాస్మన్ సముద్రాలున్నాయి.




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## 2 నైసర్గిక విభాగాలు మరియు నదుల వ్యవస్థ

**నైసర్గిక విభాగాలు:** ఆస్ట్రేలియా మొత్తం వైశాల్యంలో సుమారు 94 శాతం సముద్రమట్టాని కంటే 600 మీ.కంటే తగ్గులో సమతలంగావున్నది. అందువలన దానిని అత్యంత సమతలమైన భూఖండం అని పిలుస్తారు. అత్యధిక ప్రదేశం ఎడారులతో ఆవరించి వుండడం వలన దీనిని "ఎడారి భూఖండం" అనికూడా పిలుస్తారు.




ఆస్ట్రేలియా (భౌగోళికం)

Not to be republished ©KTBS

ఆస్ట్రేలియా మూలతః గోండ్వాన్ భూరాశియొక్క ఒకభాగమైయుండి, అత్యంత పురాతనమైనది. దీనిని భూస్వరూపం ఆధారంగా మూడు నైసర్గిక విభాగాలుగా విభజించడవైనది.

1 తూర్పు ఎత్తైన ప్రదేశాలు 2 మధ్య తగ్గు మైదానాలు

3 పశ్చిమ పీఠభూములు

*పది హేడవ శతాబ్దంలో ఐరోపాకు చెందిన జేమ్స్‌కుక్ కనిపెట్టిన ఆస్ట్రేలియాను నూతన భూఖండం అని అంటారు.*



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

1 **తూర్పు ఎత్తైన ప్రదేశాలు** : ఇది ఖండం తూర్పు భాగంలో వుండి, ఉత్తరాన యార్క్ భూశిరం నుండి దక్షిణంలో టాస్మేనియా బాస్ జలసంధి వరకు విస్తరించింది. సుమారు తూర్పు తీరప్రాంతానికి ఆనుకొనివున్న ఈ పర్వత శ్రేణులు తూర్పు తగ్గుముఖం పశ్చిమాన ఏటవాలుతో కూడిఉంది. వెనుక తూర్పు తీర ప్రాంతం నుండి ప్రవేశించువారికి దుర్గంగా వుండటం వలన ఈ ప్రాంతానికి 'గ్రేట్ డివైడింగ్ సరళి' అని అంటారు. ఈ సరళి న్యూసౌత్‌వేల్స్‌లో చాలా ఎత్తుగానుండి ఇరుకైన ఏటవాలుతో ఉంది. వీటిని "ఆస్ట్రేలియా ఆల్ప్స్" మరియు "న్యూ ఇంగ్లాండ్ సరళి" అనిపిలుస్తారు. ఎత్తైన శిఖరాలు చలికాలంలో హిమపాతంతో కూడి వుంటాయి. ఈ భాగం కోసియుస్కో (2230 మీ.) ఈ ఖండంలో అతి ఎత్తైన శిఖరం.

*ఆస్ట్రేలియా తూర్పు తీరం అవతల దక్షిణోత్తరంగా "గ్రేట్ బ్యారియర్ రీఫ్" అను దిబ్బలు (2000 కి.మీ) వ్యాపించాయి.*

2 **మధ్య తగ్గుమైదానాలు** : ఉత్తరాన కార్పెంటేరియా ఖాతంనుండి దక్షిణాన ముర్రె బయలు ప్రదేశము వరకు ఈ తగ్గు మైదానాలు వ్యాపించివున్నాయి. తూర్పునుండి పశ్చిమ దిక్కుకు ఏటవాలుగా వుంది. ఆంతరిక జలవ్యవస్థ కలిగివున్నది. దీని మధ్యభాగంలో గల ఐర్ సరోవరం వైపుకు నదులు ప్రవహిస్తాయి. ప్రపంచంలో ప్రసిద్ధమైన "ఆర్టీసియన్ నీటి బావులు" ఇక్కడ ఉన్నాయి.





**ఆర్టీసియన్ బావులు**



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఈతగ్గు మైదానాలను మూడు భాగాలుగా విభజించడమైంది :

1 ముర్రె డార్లింగ్ మైదానం

2 ఐర్ సరోవర మైదానం

3 కా ర్పెంటేరియా మైదానం



ముర్రె నది



డార్లింగ్ నది

మర్రె మరియు డార్లింగ్ నదీ మైదానాలు ఉత్తరాన ఐర్ సరోవరంనుండి వేరుచేయబడ్డాయి. నదుల నీటి సరఫరాతో ఇదొక ఆస్ట్రేలియాలోని సమృద్ధ వ్యవసాయ భాగం అయింది. దీనివలన ఉత్తరాన ఐర్ సరోవర మైదానం విశాలంగా పళ్ళెం ఆకారంలో (సాసర్) వుంది. ఇక్కడ కొన్ని ఉప్పునీటి సరోవరాలున్నాయి, ఈ ప్రదేశం సౌడు భూమితో కూడినది మరియు తక్కువ జనభాతో కూడినది, ఫ్లిండర్స్ మరియు మిచిల్ నదులు ప్రవహించు మైదానాలు సమతలమైనవి. ఇది ఐర్ నదీమైదానం నుండి బర్క్లీపీఠభూమిని వేరుచేస్తుంది.

3 **పశ్చిమ పీఠభూములు** : ఇవి కార్పెంటేరియా ఖాతం నుండి ఆన్స్లో, పర్త్ మరియు ఆల్బేనియా వరకు విస్తరించిన ఆస్ట్రేలియాలో గల ఎత్తు, తగ్గు పీఠభూములు, గ్రేట్ స్యాండి డెసర్ట్ గిబ్సన మరియు విక్టోరియా ఎడారిభూములు భారతదేశంలోని దఖ్ఖన్ పీఠభూములంత పురాతనమైనవి. ఇక్కడ అపారమైన ఇసుక దిబ్బలున్నాయి. అక్కడక్కడ ప్రత్యేకమైన శిలలు, కొండలు, గుట్టలున్నాయి. వాటిలో ఖండం కేంద్రభాగంలో గల మ్యాక్ డొనెల్ మరియు మస్గ్రేవ్ సరళులు ఎత్తైనవి.


**నదుల వ్యవస్థ** - చాలా వేడి మరియు పొడివాతావరణం వలన చాలాభాగం ఎడారి ప్రాంతంగా మారింది. దీని కారణంగా నదుల వ్యవస్థ తక్కువగా వుండి, అందులోను చిన్నవి మరియు అకాలిక నదులు ఉన్నాయి. సముద్రంలో చేరు నదుల కంటే సరోవరాలలో చేరు అంతర నదులు ఎక్కువ అధికమైన నదులు తూర్పు ఎత్తైన ప్రదేశంలో పుట్టి, తూర్పు దిక్కుకు ప్రవహిస్తాయి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




*ఆస్ట్రేలియా నదులు*

©KTBS Not to be republished


ముర్రె ఆస్ట్రేలియాలోని చాలా మఖ్యమైన నది. ఇది న్యూసౌత్‌వేల్స్ నుండి ఆగ్నేయంలోగల కోసియుస్కో శిఖరం దగ్గర ఉద్భయించి తూర్పు మరియు నైఋతి దిక్కులో ప్రవహించి (2,590 కి.మీ) ఎన్‌కౌంటర్ ఖాతంలో చేరుతుంది. సంవత్సరంలో కొన్ని ఋతువులలో మాత్రం ఈ నదీ మార్గంలో నౌకాయానం సాధ్యం. తూర్పు ముఖంగా ప్రవహించే నదులు చిన్నవి మరి యు వేగంగా ప్రవహిస్తాయి.

ఆస్ట్రేలియాలో కొన్ని సరోవరాలు ఉన్నాయి. అవి కొన్ని చిన్నవి మరియు ఉప్పునీటి సరోవరాలు ఎక్కువ. ఉదా: ఐర్, టారెన్స్, గెర్డ్నర్ మొదలగునవి. ఐర్ సరోవరం అతిపెద్దది మరి యు ఖండంలో అత్యంత తగ్గు ప్రదేశంలో ఉంది. దీనికారణంగా పశ్చిమభాగంలో ప్రపంచంలో చాలా పెద్దదైన ఆయర్స్ (ఉలూరు) శిల ఉంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



ఆయర్స్ శిలాభాగం



ఐర్ సరోవరం

©KTBS Not to be republished

## 3 శీతోష్ణస్థితి మరియు సహజ వృక్షజాలము

**శీతోష్ణస్థితి:** ఆస్ట్రేలియా మధ్యభాగంలో మకరరేఖ సాగిపోతుంది. దీనివలన ఆస్ట్రేలియాలో ఉష్ణవలయం మరియు ఉపఉష్ణవలయం శీతోష్ణస్థితి ఉంది. ఈ ఖండంలోని చాలా ప్రదేశాలలో సంవత్సరం పొడవునా అధిక ఉష్ణోగ్రత వుంటుంది. పశ్చిమ తీరప్రాంతంలో శీతల సాగరం ప్రవహిస్తుంది, దీనివలన ఆస్ట్రేలియాలోని పశ్చిమ భాగం ఎడారి మరియు పొడి శీతోష్ణస్థితి కలిగివుంది. ఉత్తర భాగంలో మాన్సూన్ మరియు దక్షిణ తీరప్రాంతంలో మెడిటరేరియన్ మాదరి శీతోష్ణస్థితి ఉంది.

**చలికాలం:** ఆస్ట్రేలియా ఖండం దక్షిణార్ధగోళంలో వుండటంవలన ఋతువులు ఉత్తరార్ధ గోళానికి విరుద్ధ అవధిలో ఏర్పడుతాయి. అంటే ఉత్తరార్ధగోళంలో వేసవికాలం అయితే ఇక్కడ చలికాలం వుంటుంది, ఉదా: జూన్ నుండి ఆగస్ట్ ఈ అవధిలో ఉష్ణోగ్రత తక్కువ. ఉత్తరం నుండి దక్షిణానికి తగ్గుతూ వుంటుంది. కాని అధిక ఒత్తడి వుంటుంది. పవనాలు లోపలనుండి సముద్రపు వైపుకు వీస్తాయి. ఈ పవనాలు అధిక వర్షాన్ని తేలేవు. పొడి మరియు వేడిగల శీతోష్ణస్థితి వుంటుంది. టాస్మేనియాలో భిన్నమైన శీతోష్ణస్థితి వుంటుంది.

**వేసవి కాలం:** డిసెంబర్ నుండి ఫిబ్రవరి వరకు వుంటుంది. ఈ కాలంలో ఉష్ణోగ్రత ఎక్కువ. ఖండంలో తూర్పుభాగంకంటే పశ్చిమ భాగంలోని ఎడారిప్రాంతంలో అధిక ఉష్ణోగ్రత వుంటుంది. దక్షిణ ఆగ్నేయ ప్రాంతాలు మరియు టాస్మేనియా ద్వీపాలలో సాధారణమైన ఉష్ణోగ్రత వుంటుంది. మధ్య ప్రాంతంలో ఒత్తిడి తక్కువగానుండి పవనాలు సముద్రంనుండి వీసేటప్పుడు తేలికపాటి వర్షంపడుతుంది. ఈ ఖండంలో దక్షిణ మరియు ఆగ్నేయ ప్రాంతాలలో వర్షం ఎక్కువ కురుస్తుంది.




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## 4 సహజ వృక్షజాలం మరియు జంతుజాలం

**సహజ వృక్షజాలం:** దట్టమైన అడవులకొరత ఆస్ట్రేలియా ప్రముఖలక్షణం ఆస్ట్రేలియా ఖండం అధిక భాగం పచ్చిక బయళ్ళు, పొట్టిజాతి వృక్షజాలం మరియు ఎత్తైన విశాలమైన వృక్షాలతో కూడిన సస్యవర్గంతో కూడినది. ఇది ఖండంలోని శీతోష్ణస్థితిని ప్రతిబింబిస్తుంది, ఆస్ట్రేలియా ఖండంలోని వివిధ సహజ వృక్షజాలం కింది విధంగావుంది.




©KTBS Not to be republished

ఆస్ట్రేలియా సహజ వృక్షజాలము

1 **ఉష్ణవలయపు అడవులు** : అధికంగా వర్షంకురియు ఉత్తర మరియు ఈశాన్య తీరప్రాంతాలలో ఇలాంటి అడవులు ఉన్నాయి అక్కడక్కడ చల్లినట్లుగా తక్కువ ప్రదేశాన్ని ఆవరించి వున్నాయి, ఇక్కడ పెరిగే ముఖ్యమైన వృక్షాలు ఆయుష్, సిడార్, బీచ్ మరియు తాళం.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**2 సమశీతోష్ణ వలయపు అడవులు:** ఇలాంటి అడువులు పర్వతాలు మరియు కొండ గుట్టలలో కనబడుతాయి, అందువలన వీటిని "గుట్టల అరణ్యాలు" అనికూడా పిలుస్తారు. ఎక్కువగా క్వీన్స్ ల్యాండ్, న్యూసౌత్ వేల్స్, విక్టోరియా మరియు టాస్మేనియాలలో కనబడుతాయి, వీటిలో ముఖ్యమైన వృక్షాలు నీలగిరి, పైన్ మొదలగునవి తైలం మరియు కాగితపు తయారీకి ఎక్కువ ఉపయోగకరం.

**3 పచ్చికబయళ్ళు:** ఆస్ట్రేలియాలోని పచ్చికబయళ్ళు రెండు రకాలు (i) ఉష్ణవలయపు పచ్చిక బయళ్ళు, (సవన్నా) మరియు ii) సమశీతోష్ణ వలయపు పచ్చిక బయళ్ళు (డాన్స్).

ఉష్ణవలయపు పచ్చిక బయళ్ళు తూర్పున ఎతైన ప్రదేశాలనుండి పశ్చిమాన క్వీన్స్‌ల్యాండ్, ఉత్తర ఆస్ట్రేలియా మధ్య ప్రాంతం మరియు పశ్చిమ ఆస్ట్రేలియా ఉత్తర భాగంలో విస్తరించివున్నాయి. పశ్చిమ శీతోష్ణవలయపు పచ్చిక బయళ్ళు ముర్రె, డార్లింగ్ ప్రాంతాలలో విస్తారంగా వున్నాయి. ఇవి పశుపోషణకు ఉపయోగకరంగా వున్నాయి. సమశీతోష్ణవలయపు పచ్చికబయళ్ళు గొర్రెల పెంపకానికి అనుకూలంగా వున్నాయి, విచెల్ మరియు అట్రెబల్ అను బీడు గడ్డిభూములు ఉన్నాయి.

Not to be republished ©KTBS



*సవన్నా పచ్చిక బయళ్ళు*



*డౌన్స్ పచ్చిక బయళ్ళు*

**4 పొట్టిజాతి వృక్షజాలం:** ఇవి పశ్చిమ ఆస్ట్రేలియాలోని దక్షిణ మరియు పశ్చిమ భాగాలు దక్షిణ ఆస్ట్రేలియా మరియు క్వీన్స్‌ల్యాండ్‌లోని కొన్ని ప్రాంతాలలో కనబడుతాయి. వర్షాబావంతో వృక్షాలు పొట్టిగా పెరుగుతాయి తుమ్మ (జాలి) వృక్షాలే అధికం. అక్కడక్కడ జాలి, నీలిగిరి, కత్తాళి మరియు ముళ్ళపొదలు ఈ ప్రాంతంలో పెరుగుతాయి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



యాష్



సిడార్



తాల్



నీలగిరి

**5 ఎడారి వృక్షజాలం:** పశ్చిమ మధ్య ఆస్ట్రేలియా మరియు తూర్పుభాగంలో ఎడారిప్రాంతపు వృక్షజాలం కనబడుతుంది. ఇక్కడ చెట్లు సాల్ట్‌బుష్, కురుచటిగడ్డి మరియు జెముడు, వివిధ ముళ్ళ చెట్లు మొదలగునవి పెరుగుతాయి, ఇవి కరువును తట్టుకొను శక్తి లక్షణాలు కలిగిఉంటాయి.

**6 జంతుజాలం :** ఆస్ట్రేలియాలో అపురూపమైన మరియు విచిత్రమైన జంతువులు, పక్షులున్నాయి, ప్లాటిపస్ అను సస్తని గ్రుడ్లు పెడుతుంది మరియు పిల్లలకు పాలను ఇస్తుంది, శరీరమంతా ఈకలతో కప్పబడి, చర్మం కలిగివుంటుంది, ఇవి తన పిల్లలను పొట్ట బయట సంచులలో పెంచుతాయి. ఎము ఆస్ట్రేలియాలో అతి పెద్ద పక్షి, లైర్ అను పక్షి నెమలిలా అందవైన పక్షి నవ్వేలా కూసే కూకా బుర్ర, నల్లని హంస మొదలగు పక్షులున్నాయి. కంగారు జాతీయ ప్రాణి. డింగో అనునది తోడేలులా కనపడు అడవి కుక్క. వల్లబి, ఈగలు తిను ఎకిడ్న చెట్లను ఎక్కు చిన్న ఆకారంగల కోల ఎలుగుబంటి మొదలగునవి. సరీసృపాలు మరియు విషపూరిత పాములు సర్వసాధారణం.

Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



కంగారు



వల్లబి



డింగో



కోల ఎలుగుబంటి



ఎము



నల్ల హంస

©KTBS Not to be republished

*ఆస్ట్రేలియా అపరూపమైన జంతువులు మరియు పక్షులు గల దేశం సుమారు 60% శాతం ఇక్కడ గల జంతువులు పక్షులను ప్రపంచంలో మరెక్కడ ఎక్కడ కనపడవు.*

## 5 వ్యవసాయం మరియు పశుపోషణ

**వ్యవసాయం:** ఆస్ట్రేలియా వృత్తులలో వ్యవసాయం ఒకటి. ఇక్కడ వ్యవసాయ భూమి తక్కువ. ఈ ఖండం వైశాల్యంలో 4% శాతం భూమి మాత్రమే వ్యవసాయానికి యోగ్యమైనది. ఇది సముద్రతీరప్రాంతాలు మరియు నదీ మైదానప్రదేశాలలో కనబడుతుంది. మొత్తం జనాభాలో 44% మాత్రం వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. తెల్లజాతి వాళ్ళు ఈ వృత్తిలో పనిచేస్తూవుంటారు .

వర్షాభావం, అకాలవర్షాలు, సారవంతమైన భూముల కొరత, ఇసుక మట్టి నీటిపారుదల కొరతలవలన వ్యవసాయిక్షేత్రం వెనుకబడినది. అయినప్పటకీ ఆస్ట్రేలియాకు కావలసినంత వ్యవసాయ ఉత్పత్తులను స్వయం ప్రేరితంగా ఉత్పత్తి చేయుచున్నది.

ఆస్ట్రేలియా విస్తారమైన వ్యవసాయపద్ధతిని అనుసరిస్తోంది వ్యవసాయ భూమి సాగు పరిమాణం పెద్దది. ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తోంది. ఎగుమతి ఉద్దేశ్యంతో వాణిజ్య పంటలకు ప్రాముఖ్యత ఎక్కువ. గోధుమలు, చెరకు, ప్రత్తి, పొగాకు, మొక్క జొన్నలు, పండ్లు మరియు కూరగాయలు మొదలగునవి వ్యవసాయ పంటలు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



గోధుమలు




చెరకు



పొగాకు



ప్రత్తి వ్యవసాయం



ఆపిల్ పంట

గోధుములు ఆస్ట్రేలియాలోని ముఖ్యమైన ఆహార పంట. దీనిని దక్షిణ ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌ల్యాండ్, న్యూసౌత్‌వేల్స్ మరియు విక్టోరియా ప్రాంతాలలో పండిస్తారు, ముర్రె, డార్లింగ్ మైదాన ప్రదేశం గోధుమ పంటకు ప్రసిద్ధి. ఆస్ట్రేలియా గోధుమ ఉత్పత్తిలో 70% ఎగుమతి చేస్తుంది.

మొక్కజొన్నలు మరొక ఆహార పంట. దీనిని ఎక్కువగా తూర్పు తీరప్రాంతంలోని న్యూసౌత్ వేల్స్‌లలో పండిస్తారు. ముర్రె డార్లింగ్ ప్రాంతాలలో వరిని పండిస్తారు.

**చెరుకు** ఆస్ట్రేలియాలోని ప్రముఖ వాణిజ్య పంట, దీనిని ఎక్కువగా తూర్పు తీర ప్రాంతంలోని న్యూసౌత్ వేల్స్ నుండి క్వీన్స్‌ల్యాండ్ మధ్యగల ప్రదేశంలో పండిస్తారు. వివిధ రకాల పండ్లు మరియు కూరగాయలను విక్టోరియా మరియు న్యూసౌత్‌వేల్స్‌లలో పండిస్తారు.

**పశుపోషణ:** పశుపోషణ ఆస్ట్రేలియాలో చాలా ముఖ్య వృత్తి. ఆస్ట్రేలియా పశుపోషణ దేశంగా ప్రసిద్ది చెందింది. పాల ఉత్పత్తులు, మాంసం ఉన్ని మరియు చర్మపు వస్తువుల కోసం గొర్రెలు మరియు పశువులను పెంచుతారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




*గొర్రెల పెంపకం*

గొర్రెల పెంపకం ఆస్ట్రేలియాలో ముఖ్య ఆర్థిక వృత్తి. అత్యధిక గొర్రెలు కలిగిన ఈ ఖండం ఉన్ని ఉత్పాదన మరియు ముడి ఉన్ని ఎగుమతి చేసే దేశాలలో మొదటిది. విశాలమైన పచ్చిక బయళ్ళు ఆర్టీసియన్ బావులనుండి నీటి సౌకర్యం, చల్లటి మరియు పొడి శీతోష్ణస్థితి అత్యాధునిక విధానాల గొర్రెల పెంపకం, విశాల మైన వ్యాపార మార్కెట్లు మొదలగునవి గొర్రెల పెంపకాలను ప్రోత్సహిస్తున్నాయి.

పశువులను ముఖ్యంగా మాంసం మరియు పాల ఉత్పత్తుల కోసం పెంచుకున్నారు, సవన్నా ప్రదేశంలో గోమాంసంకోసం మరియు సమశీతోష్ణ వలయంలోని డౌన్స్ పచ్చిక మైదానాలలో పాల ఉత్పత్తులకోసం పశువులను పెంచుచున్నారు.

## 6. ఖనిజాలు మరియు పరిశ్రమలు

**ఖనిజాలు:** ఆస్ట్రేలియాలో అపారమైన ఖనిజసంపద ఉంది. ఇనుపఖనిజం, బాక్సైట్, జింకు, నిక్కల్, రాగి, మ్యాంగనీస్, బంగారం, ఇత్తడి, సీసం మరియు యురేనియం మొదలగునవి ప్రముఖ ఖనిజాలు. ఇంధన ఖనిజాలు బొగ్గు, పెట్రోలియం మరియు సహజవాయువులు కూడా లభిస్తాయి. వీటిలో అనేక ఖనిజాలు ఎగుమతి చేయబడుతాయి.

ఆస్ట్రేలియా ఒక ముఖ్య ఇనుప ఖనిజం ఉత్పత్తి చేయు దేశం. అత్యధిక ప్రమాణంలో ఇనుప ఖనిజం జపాన్‌కు ఎగుమతి అవుతుంది.

ప్రపంచంలోనే ఎక్కువ బాక్సైట్ నిక్షేపాలు ఆస్ట్రేలియాలో ఉన్నాయి. పశ్చిమ ఆస్ట్రేలియాలోని కూల్ గార్డి మరియు కాల్గూర్లిలు ప్రసిద్ధ బంగారం ఉత్పత్తి చేయు కేంద్రాలు. సీసం, జింకు మరియు వెండి జతలో దొరుకుతాయి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

న్యూసౌత్‌వేల్స్‌లో అధికంగా రాగి ఉత్పత్తి అవుతుంది. అదేవిధంగా కార్పెంటేరియా ఖాతం మ్యాంగనీస్ ఉత్పాదనలో ముందుంది. ఆస్ట్రేలియా అత్యధికంగా యురేనియం నిక్షేపాలు కల్గియుంది. అది అధికంగా ఉత్తర ప్రాంతంలో (60%) పశ్చిమ మరి యు దక్షిణ ఆస్ట్రేలియాలో దొరుకుతుంది.

**పరిశ్రమలు:** ప్రస్తుతం ఆస్ట్రేలియా వివిధ పరిశ్రమల ప్రగతిలో ప్రముఖ స్థానం పొందింది. ఖనిజ సంపద, వ్యవసాయాభివృద్ధి, విజ్ఞానం మరియు సాంకేతిక జ్ఞానంలో ప్రగతి సాధించింది. విదేశీ పెట్టుబడులు మరియు విశాలమైన మార్కెట్లు మొదలగునవి పారిశ్రామికాభివృద్ధికి దోహదం చేస్తున్నాయి. ప్రారంభంలో ఆస్ట్రేలియా పారిశ్రామికోద్యమం విదేశీయుల సహాయాన్ని అనుసరించినది. దీనిలో జపాన్ ప్రోత్సాహం అపారమైనది ముఖ్యమైన పరిశ్రమలు మరియు ఉత్పాదనా కేంద్రాలు కింది విధంగావున్నాయి.

- ఇనుము మరియు ఉక్కు పరిశ్రమలు.
- స్వయంచాలిత వాహన పరిశ్రమలు
- పడవల నిర్మాణ పరిశ్రమలు
- విద్యుత్ ఉపకరణాల పరిశ్రమలు
- జవుళి పరిశ్రమలు
- కాగితం అట్టలు మరియు టింబర్
- తైల శుద్ధీ కరణ పరిశ్రమలు



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



*సిడ్ని పారిశ్రామిక నగరం*

ఇతర పరిశ్రమలు విమానాల తయారీ (సిడ్ని, మెల్బోర్న్) పిండిమర, చేపలు, పండ్లు రసాయనిక వస్తువుల తయారీ మొదలగునవి.

### 7. జనాభా

**పెరుగుదల :** ఆస్ట్రేలియా వైశాల్యంలోనే కాక జనాభాలో కూడా చిన్నది. మొత్తంజనాభా 20.0 దశలక్షలు (2012) ప్రపంచ మొత్తం జనాభాలో 0.31 శాతం మాత్రమే. 1860లో ఈఖండం జనాభా 1.15 దశలక్షలు. అది 1998లో 18.7 దశలక్షలఅయింది గత శతాబ్దం చివరిలో జనాభా పెరుగుదల ఎక్కువైంది.


**జనాభా పంపకం:** ఆస్ట్రేలియా జనాభాపంపకంలో అసమానంగావుంది మధ్య ప్రాంతంలో చాలాభాగం నిర్జనంగా వుంది. న్యూసౌత్ వేల్స్ చాలా జనభరిత ప్రాంతం $\frac{1}{3}$ విక్టోరియా స్థానాలలోవున్నాయి క్వీన్స్ ల్యాండ్, దక్షిణ ఆస్ట్రేలియా మరియు టాస్మేనియాలు తరువాత స్థానాలను పొందాయి ఉత్తర ప్రాంతాలు అతి తక్కువ జనాభాతో కూడినది దేశ జనాభాలో సగం కంటే ఎక్కువ 6 నగరాలలో సాంద్రీకృతమైంది, ఉదా: సిడ్ని, మెల్బోర్న్ బ్రిస్బేన్ అడిలేడ్‌పర్త మరి యు న్యూకాస్సెల్.

**జనసాంద్రత :** ప్రపంచంలోని చాలా తక్కువ జనసాంద్రతగల దేశాలలో ఆస్ట్రేలియా ఒకటి. ప్రతి చదర కి.మీ. ముగ్గురు మాత్రమే ఇది ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి వ్యత్యాసముంది. నగర ప్రదేశాలలోను రాజధాని మరియు పారిశ్రామిక కేంద్రాలలో జనసాంద్రత ఎక్కువ. ఉదా! విక్టోరియా, న్యూసౌత్‌వేల్స్ టాస్మేనియా, క్వీన్స్‌ల్యాండ్ మొదలగునవి. ఈ ఖండం ఆగ్నేయ ప్రాంతాలలో సాధారణమైన జనసాంద్రత ఉంది. ఎడారి మరియు పాక్షిక ఎడారులతోకూడిన సుమారు 80% ప్రాంతాలలో జనసాంద్రత చాలాతక్కువ.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




*ఆస్ట్రేలియా - జనసాంద్రత*

© KTBS Not to be republished

ఆస్ట్రేలియాలో గ్రామీణ జనాభాకంటే (15%)నగర జనాభా (85%) ఎక్కువ.

**కొత్తపదాలు**

ద్వీప ఖండం, గోండ్వాన, పళ్ళె ఆకారం, ఏకశిల, దిబ్బలు, కంగారు, లైర్, డింగొ, కూకా బుర్ర, వల్లబి, ఎకిడ్న మరియు కోల ఎలుగుబంటి.

## అభ్యాసాలు

**I కింది ప్రశ్నలకు లేదా మూడు వాక్యాలలో సమాదానాలివ్వండి.**

1 ఆస్ట్రేలియాను అత్యంత సమతలమైన భూఖండం అంటారు ఎందుకు?

2 ఆస్ట్రేలియా ఉనికి మరియు సన్నివేశాలను తెల్పండి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

3 ఆస్ట్రేలియా ముఖ్య నైసర్గిక విభాగాలు ఏవి?

4 ఆస్ట్రేలియా నదుల వ్యవస్థ గురించి తెలుపండి.

5 ఆస్ట్రేలియా ప్రముఖ పంటలేవి?

6 ఆస్ట్రేలియా ఖండంలోని ప్రముఖ ఖనిజాలేవి?

7 ఆస్ట్రేలియా ప్రముఖ పరిశ్రమలను తెల్పండి.

8 ఆస్ట్రేలియానుండి ఎగుమతి చేయు పదార్థాలను తెల్పండి.

9 ఆస్ట్రేలియాలో జనసాంద్రత తక్కువ ఎందుకు?

10 ఆస్ట్రేలియాలోని పచ్చిక బయళ్ళను పేర్కొనండి.

©KTBS Not to be republished

*కార్యాచరణం*

*1 అట్లాస్ పుస్తకం సహాయంతో ఆస్ట్రేలియా ఖండంలోని ముఖ్య పర్వతాలు, నదులు, మరియు సరోవరాలను గుర్తించి, పట్టీ చేసి, బాహ్య భూపటంలో గుర్తించండి.*

*2 మీరు నివసించే చుట్టుప్రక్కల ప్రాంతాలను వీక్షించి, అక్కడ గల పంటలు, వృక్షజాలం, జంతువులు, పక్షులు మరియు కొండలను గురించి ఒక పట్టిక తయారు చేయండి.*



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 13 | అంటార్కిటికా – శ్వేత భూఖండం |
|---|---|

**పాఠ పరిచయం**

*ఈ పాఠంలో అంటార్కిటిక ఖండం ఉనికి, వైశాల్యం మరియు భౌగోళిక సన్నివేశాలు భౌగోళిక లక్షణాలు, సహజ వృక్షజాలం మరియు జంతుజాలం, అన్వేషణలు, అంటార్కిటిక ఒప్పందం మరియు పరిశోధనా కేంద్రాల గురించి పరిచయం చేయడమైనది.*

**సామర్థ్యాలు**

1 *అంటార్కిటిక ఖండం ఉనికి, వైశాల్యం మరియు భౌగోళిక సన్నివేశాలను తెలుసుకోగలరు.*

2 *అంటార్కిటిక ఖండం యొక్క భౌగోళిక లక్షణాలు, భూమి మరియు జల వ్యవస్థ గురించి తెలుసుకోగలరు.*

3 *సహజ వృక్షజాలం మరియు జంతుజాలం గురించి తెలుసుకోగలరు.*

4 *అంటార్కిటిక ఖండం యొక్క అన్వేషణ, ఒప్పందం మరియు పరిశోధనా కేంద్రాలను గురించి తెలుకోగలరు.*

©KTBS Not to be republished

## 1 ఉనికి, వైశాల్యం మరియు భౌగోళిక సన్నివేశాలు

**ఉనికి:** దక్షిణ ధ్రువం చుట్టూ వ్యాపించిన భూఖండం అంటార్కిటిక రేఖ లేదా $66^0 30$ దక్షిణ అక్షాంశంలో వ్యాపించిన ఖండం ఉత్తరధ్రువంలోగల ఆర్కిటిక్ మహాసముద్రానికి వ్యతిరేకంగా వుండడమే ఈ భూఖండం విశేషం.


**వైశాల్యం:** అంటార్కిటిక ప్రపంచంలో ఐదవ పెద్దభూఖండం. దీని వైశాల్యం 14.2 మిలియన్ల చ.కి.మీ ఇది భారత దేశం మరియు చైనాదేశాల వైశాల్యం కంటే పెద్దది అమెరిక సంయుక్త రాష్ట్రాల వైశాల్యంలో ఒకటిన్నర రెట్లు ఉంది.

**భౌగోళిక సన్నివేశాలు :** అంటార్కిటిక ఖండం చుట్టూ జలరాశులు ఆవరించివున్నాయి. ఈ జలరాశిని దక్షిణ మహాసముద్రమని పిలుస్తారు. అయితే, ఇది ప్రత్యేకమైన జలరాశి కాదు హిందూమహాసముద్రం మరియు పసిఫిక్ మహాసముద్రాన్ని కలుపు భాగం ల్యాటిన్. ల్యాటిన్ అమెరికా దక్షిణాన చిట్టచివరి తుదిలో కేఫ్‌హార్న్ ఈ ఖండం సమీపంలో గల భూభాగం. ఇది 990.కి.మీ.ల దూరంలో వుంది ఈ ఖండానికి తూర్పున హిందూ మహాసముద్రం, పశ్చిమాన పసిఫిక్ మహాసముద్రం మరియు వాయువ్యంలో అంట్లాంటిక్ మహాసముద్రాలున్నాయి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




అంటార్కిటిక ఖండం

## 2 భౌగోళిక లక్షణాలు

అంటార్కిటిక ఖండం 98%భాగం హిమావృతమైవుంది. ఈఖండం భౌగోళిక లక్షణాలు చాలాభాగం మంచుగడ్డలతో కప్పబడివున్నాయి. ఎత్తైన పర్వత శిఖరాలు మరియు పీఠభూములు కనబడుతాయి మంచుగడ్డలపొరలు దాదాపు 2,200 మీటర్ల కంటే మందంగావుండి ఎటుచూసినా శ్వేతవర్ణమయమైవుంటాయి. అందువలన ఈ ఖండాన్ని "శ్వేత ఖండం", 'మంచు ఎడారి' అని మరియు అత్యంత శీతలంగా వుండడంవలన "శీతల ఖండం" అనికూడా అంటారు.



*మంచుగడ్డ కొండ*



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

అంటార్క్ఇటిక ఖండంలో పర్వతాలు పీఠభూములు, లోయలులాంటి భూస్వరూపాలు న్నాయి. సముద్ర మట్టానికి సుమారు 2.300 మీటర్లు ఎత్తుగల అంటార్క్ఇటిక భూగోళంలో ఎత్తైన భూఖండం. ట్రాన్స్ అంటార్క్ఇటిక పర్వత శ్రేణులు ఈ ఖండాన్ని రెండు ప్రముఖ భాగాలుగా విభజిస్తున్నది. 1) తూర్పు అంటార్క్ఇటిక 2) పశ్చిమ అంటార్క్ఇటిక.

**(1) తూర్పు అంటార్క్ఇటిక:** అట్లాంటిక్ మరియు హిందూ మహా సముద్రాలవైపు ముఖంగా ఉంది. అది ఈ ఖండంలో అర్థభాగం కంటే ఎక్కువగా వుంది. అందువలన ఈ భాగాన్ని "గ్రేటర్ అంటార్క్ఇటిక" అని పిలుస్తారు. దీని తీరప్రాంతంలో పర్వతాలు, లోయలు మరియు హిమ నదులున్నాయి. ఈ ప్రాంతపు మధ్యభాగంలో పీఠభూములున్నాయి దక్షిణ ధ్రువం ఇక్కడే నెలకొంది.

**(2) పశ్చిమ అంటార్క్ఇటిక:** పసిఫిక్ మహాసముద్రం వైపు ఉంది. చాలాభాగం సముద్రమట్టం కంటే తగ్గులో వుంది. భౌగోళికంగా విభజింపబడిన అంటార్క్ఇటిక మిగిలన భాగం పర్వతాలతో వుండి, దాని 'S' ఆకారం చివర దక్షిణాన అమెరికా వైపు చాచుకొంది. దీని సమీపంలో కొన్ని ద్వీపాలున్నాయి, పర్వతశిఖరాలు, అగ్నిపర్వతాలు ఉన్నాయి. ఈ భాగంలోని ఎల్స్‌వర్త్ పర్వత శ్రేణులలో గల విన్సన్ మ్యాసిఫ్ (5140మీ) శిఖరం అంటార్క్ఇటిక ఖండంలోనే చాలా ఎత్తైనది, రాస్‌ద్వీపంలో గల మౌంట్ ఎర్‌బస్ అనునది అంటార్క్ఇటిక ఖండంలో చాలా ప్రముఖ జాగృత అగ్నిపర్వతం, ప్రిన్స్ చార్లెస్ అనునది మరొక పర్వతం.

ట్రాన్స్ అంటార్క్ఇటిక పర్వత శ్రేణులకు విరుద్ధ అంచులో రెండు పెద్ద ఖాతాలున్నాయి. అవి రాస్ సముద్రం మరియు వెడెల్ సముద్రం.

## 3. వృక్షజాలం మరియు జంతుజాలం

మొదట అంటార్క్ఇటిక ఖండం హిమావృతమై ఉండి, ప్రతికూలమైన శీతల వాతావరణంతో కూడిఉంది సంవత్సరంలో 6 నెలలు చీకటి, 6 నెలలు వెలుగుతో కూడిఉంది, ఇక్కడ జీవులపోషణ చాలాకష్టం, పాచి, శిలావల్కాలు మరియు అవిస ముఖ్య సస్యాలు అవి చీలిన బండలపైన పెరుగుతాయి.

ఇక్కడ ప్రతికూల వాతావరణానికి అనుకూలంగా కొన్ని జంతువులు మాత్రం జీవిస్తాయి అయితే చుట్టుప్రక్కల జలభాగాలలో వివిధ జంతువులను చూడవచ్చు, ఉదా పెంగ్విన్, తిమింగళాలు. సీల్, క్రిల్ చేపలు మరియు వివిధ రకాల పక్షులు, రొయ్యలు మంచు రూపంలో వున్న క్రిల్ మొదలగునవి ఎక్కువగా వుంటాయి, ఇవి గుంపు గుంపులుగా ఈదుతూ

©KTBS Not to be republished




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

జీవిస్తాయి. ఇలాంటి సూక్ష్మ జంతువులు సముద్రంలోని పెద్ద జీవరాశికి (చేపలకు) ముఖ్య ఆహారమవుతాయి.

సముద్ర తీరాలలో పెద్ద సంఖ్యలో పెంగ్విన్‌లు జీవిస్తాయి, ఇవి ఎగరలేని పక్షులు ఎగరని ఎంపరర్ పెంగ్విన్‌లు ఇక్కడి ముఖ్య పెంగ్విన్ వర్గాలు. హిమావృతమైన ఈ ఖండానికి వచ్చే పడవలకు ముందుగా స్వాగతం కోరేది పెంగ్విన్లు, ఈ ఖండం సమీపద్వీపాలు మరియు సముద్ర తీరాలలో సీల్ జాతికి చెందిన ఆరు రకాల సీల్‌లను గుర్తించారు. నిరంతర వేటవలన సీల్ సంతతి తగ్గుముఖం పట్టింది.

- *పెంగ్విన్లు తమ ప్రత్యుత్పత్తికొరకు చిన్న రాళ్ళ సందులలో నిర్మించుకొన్న గూళ్ళను 'రూకరి' అంటారు.*
- *దక్షిణ ధ్రువానికి సమీపంలోగల ఈ ఖండపు "వోస్టాక్" ప్రపంచంలోనే అత్యంత తక్కువ ఉష్ణోగ్రత నమోదుచేయు స్థళం (-$89^0$సె).*



పెంగ్విన్



సీల్‌లు


## 4 అంటార్క్‌టిక అన్వేషణ - అంటార్క్‌టిక ఒప్పందం

అంటార్కిటికా18వ శతాబ్దం చివరినుండి అంటార్క్‌టిక ఖండం గురించి పరిశోధన జరుగుతూ ఉంది. కొన్ని సముద్ర యాత్రికులు ఈ ఖండం పరిశోధనకు సాహసయాత్ర చేశారు. అలాంటివారిలో బ్రిటన్ పరిశోధకుడైన జేమ్స్‌క్లార్క్‌రాస్ 1841లో (ఇతని పేరులో పిలువ బడు) ఈ ఖండంలోని రాస్ సముద్రాన్ని కనుగొన్నాడు. ఇంగ్లాండుకు చెందిన రాబర్ట్ పాల్కన్ స్కాట్ సాహసం చేసి ఈ సముద్రం దాటడంలో విజేయుడయ్యాడు. పరిశోధకులు వేసవి అంతిమావధిలో సముద్ర మార్గాన ఈ ఖండానికి ప్రవేశిస్తారు. తరువాత చలికాలంలో ఆశ్రయం నెలకొల్పుకుంటారు.



Downloaded from https:// www.studiestoday.com


Downloaded from https:// www.studiestoday.com



*స్కాట్ మరియు అముండ్‌సన్*

అంటార్కిటిక ఖండం సమగ్ర పరిశోధన 20వ శతాబ్ధంలో ప్రారంభమైంది. 1909లో ఇంగ్లాండుకు చెందిన షాకల్టన్ దక్షిణాన అయస్కాంత ధ్రువాన్ని కనిపెట్టాడు నార్వేకు చెందిన రోల్డ్ ఆముండ్‌సన్ 1911లో దక్షిణధ్రువం చేరుకున్నాడు. 1912లో రాబర్ట్ ఫాల్కన్ స్కాట్ కూడా అదే ధ్రువాన్ని చేరుకొని, వెనుతిరిగివచ్చేటప్పుడు స్వర్గస్తులైనాడు. అతని జీవిత చరిత్రలో దొరికిన ఆధారాలు వైజ్ఞానిక అన్వేషణకు సహాయపడ్డాయి. అమెరికాకు చెందిన నౌకాదళ అడ్మిరల్ రిచర్డ్ బైర్డ్ ఈ ఖండం పరిశోధనకు విమానం ద్వారా మొట్టమొదటిగా (1929) ఇక్కడికి చేరాడు. తరువాత ఈ ఖండం అధ్యయనానికి అనేక దేశాలు ముందుకొచ్చాయి.

**అంటార్కిటికా ఒప్పందం :** అంతర్జాతీయ భూభౌతిక సంవత్సరం 1957-58 నాటికి అంటార్కిటిక ఖండం విస్తారమైన పరిశోధన ప్రగతి సాధించింది. ప్రపంచంలో అనేకమంది విజ్ఞానులు అనేక ప్రణాలికలను రూపొందించుకొని అధ్యయనం చేయుప్రయత్నం చేశారు. 12 దేశాల ప్రతినిధులు వాషింగ్టన్ డి. సి. (యు.ఎస్.ఎ) లో సభచేరి 1959లో అంటార్కిటిక ఖండం ఒప్పందం ముసాయిదాను తయారు చేశారు. 1961లో ఈ ఒప్పందానికి సంతకాలు చేశాయి.



*ఆధునిక పరిశోధనా కేంద్రాలు*


©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**ప్రముఖ ఉద్దేశ్యాలు :** ఈ  ఒప్పందం ప్రకారం ఈ ఖండం వైజ్ఞానిక పరిశోధనకు మాత్రమే కేటాయించారు. అందువలన ఈ ఖండాన్ని "వైజ్ఞానిక భూఖండం" అనికూడా పిలుస్తారు. ఇక్కడ పరిమాణు శస్త్రాస్త్రాలు పరీక్షించకూడదు. ఏ దేశానికి భూమి మరియు జలాలపై భాగస్వామ్య అధికారం లేదు. ఇక్కడ  పర్యావరణాన్ని కాలుష్యం చేయకూడదు. ఈ ఖండం పై పరి శోధన  చేసేవారు ఇతర జీవరాసులను ఈ ఖండానికి తీసుకొని రాకూడదు. తిమింగళాల వేట నిషేధించిబడినది. వైజ్ఞానిక విషయాలను పరస్పర వినమయం చేసుకోవచ్చు. సహజ వనరులను సంరక్షించాలి. మొత్తానికి ఈ ఖండం శాంతిస్థాపనకు మాత్రమే ఉద్దేశింపబడినది.





*హిమావృత ఖండంలో పరిశోధన కేంద్రాలు*

*అంటార్కిటిక్ ఖండంలో ప్రపంచలో 30% బాగం పరిశుద్ధమైన నీళ్ళు మంచు గడ్డ రూపంలో వుంది.*

## 5 ప్రముఖ పరిశోధనా కేంద్రాలు

కొన్ని ఉద్దేశ్యాలవలన అంటార్కిటిక ఖండం ప్రపంచ పరిశోధనల కొరకు కేటాయించబడినది. ఇది వైజ్ఞానిక ఆసక్తులు పుట్టిస్తోంది. ఈ ఖండం ఆవిర్భావం, భూమి స్వరూపం, శితోష్ణస్థితులు జీవుల పరిసర వ్యవస్థ, జీవ వైవిధ్యం మరియు సంరక్షణ, పర్యావరణ కాలుష్యం, వ్యర్థపదార్థాల నిర్వాహణ, చమురు కారడం వలన ఏర్పడు సమస్యలు, మొదలగు వాటిపై తీసుకోవలసిన చర్యలు ఈ ఒప్పందంలో చేర్చబడినవి. ఈ ఖండంలో పరిశోధనలు చేయడానికి అనేక దేశాలు తమ తమ కేంద్రాలను స్థాపించాయి.

భారతదేశం కూడా తన పరిశోధనా కేంద్రాన్ని స్థాపించింది మొట్ట మొదటిసారి 1981లో డిసెంబర్ 6న ఎస్. జెడ్ రాసిం నేతృత్వంలో శాస్త్రవేత్తల గుంపు గోవా నుండి ప్రయాణం ప్రారంభించింది. ఈ గుంపును తీసుకెళ్ళిన పోలార్ సర్కల్ నౌక 9-01-1982న అంటార్కిటికా ఖండం చేరింది. భారతీయ గుంపు స్థాపించిన మొట్టమొదటి పరిశోధనా కేంద్రం "దక్షిణ గంగోత్రి" ఇది 1983లో స్థాపించి 1989 నామకరణం చేశారు. ఇప్పుడు ఇది మానవ రహిత మరియు దాస్తాను (stock) కి మాత్రమే వినియోగంలో ఉంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



'మైత్రి ' భారతీయ పరిశోధనా కేంద్రం



'భారతి ' భారతదేశ మరొక పరిశోధనా కేంద్రం

మొదటి ప్రయాణం విజయవంతం తరువాత ఇప్పటికి భారత దేశం సుమారు 50 సార్లు పరిశోధనాకారులు అంటార్కిటిక ఖండానికి పోయి వచ్చారు. "మైత్రి" రెండవ పరిశోధనా కేంద్రం, ఇది శిర్మాచర్ ఒయాసిస్ మీద 1988-89లో నిర్మించబడినది. ఇది సర్వఋతువుల కేంద్రం మరియు 26 మంది జతగా వుండడానికి అనుకూలంగా వుంది. ఇక్కడి నుండి 225మీ. దూరంలో మంచి నీటికోసం "ప్రియదర్శిని" అను సరోవరాన్ని భారతదేశం నిర్మించింది. మైత్రికేంద్రంలో భూవిజ్ఞానం, భూగోళశాస్త్రం మరియు మందుల గురించి పరిశోధన జరుగుతోంది.

"భారతి" అను మరొక పరిశోధనా కేంద్రాన్ని అంటార్కిటికలో స్థాపించడానికి భారతదేశం ఆలోచించింది. ఇది విశేషంగా మహాసముద్ర అధ్యయన పరిశోధనకు ఉద్దేశింపబడినది, అవసరమైన సర్వేకార్యాలు కూడ ఇప్పటికే ముగిశాయి.

**కొత్తపదాలు**

శ్వేతఖండం, శీతలఖండం, విన్సన్ మ్యాసిఫ్ ఎరెబస్, అవిశ, పెంగ్విన్, తిమింగళం, సీల్, రొయ్యలు, చినస్ట్రాప్, క్రిల్, భూభౌతిక, దక్షిణ గంగోత్రి, మైత్రి, భారతి .

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అభ్యాసాలు

**I కింది ప్రశ్నలకు రెండు లేదా మూడు వాక్యాలలో సమాధానాలివ్వండి.**

1 అంటార్కిటిక భూఖండం యొక్క ఉనికి మరియు వైశాల్యం తెల్పండి.

2 అంటార్కిటిక ఖండం యొక్క భౌగోళిక సన్నివేశాలను వివరించండి.

3 అంటార్కిటిక ఖండాన్ని శ్వేతఖండం అని ఎందుకు అంటారు?

4 అంటార్కిటిక ఖండం యొక్క ప్రముఖ పర్వతాలు మరియు శిఖరాలను తెల్పండి.

5 అంటార్కిటిక ఖండం యొక్క వృక్షజాలం మరియు ప్రాణులను పేర్కొనండి.

6 అంటార్కిటిక ఖండంలోని భారతదేశ పరిశోధనా కేంద్రాల పేర్లు తెల్పండి.

**కార్యాచరణాలు**

*1 అంటార్కిటిక ఖండంలో స్థాపించబడిన వివిద దేశాల పరిశోధనా కేంద్రాల చిత్రాలను సేకరించి, వాటి పట్టిక తయారు చేయండి.*

*2 అంటార్కిటిక ఖండంలోని వివిధ వృక్షజాలం మరియు ప్రాణులను పట్టీ చేసి, వాటి చిత్రాలు సేకరించండి.*

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com